


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-4-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 69 పేజీలు: 10+4 వెల: 6.50



రెచ్చగొడితే మేం భయపడం: చైనా

రూ.3880 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన 5


## ఇంటింటికి ఇంటర్నెట్

**స్మార్ట్ టివి సదుపాయం**

**టి ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్10:** రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని ప్రతి ఇల్లు, కార్యాలయానికి తెలంగాణా ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు కల్పించనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. బేగంపేట లో గురువారం నాడు టీ ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన >>2



## మార్క్ శంకర్ ఇంటికొచ్చాడు

**మెగాస్టార్ చిరంజీవి**

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ క్రమంగా కోలుకొంటున్నారు. అతను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి అక్కడి నివాసగృహానికి చేరుకున్నారు. మార్క్ ఆరోగ్యంపై పవన్ అన్నయ్య మాజీ కేంద్రమంత్రి చిరంజీవి గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. మాట్లాడుతూ.. >>2



## పోలీసుల అదుపులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రెండేళ్ల క్రితం పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజా భవన్ వద్ద జరిగిన హిట్ అండ్ రన్ కేసులో నిందితుడుగా వున్న తన తనయుడు సాహిల్‌ను పోలీసు కేసునుంచి తప్పించేందుకు మరొకరిని పోలీసులకు అప్పగించిన ఘటనలో నిందితుడై ఏడాదిన్నరగా పరారీలో వున్న బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్‌ను శంషాబాద్ విమానాశ్రయ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో సాహిల్ సహా 12 మంది అరెస్టవడం సంచలనం రేపింది. ఇందులో కొందరు ఇన్‌స్పెక్టర్లు, >>2

## ఆస్తులు వెల్లడించని సివిల్స్ అధికారులు

**వీరిలో ముగ్గురు ఐఎఎస్‌లు, మరో ముగ్గురు ఐపిఎస్‌లు**

**మరికొందరు తమకు స్థిరాస్తులు లేవని వెల్లడి**

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలువురు ఉన్నత స్థాయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు 2024 సంవత్సరానికిగాను తమ ఐఆర్ (ఇంటెలెక్చుల్ ప్రాపర్టీరైట్స్)దాఖలు చేయడంలో విఫలమయ్యారు. జనవరి 2025నాటికి అందరు ఐఏఎస్, ఐపీఎల్ అధికారులు తమ రిటర్న్‌లను దాఖలు చేయాల గుర్తుచేస్తూ సిబ్బంది, శిక్షణ శాఖ (డిఒపిటి) ఆదేశాలు జారీ చేసింది. అయితే తెలంగాణలోని ముగ్గురు ఐఎఎస్‌లు, >>2



## తహవ్వుర్‌రాణా అరెస్టు

**2008 ముంబయి దాడుల సూత్రధారి రాణాను ప్రత్యేక విమానంలో భారత్‌కు తీసుకువచ్చిన ఎన్ఐఎ**

**తీహార్ జైలుకు తరలింపు.. రాణా కేసును వాదించేందుకు పిపిగా నరేందర్ మాన్ నియామకం**

**హైదరాబాద్, ఏప్రిల్ 10:** ముంబయి ఉగ్రదాడి సూత్రధారి తహవూర్ రాణాను ఎట్టకేలకు అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ విమానాశ్రయంలో దిగింది.ఆతడిని అక్కడినుంచి తీహార్‌జైలుకుతరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. కమాండల్లో భద్రతా వలయంతో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నిండిపోయింది. రాణా భారత్‌కు వచ్చాడని తెలియగానే ఎంతోమంది భారతీయులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. దేశ వాణిజ్య రాజధానిపై ఉగ్రదాడి జరగడానికి కారకుడైన తహవ్వూర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. జైలులో అతడికి ప్రత్యేక ఏర్పాట్లేవీ చేయొద్దని కోరుతున్నారు. వీలైనంత త్వరగా రాణాను ఉరితీయాలని వాదిస్తున్నారు. రాణాను అమెరికా నుంచి భారత్‌కు >>2

# యంగ్ ఇండియా నా బ్రాండ్

**ప్రతీ పోలీసు సిబ్బందికి ఈ స్కూల్ అత్యంత ముఖ్యమైనది..**

**త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం అమలు: సిఎం రేవంత్ వెల్లడి**

**చిన్నారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడిన సిఎం**



మంచిరేవులలో గురువారం యంగ్ ఇండియా పాఠశాల విద్యార్థులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడుతున్న ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో పనిచేసిన అనేక మంది ముఖ్యమంత్రులు తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించుకున్నారని, తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. శివార్లలోని మంచిరేవులలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను సిఎం గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ఏదో ఆషామాషీగా ఏర్పాటయ్యింది కాదని,అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిగణలోకి తీసుకుని, అధ్యయనం చేశాకే దీనిని స్థాపించామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పోలీసు సిబ్బందికి ఈ స్కూల్ అత్యంత ముఖ్యమైనదిగా ఆయన అభి వర్ణించారు. రాష్ట్రంలో ప్రస్తుతం వున్న విద్యా వ్యవస్థను మార్చాల్సిన అవసరం వుందని, ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలోనే ప్రీ స్కూల్‌ను అమలు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చి 16 నెలలు దాటిందని, ఈ క్రమంలో చాలా మంది విశ్లేషకులు పాలనలో మీబ్రాండ్ ఏమిటని అడిగారని, అయితే బ్రాండ్ల విషయంలో ఒక్కో ముఖ్యమంత్రిది ఒక్కో శైలిగా వుందని చెప్పానని సిఎం తెలిపారు. రెండు రూపాయలకు కిలో బియ్యం బ్రాండ్ ఎన్టీఆర్‌ది కాగా ఐటి విప్లవం చంద్రబాబు >>2

## ఎస్సీ వర్గీకరణ రోస్టర్ తరువాతే వర్సిటీల్లో

# నియామకాలు!




**అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అడ్డంకిగా ఎస్సీ వర్గీకరణ రోస్టర్ ఉత్తర్వుల అనంతరమే నియామకాలకు నోటిఫికేషన్లు**

**ఆలోపుగా వర్సిటీలు ఇసిల్లో నియామకాలకు ఆమోదం తీసుకోవాలి..**

**'కాకతీయ'కి తప్ప ఏ వర్సిటీకి లేని ఇసిలు, మహిళా విశ్వవిద్యాలయానికి ఇన్‌ఛార్జ్ విసి మాత్రమే**

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో నియామకాలకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిన.. ఇప్పట్లో నియామకాలు జరిగేలా కనిపించడం లేదు. యూనివర్సిటీల్లో నియామకాలు జరగాలంటే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకి సంబంధించిన ఉత్తర్వులు వెలువడాలి. ఎస్సీ వర్గీకరణలో భాగంగా ఉపకులాలకు రోస్టర్‌పాయింట్లను రూపొందిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవల్సి ఉంటుంది. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్లపై ఉత్తర్వులను జారీ చేస్తేనే యూనివర్సిటీల్లో నియామకాలకు మార్గం సుగమం కానుంది. అలా కాకుండా నియామకాలను చేపడతామంటే మాదిగ సామాజిక వర్గం అంగీకరించే అవకాశం ఉండదు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జీవో ఎంఎస్ నంబర్ 21తో జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నియామకాలు జరగాలంటే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడాల్సి ఉంటుంది.ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లను ఫైనల్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరువాతనే యూనివర్సిటీల్లో నియామకాలకోసం నోటిఫికేషన్లను జారీ చేయడానికి అవకాశం ఏర్పడనుంది. ఎస్సీ వర్గీకరణ తేలిన తరువాత.. ఎస్సీ ఉపకులాలకు రోస్టర్ పాయింట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసు కుంటే.. ఆ రోస్టర్ పాయింట్ల మేరకు నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లను వెలువరించడానికి మార్గం సుగమం కానుంది. గతంలో ఎస్సీలకు ఉన్న రోస్టర్ పాయింట్లు ఎస్సీ వర్గీకరణ మూలంగా మారనున్నాయి. 1997లో నిర్ణయించిన రోస్టర్ పాయింట్లతోనే ఇప్పటి వరకు నియామకాలను జరుపుతున్నట్టు యూనివర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్ ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేయాలి.. తదనుగుణంగా యూనివర్సిటీలు తమ వర్సిటీలో ఉన్న పోస్టులను గుర్తించి వాటిలో ఎస్సీ వర్గీకరణ మేరకు రోస్టర్ పాయింట్లను కేటాయించాల్సి ఉంటుంది. ఈ అంశం తేలిన తరువాతనే యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ లోపుగా రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను సంబంధిత యూనివర్సిటీల ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్(ఈసీ)లో తప్పకుండా ఆమోదం తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో కేవలం కాకతీయ యూనివర్సిటీకి మాత్రమే ఈసీ ఉంది. మిగిలిన యూనివర్సిటీలకు ఈసీలు లేవు. కొత్తగా ఏర్పాటైన వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయానికి >>2



# తొలి రోజు 626 రిజిస్ట్రేషన్లు

**22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి స్లాట్ బుకింగ్.. అనూహ్య స్పందన**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం అమలు లోకి వచ్చిందని ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు సూచించారు. తొలిరోజు స్లాట్ బుకింగ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి.. మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్‌లో స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు >>2



# ఆ 400 ఎకరాలు అటవీ భూమి కాదు

**గతంలో ఎప్పుడూ నోటిఫై చేయలేదు**

**కమిటీకి నివేదిక ఇచ్చిన రాష్ట్ర సర్కార్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్.ఏప్రిల్10:** 400 ఎకరాలు అటవీ భూమి కానే కాదు,కంచ గచ్చిబౌలిలోని సర్వే నం. 25లోని భూమిని "కంచా పోరంబోక్"గా వర్గీకరించారు. కంచ అంటే మేత/వ్యర్థ భూమి.ఈ భూమిని సంబంధిత చట్టాల ప్రకారం అటవీ భూమిగా ఎప్పుడూ నోటిఫై చేయలేదు,రెవెన్యూ రికార్డులలో లేదా అటవీ రికార్డులలో ఇది అటవీ భూమిగా చూపబడలేదు.ప్రస్తుత పిల్‌లో అటవీ శాఖ హైకోర్టు ముందు కౌంటర్ దాఖలు చేస్తోంది' అని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన పర్యావరణ,అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీకి నివేదిక అందజేసింది. వివాదం రేపిన కంచ గచ్చిబౌలిలోని భూములను సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారక కమిటీ గురువారం పరిశీలించింది. కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, సభ్యులు సీపీ గోయల్, సునీల్ లిమాయే, చంద్రదత్ దాదాపు గంటపాటు 400 ఎకరాల స్థలంలో కలియ తిరిగి అక్కడి పరిస్థితులను రికార్డు చేశారు. కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన అనంతరం సుప్రీంకోర్టు సాధికారక కమిటీ ఛైర్మన్, సభ్యులు తాజ్ కృష్ణా హోటల్‌కు వెళ్లారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జీఏడీ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు, సీఎంవో కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, డీజీపీ జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్,జలమండలి ఎండీ,టీజీఐఐసీ ఎండీతో సమావేశమైంది. కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వ అధికారులతో కమిటీ చర్చించింది. అనంతరం కంచ గచ్చిబౌలి భూములపై కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించింది. ఆ తర్వాత హెచ్‌సియు పాలకవర్గంతో సాధికారక కమిటీ ప్రత్యేక భేటీ అయింది. వరుస భేటీల అనంతరం సుప్రీంకోర్టు సాధికార కమిటీ పర్యటన ముగించుకుని ఢిల్లీకి వెళ్లింది. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించి... కంచ చేను మేసినట్లు వేలాది చెట్లు కొట్టివేసిందని, జంతువుల మరణానికి కారణమైందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. ఆయన నేతృత్వంలోని బృందం తాజ్ కృష్ణా హోటల్‌కు వెళ్లి సాధికారక కమిటీకి వివరించారు. సర్కార్ ఉల్లంఘనల తీరు, వాస్తవ అంశాలు అన్నింటినీ పార్టీ తరపున డాక్యుమెంట్లు వారికి సమర్పించారు. కంచ గచ్చిబౌలి భూములపై >>2



# రైతుల ఖాతాల్లో రూ.46.5 కోట్లు

**95,131 టన్నుల ధాన్యం సేకరించిన పౌరసరఫరాలశాఖ**

**హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి వడ్లను 95131 టన్నుల మేరకు పౌరసరఫరాల శాఖ ఇప్పటి వరకు సేకరించింది. మంగళవారం వరకు కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యం రూ. 220కోట్ల మేరకు విలువ ఉంటుంది. రైతుల ఖాతాల్లో రూ.46.5కోట్లు ధాన్యం డబ్బులు జమచేశారు. కొనుగోళ్లు రాష్ట్రవ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. ధాన్యం దిగుబడుల అంచనాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పౌరసరఫరాల శాఖఖరారు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 8,209 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ సీజన్ కొనుగోళ్లను జూన్ నెలాఖరు వరకు కొనసాగించాలని నిర్ణయించినట్టు పౌరసరఫరాలశాఖ వర్గాలు చెబుతున్నాయి.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14 జిల్లాల్లో కొనుగోళ్లు మొదలయ్యాయి. ఏప్రిల్ 9వ తేదీ నాటికి నాటికి 1,838 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆ కేంద్రాల ద్వారా 95,131 టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు.ధాన్యం అమ్ముకుంటున్న రైతులకు వెంటనే డబ్బు బ్యాంక్ అకౌంట్లలో జమ అవుతోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పంట కోతలను బట్టి ఆయా ప్రాంతాల్లో కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఇందులో దొడ్డు రకం ధాన్యం 9,973 టన్నులు కాగా, సన్న రకం 85,158 టన్నులు ఉన్నాయి.కొనుగోలు కేంద్రాల్లో వడ్ల నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక >>2

**1.45 లక్షల కోళ్లను చంపేందుకు సిద్ధమైన అధికారులు**

**భయాందోళనలో ప్రజలు, పౌల్ట్రీ యజమానులు**

## బర్డ్ ఫ్లూ విజృంభణ



**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి మళ్లీ క్రమంగా పెరుగుతోంది. నిన్నమొన్నటి వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావంతో వేలాది కోళ్లు చనిపోయాయి. పౌల్ట్రీ పరిశ్రమల్లో కోళ్లు చనిపోవటంతో ఆ ప్రాంతాల్లో వెటర్నరీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పరీక్షలను సేకరించి ల్యాబ్‌కు పంపించగా బర్డ్ ఫ్లూ కారణంగానే కోళ్లు మరణించినట్లు నిర్ధారణ అయింది. దీంతో పలు పౌల్ట్రీ ఫామ్‌లను అధికారులు సీజ్ చేశారు. ఆయా ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఇక రాష్ట్రంలోని సిద్ధిపేట జిల్లాలోనూ బర్డ్ ఫ్లూ కలకలం చెలరేగింది. >>2



తహవ్వుర్ రాణాను భారత్ తీసుకొచ్చాక ఎన్ఐఎ విడుదల చేసిన ఫొటో

# తహవ్వుర్‌రాణా అరెస్టు

>> తీసుకురావడం అనేది మోదీ సర్కారు ఘన విజయమని అభినందిస్తున్నారు. ఏళ్లతహవూర్‌రాణాను భారత్‌కు తీసుకొచ్చి జైల్లో వేశాక, ప్రత్యేక వసతులేవీ కల్పించకూడదన్నారు. బిర్యానీ, ప్రత్యేక సెల్ వంటివేవీ రాణాకు ఇవ్వకూడదని తౌఫిక్ పేర్కొన్నారు. రాణా లాంటి నీచులకు ఉరే సరి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రముఖ వార్తాసంస్థతో ఛోటూ చాయ్‌వాలా మాట్లాడుతూ ఉగ్రవాదులను ఎదుర్కోవడానికి దేశంలో కఠినమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. "ముంబయి ఉగ్రదాడిలో ఎంతోమందిని చంపిన టెర్రరిస్ట్ అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవూర్ రాణాకు జైలులో ప్రత్యేక సెల్ కానీ, బిర్యానీ కానీ ఇవ్వకూడదు. ఆ నీచుడికి అదనపు సౌకర్యాలేవీ కల్పించకూడదు. అందుకోసం రూ.కోట్లు ఖర్చు చేయకూడదు" అని భారత ప్రభుత్వాన్ని తౌఫిక్ కోరాడు. రాణాకు మరణశిక్ష విధిస్తే సంబరాలు చేసుకుంటా"ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొస్తున్నారు అనేది పెద్ద శుభవార్త. అతడ్ని 15 రోజులు లేదా రెండు, మూడు నెలల్లోగా బహిరంగంగా ఉరితీయాలి. రాణాకు మరణశిక్ష విధిస్తే నేను సంబరాలు చేసుకుంటాను. అతడిని రక్షించేందుకు ఇతరులు ప్రయత్నించేలోగా ఉరితీసేయాలి. అలాంటి ఉగ్రవాదు లను అంతం చేసేందుకు కఠిన చట్టాలు కావాలి.రాణాను భారత్‌కుఅప్పగించినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కృతజ్ఞతలు" అని మహ్మద్ తౌఫిక్ పేర్కొన్నారు.

# అటవీ భూమి కాదు

>> కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన నివేదికలోని అంశాలు ఇవే. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెం 25లోని 400 ఎకరాలు జీఎస్ఐఐసి భూమిగా ప్రభుత్వం పేర్కొంది. రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నెం 25లోని 2,324-05 ఎకరాల భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి. రెవెన్యూ రికార్డుల ప్రకారం, కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నెం 25లోని భూమిని "కంచ అస్తబల్ పోరంబోకే సర్కారీ" అంటే ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు. 1975లో, హైదరాబాద్ విశ్వవిద్యాలయం (యుఓహెచ్) కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నెం 25లోని మొత్తం భూమిని,ఇతర సర్వే నంబర్లను స్వాధీనం చేసుకుంది.రెవెన్యూ రికార్డు ప్రకారం, అటవీ శాఖ ప్రకారం, సర్వే నెం 25లోని భూమిని ఎప్పుడూ "ఫారెస్ట్"గా వర్గీకరించలేదు.అప్పటి ప్రభుత్వం 09-08-2003న ఐఎంజీ అకాడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం, ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి, మామిడిపల్లి గ్రామంలో 450 ఎకరాల భూమిని అప్పగించాలని ప్రతిపాదించింది. ఒప్పందం ప్రకారం, ప్రభుత్వం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి 534-28 ఎకరాల పరిధిని తిరిగి ప్రారంభించింది. 400 ఎకరాలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి, 134-28 ఎకరాలను టిజి ఎన్జీఓలకు అప్పగించింది. అప్పటి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ 03-02-2004నాడు శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా ద్వారాభూమిని అప్పగించారు.ఈనిర్ణయానికి బదులుగా, ప్రభుత్వం సర్వే నం 36 (191 ఎకరాల 36 గుంటలు), సర్వే నం 37 (205 ఎకరాల 20 గుంటలు) లోని 397 ఎకరాల మేరకు ప్రత్యామ్నాయ భూమిని కేటాయించింది, దీనిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ అదే రోజు (03-02-2004) పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు.400 ఎకరాల భూమి విషయానికొస్తే, యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆ భూమికి బదులుగా 397 ఎకరాల భూమి తీసుకోవడం ద్వారా ఈ భూమిపై తన హక్కులను స్పష్టంగా వదులుకుంది. ఈ చర్య ద్వారా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూమిని ఐఎంజికీ బదిలీ చేయడానికి పూర్తిగా అంగీకరించింది. 400 ఎకరాల యొక్క సబ్జెక్ట్ భూమిపై యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు ఎటువంటి హక్కు లేదని, అందువల్ల ప్రభుత్వ చర్యను సవాలు చేయలేమని పేర్కొంటూ హైకోర్టు ఈ విషయాన్ని కొట్టివేయడానికి సిద్దంగా ఉందంటూ ప్రభుత్వం 400 ఎకరాల భూమిపై లీగల్ స్టేటస్‌ను కేంద్ర సాధికారిక కమిటీకి వివరించింది.

# రైతుల ఖాతాల్లో రూ.46.5 కోట్లు

>> ఏర్పాట్లు చేస్తున్నారు. గింజ క్వాలిటీని నిర్ధారించడానిక మైక్రోమీటర్లను సైతం బిగిస్తున్నారు. ఈ మీటర్ల ద్వారా గింజ ఎంత పొడవుగా ఉంది? ఎంత వెడల్పుగా ఉందనే వివరాలను కూడా పక్కాగా కొలిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంలో 92,724 టన్నులు మిల్లులకు తరలించగా, మరో 2,407 టన్నులు కేంద్రాల్లో ఉన్నాయి. వీటిని కూడా త్వరగా తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన వడ్ల కనీస మద్దతు ధర విలువ రూ.220.70 కోట్లుగా ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందులో ఇప్పటికే రూ.46.54 కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. మిగిలిన వారికి కూడా వీలైనంత త్వరగా డబ్బులు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన సన్న వడ్లకు బోనస్ రూ.500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్నదాతలకు బోనస్ ఇచ్చేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం లెక్క ప్రకారం చెల్లించాల్సి న బోనస్ మొత్తం విలువ సుమారు రూ.4.99 కోట్లుగా అంచనా వేసినట్టు సమాచారం.అయితే ఈచెల్లింపులు మొదలుకావాల్సి ఉంది.

# ఆస్తులు వెల్లడించని సివిల్స్ అధికారులు

>> మరో ముగ్గురు ఐపీఎస్‌లు తమ స్థిరాస్తులకు సంబంధించిన రిటర్న్‌లను (ఐపీఆర్)లను సమర్పించ లేదని తెలియవచ్చింది. మరి కొందరు సివిల్స్ అధికారులు సమర్పించిన ఆస్తుల సమాచారంలో తమకు స్థిరాస్తులు లేవని ప్రకటించారు. డిఒపిటి పోర్టల్‌లో పేర్కొన్న సమాచారం ప్రకారం, తమ ఐపీఆర్‌లను గడువు దాటినా సమర్పించని ముగ్గురు ఐఎఎస్ అధికారుల్లో చిట్టెం లక్ష్మి ౖ (2013 బ్యాచ్), అశ్విని తనాజీ వాకాడే (2020 బ్యాచ్), మరియు ఫైజాన్ అహ్మద్ (2021 బ్యాచ్) ఉన్నారు. అలాగే ఐపీఎస్ అధికారుల్లో ఎం. శ్రీనివాసులు (2006 బ్యాచ్), డి. ఉదయ్ కుమార్ రెడ్డి (2019 బ్యాచ్), మరియు రుత్విక్ సాయి కొట్టే (2023 బ్యాచ్) ఉన్నట్లు సమాచారం. అధికారిక డేటా ప్రకారం, తెలంగాణలోని వివిధ విభాగాలలో నియమించబడిన మెజారిటీ పౌర సేవకులు, ముఖ్యంగా మహిళా ఐఎఎస్, ఐపీఎల్ అధికారులు, వారి వార్షిక రిటర్న్‌లలో ఎటువంటి స్థిరాస్తులు లేవని ప్రకటించారు. సీనియర్ ఐపీఎస్ అధికారులు శిఖా గోయెల్, స్వాతి లక్రా, అకున్ సబర్వాల్, ఆయన భార్య, ఐఎఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, యోగితా రాణా, జయేష్ రంజన్, సంజయ్ జాజు వంటి ఐఎఎస్ అధికారులు 2024 వరకు తమ స్థిరాస్తులు ప్రకటించారు. మరోవైపు, అనేక మంది ఐఎఎస్, ఐపీఎల్ అధికారులు వారసత్వంగా వచ్చిన ఆస్తులతో సహా వారి ఆస్తులను వెల్లడించారు. ముఖ్యంగా, జయేష్ రంజన్ (1992 బ్యాచ్ ఐఎఎస్ అధికారి మరియు ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి) తన అఫిడవిట్‌లో స్థిరాస్తులు లేవని ప్రకటించారు, రిటర్న్‌లను సమర్పించిన వారిలో 1991 బ్యాచ్ ఐఎఎస్ అధికారి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) జితేందర్,బి. శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమి షనర్ ఆనంద్,సైబరాబాద్ పోలీస్‌కమిషనర్ అవినాష్ మొహంతి వంటి సీనియర్ ఐపీఎస్ అధికారులు తమ ఆస్తివివరాలను వెల్లడించారు. మరికొందరు అధికారుల ఆస్తులు తల్లిదండ్రుల లేదా వారసత్వ

# ఇంటింటికి ఇంటర్నెట్

>> సందర్భంగా ఆయన ప్రసంగించారు. కేబుల్ ఆపరేటర్ల సహకారంతో లాస్ట్ మైలు వరకు టివి ఛానెల్స్ సదుపాయాలు కూడా కల్పిస్తామని తెలిపారు. టీవీ సెట్లను కంప్యూటరు మానిటర్‌గా వినియోగించుకుని విద్యార్థులు ప్రయోజనం పొందేలా టెక్నాలజీ రూపొందించినట్లు శ్రీధర్‌బాబు చెప్పారు. టీ ఫైబర్ ఇప్పటికే 424 మండలాల్లోని 8,891 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేసింది. మరో 7,187 పంచాయతీలు సేవలు అందుకోవటానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్టివిటీ కల్పించాం.2027 నాటికి 60 వేల కార్యాలయాలను అనుసంధానం చేస్తాం.టీ ఫైబర్ ఇకపై టి-ఎన్ఎక్స్‌టి పేరుతో సేవలు అందిస్తుంది. కార్యక్ర మంలో వ్యాపార భాగస్వాములతో 9 అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ సంధర్భంగా శ్రీధర్ బాబు టీ ఫైబర్ కొత్త లోగోను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన డేటాను సురక్షితంగా ఉంచగల సావరిన్ క్లౌడ్‌ను మంత్రి ప్రారంభించారు. కేవలం వైర్లను జత చేయటం కాదు. ప్రజలను, వాళ్ళ ఆలోచనలను, అవకాశాలను కలుపుతున్నాం అని మంత్రి ప్రకటించారు. టీ ఫైబర్ కోసం కొత్త విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. తెలంగాణా ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ పన్నేరు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లూ విజృంభణ

>> తోగుల మండలం కాన్గల్ లోని లేయర్ ఫామ్‌లో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ కావడంతో వెటర్నరీ డిపార్ట్‌మెంట్ రంగంలోకి దిగింది. ఫామ్‌లో ఐదు షెడ్లలో ఉన్న మొత్తం 1.45లక్షల కోళ్లను చంపి పూడ్చి పెట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రత్యేకంగా పది టీమ్స్ ను ఏర్పాటు చేశారు. పీపీఈ కిట్లు ధరించిన సిబ్బంది ఫామ్ లోకి వెళ్లి కోళ్లను చంపే పనిని మొదలు పెట్టారు. కాగా కాన్గల్ గ్రామం పరిధిలోని పౌల్ట్రీ ఫామ్ లో కోళ్లకు బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో అధికారులు అలర్ట్ అయ్యారు.మరో రెండ్రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తిచేసి అకస్మాత్తుగా జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించనున్నారు. మెదక్ జిల్లాలో 44 లేయర్, బ్రాయిలర్ ఫామ్స్ ఉన్నాయి. వీటిల్లో 60లక్షల వరకు కోళ్లు ఉన్నట్లు అంచనా. ప్రస్తుతం కాన్గల్ గ్రామం పరిధిలోని పౌల్ట్రీ ఫామ్ లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిన ఫామ్‌కు కిలో మీటర్ పరిధిలో ఉన్న ఫామ్స్‌లో ఉన్న కోళ్లను చంపేస్తామని అధికారులు చెబుతుండటంతో పౌల్ట్రీ రైతుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-04-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి రా.3.32
ఉత్తరఫల్గుణి మ.3.11
వర్జ్యం రా.12.37-రా.2.25
దు.ఉ.8.25-9.15, 2) మ.12.34-మ.1.24
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం.

**వృషభం :** బంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందు కుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఖర్చులు పెరుగుతాయి వాహనసౌఖ్యం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు ఆశా జనకంగా ఉంటాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** పూర్వపు మిత్రులనుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప ధనలాభాలు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణ బాధలు ఎదురైన అధిగమిస్తారు.

**ధనుస్సు:** ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తువులు కొనుగోలు.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. భూతగాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. తగాదాలు కొంత వరకు తీరుతాయి.

**మీనం :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. ఖర్చులు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# యంగ్ ఇండియా నా బ్రాండ్


మంచిరేవులలో గురువారం యంగ్‌ఇండియా స్కూలును ప్రారంభిస్తున్న సిఎం రేవంత్

>> నాయుడిదని, జలయజ్ఞం, ఆరోగ్య శ్రీ దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిదని, అయితే తనవరకు వస్తే యంగ్ ఇండియానే బ్రాండ్‌గా వుంటుంద ని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలో చాలా మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు పనిచేశారని, అయితే కొద్ది మంది మాత్రమే చరిత్రలో నిలిచి పోయారని సిఎం తెలిపా రు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భారత్ స్వాతంత్రం సాధించి 75 ఏళ్లే దాటిందని, ఈ లెక్కన మన దేశం యంగ్ ఇండియానేనని ఆయన అన్నారు. 1930లోనే మహాత్మా గాంధీ యంగ్ ఇండియా నినాదం తెచ్చారని ఆయన అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థకు, నీటి పారుదల శాఖకు బలమైన పునాది వేసిన ఘనత దివంగత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రుదని సిఎం తెలిపారు. దీని తరువాత ఇందిరా గాంధీ కూడా దీనిని కొనసాగించడం వల్ల దేశంలో అనేక విశ్వ విద్యాలయాలు, భా రీ నీటిపారుదల ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయని, ఇవి దేశంలో చిరస్థాయిగా వున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ వ్యవస్థ సవ్యంగా లేదని సిఎం తెలిపారు. ఏటా లక్షా పది వేల మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు బయటకు వస్తుండగా అందులో అతి తక్కువ మంది మాత్రమే నైపుణ్యం కలిగిన వారు వుంటున్నారని సిఎం తెలిపారు. ఇది చాలా బాధాకరమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 29,500 ప్రభుత్వ పాఠశాలలు వుండగా వాటిలో 18.70 లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుతుండగా 11,500 ప్రైవేటు పాఠశాలల్లో 36 లక్షల మంది విద్యార్థులు చదువు తున్నారని ఆయన తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలతో పోలిస్తే ప్రభుత్వ పా ఠశాలలో పనిచేసే టీచర్లే ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులుగా ఆయన అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సం ఖ్య తక్కువగా వుందని, ఈ విధానం మారాలని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో మూడేళ్లకే పిల్లలను చేర్చుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఐదేళ్ల వరకు ఇది సాధ్యమవడం లేదని, దీ నిని త్వరలో మారుస్తామని, ప్రీ స్కూల్ అమలు చేస్తామని సిఎం తెలిపారు. పోలీసు శాఖ గురించి తనకు స్పష్టమైన ఆలోచన వుందని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో కుటుంబాలకు దూరంగా వుండడం వల్ల పోలీసులు పిల్లల చదువులను చూడడం లేదని, ఈ క్రమంలోనే యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌కు రూపకల్పన చేసినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఈ పాఠశాల రాబోయే రోజుల్లో దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా రూపుదిద్దుకుంటుందని ఆ యన అన్నారు. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో దీనిని నిర్మించామని పిఎం తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ఇది పనిచేస్తుందని, ఇందులో పేరెన్నిక గల విద్యావేత్తలు. పోలీసు అధికారులు, కార్పొరేట్ సంస్థల ప్రముఖులు డైరక్టర్లుగా వున్నారని వారే దీని బాగోగులు చూస్తారని సిఎం తెలిపారు. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ తరహాలో ప్రతీ అసెంబ్లీ నియోజికవర్గంలో సమీకృత గురుకుల పాఠశాలను నిర్మించనున్నామని, ఇందుకోసం 200 కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్ వర్శిటీ భవిష్య త్తులో పెద్ద విద్యా సంస్థగా అంత ర్జాతీయ స్థాయిలో పేరు సాధిస్తుందని సిఎం తెలిపారు. డిజిపి జితేందర్ మాట్లాడుతూ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు కోసం సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ ప్రశంసనీయమని అన్నారు. ఈ స్కూల్‌లో చదివే పిల్లలు కచ్చితంగా గొప్పవారు అవుతారని ఆయన తెలిపారు. సిటీ కొత్వాల్ స్కూల్ నిర్వాహకుల్లో ఒకరైన సిటీ కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ ఈ తరహా పాఠశాల ఏర్పాటు ఇంతకు ముందు ఎక్కడా లేదని తెలిపారు.

స్కూల్ లక్ష్యాలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు సహా ఎంపి కొండా వి శ్వేశ్వర్ రెడ్డి, ఎంఎల్ఎలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎంఎల్‌సి పట్నం మహేందర్ రెడ్డి, సీనియర్ ఐపిఎస్ అధికారులు శిఖా గోయల్, సౌమ్యా మిశ్రా, సంజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీల్లో నియామకాలు!

>> ఇన్‌ఛార్జ్ వీసీ మాత్రమే కొనసాగుతున్నారు. ఈ యూనివర్సిటీకి పూర్తిస్థాయి పరిపాలనా విభాగం ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో మహిళా యూనివర్సిటీతోపాటు మిగిలిన 10 యూనివర్సిటీలైన ఉస్మానియా, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, జేఎన్‌టీయూ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఆర్‌జీయుకేటీ, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలకు వెంటనే ఈసీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈసీల్లో జీవో నంబర్ 21కి చెందిన మార్గదర్శకాలను ఆమోదింప చేసుకోవల్సి ఉంటుంది. కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాల్లో నియామకాల సమయంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి నామినీ కూడా ఉంటారని పేర్కొంది. గతంలో ఇది లేదు కాబట్టి.. తప్పనిసరిగా ఈసీ ఆమోదం తీసుకోవల్సి ఉంటుంది. అయితే యూనివర్సిటీలు పూర్తిస్థాయిలో ఈసీలు ఏర్పాటు చేయకపోయినా.. కనీసంగా(సాధారణంగా) ఉండే ఈసీ సభ్యులతోనైనా కొత్త మార్గదర్శకాలపై ఆమోదం తీసుకోవల్సి ఉంటుంది. ఆ తరువాత యూనివర్సిటీల్లో ఉన్న ఖాళీలపై ఆమోదం తీసుకోవాలి.. అప్పుడు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేయడానికి ఈసీలో అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇలా ఈసీలో అనుమతి పొందిన అనంతరం.. ఎస్సీ వర్గీకరణ మేరకు కొత్తగా రూపొందించిన రోస్టర్ పాయింట్లకు అనుగుణంగా యూనివర్సిటీల్లో నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్స్‌ను యూనివర్సిటీలు జారీ చేయడానికి మార్గం సుగమం కానుంది. రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో కలిపి 1061 అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అనుమతి ఇచ్చింది. అయితే ఈ పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన తరువాత కొత్తగా జేఎన్‌టియూ పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాటిల్లో నియామకాలకు సంబంధించిన పోస్టులను ఇందులో చేర్చలేదు. ఇప్పుడు కొత్తగా నియామకాలు చేపట్టేలోగా కొత్త ఇంజనీరింగ్ కాలేజీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని యూనివర్సిటీ ప్రొఫెసర్లు చెబుతున్నారు.


న్యూఢిల్లీలో గురువారం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కోసం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఢిల్లీ ప్రభుత్వం మధ్య ఆయుష్మాన్ కార్డుల పంపిణీ అవగాహన ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా. చిత్రంలో ఢిల్లీ సిఎం రేఖాగుప్తా తదితరులు

# తొలిరోజు 626 రిజిస్ట్రేషన్లు

>> వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని, అదే విధంగా సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చునన్నారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చు అన్నారు. కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలగనుంది. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందన్నారు.

స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉంది : గట్టు శ్రీనివాస్ (మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్):గురువారం నాడు మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ ఆస్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకున్నారు. ఈ నూతన విధానం క్రయ విక్రయదారులకు చాలా సౌకర్యంగా ఉంది. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుని నిర్ణీత సమయానికి వెళ్లాం, తొలిరోజైనప్పటికీ కేవలం 20 నుంచి 30 నిమిషాల వ్యవధిలో పూర్తయింది. తామే రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌లో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేశాం, అన్నీ ఆన్‌లైన్‌లోనే జరిగడంతో ఎక్కడా ఇబ్బంది పడలేదు, మాకు పూర్తిగా సమయం ఆదా అయ్యింది. రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది చాలా సేవాభావంతో సహకరించారు.ఈ కొత్త స్లాట్ బుకింగ్ విధానం చాలా బాగుంది. అధికారులపై వత్తిడి కనిపించలేదు. ఎటువంటి అదనపు ఖర్చులు లేకుండా సులభంగా సాగిందని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

కొత్త విధానం కొనసాగించండి : ఘన శ్యామ్ పటేల్ ( శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తొలిరోజున కొంత సమయం తీసుకున్నా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా సాగింది. శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం నా ఫ్లాట్‌ను మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించాను. మొత్తం ప్రక్రియ చాలా వెసులుబాటుగా, సమయం ఆదా చేసేవిధంగా ఉంది. నన్ను నిర్దిష్ట సమయానికి పిలిచినప్పటికీ కొన్ని డాక్యుమెంట్ల సమర్పణ, సమాచార పూరణ సక్రమంగా లేనందున సుమారు గంటకుపైగా ఆలస్యం జరిగింది. ఈ విషయంలో రిజిస్ట్రార్ కార్యాలయం తరపున ఎటువంటి జాప్యం లేదు. క్రయ విక్రయదారులు పూర్తి అవగాహన పెంచుకుంటే కేవలం అరగంటలోగానే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. కార్యాలయంలో ఎటువంటి అవినీతి, రద్దీ లేకుండా సాగిన ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలి దీనివలన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కార్యాలయ సిబ్బంది నుంచి సహకారం, మార్గదర్శకత్వం లభించాయి. అందువలన తాము ఎక్కడా ఇబ్బంది పడలేదని ఘనశ్యామ్ పటేల్ చెప్పారు. అప్పుడు 3 గంటలు ఇప్పుడు అరగంట లోపే: సి.స్వాతి (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు)స్లాట్ బుకింగ్ విధానంలో మార్ట్‌గేజ్ ( తనఖా) రిజిస్ట్రేషన్ చాలా సులువుగా సాగింది.ఆస్తి మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాము. 20 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకొని బయటకు రావడం జరిగింది. మూడు నెలల క్రితం ఇదే ఆఫీసులో రిజిస్ట్రేషన్‌కు వస్తే 2 నుంచి 3 గంటల సమయం పట్టింది. ఈ స్లాట్ బుకింగ్ తోటి సమయం ఆదా అవుతుంది. అనుకునే సమయానికి పనిపూర్తి చేసుకొని సొంత పనులు చేసుకున్నామని స్వాతి తెలిపారు.

# శంకర్ ఇంటికొచ్చాడు

>> మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటుంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటుంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు.

మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారికంగా పర్యటించారు. ఆ సమయంలో సింగపూర్‌లో ఆయన కుమారుడు మార్క్ శంకర్ చదువుతోన్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందంటూ సమాచారం అందింది. ఈ ప్రమాదంలో అతడికి కి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు పవన్ కళ్యాణ్‌కు సమాచారం అందింది.దీంతో ఆయన సింగపూర్ వెళ్లాలని నిర్ణయించారు. ఆ క్రమంలో పెద్ద సోదరుడు చిరంజీవి దంపతులుతోపాటు పవన్ కల్యాణ్ సింగపూర్ బయలుదేరి వెళ్ళారు ,అక్కడ నుంచి కుమారుని ఆరోగ్యస్థితిపై ఆయన వివరించారు.పవన్ ప్రస్తుతం సింగ్‌పూర్‌లోనే ఉండి కుమారుని ఆరోగ్యస్థితులపై శ్రద్ధ తీసుకుంటున్నారు.

# బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

>> ఇతర పోలీసు సిబ్బంది కూడా వున్నారు. వీరంతా బెయిల్‌పై వుండగా షకీల్ మాత్రం ఇప్పటివరకు పట్టుబడలేదు. షకీల్ దుబాయ్‌లో తలదాచు కోగా ఆయనపై లుకవుట్ నోటీసులు జారీ అయ్యాయి. తన తల్లి మరణించడంతో అంత్య క్రియల కోసం షకీల్ గురువారం ఉదయం దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు రా గా లుకవుట్ నోటీసుల నేపథ్యంలో షకీల్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు . అనంతరం హైదరాబాద్ పోలీసులు శంషాబాద్ చేరుకుని షకీల్‌ను అదుపులోకి తీసుకోగా తన తల్లి మరణించిందని, అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతించాలని ఆ యన కోరారు. ఇందుకు అనుమతించిన పోలీసులు తల్లి అంత్య క్రియలకు హాజరయ్యేందుకు షకీల్‌కు అనుమతించారు. ఆయన వెంట పోలీసులు కూడా వెళ్లారు. గురు వారం రాత్రి అంత్య క్రియలు ముగిసిన తరువాత షకీల్‌ను పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా షకీల్ తనయుడు సాహిల్ హిట్ అండ్ రన్ కేసు చిన్నదే అయినా కారు నడిపింది సాహిల్ అయితే అతని బదులు మరొక వ్యక్తిని నిందితుడుగా చూపి, పోలీసులకు అప్పగించడంతో వివాదం ముదిరింది. ఒక కేసులో అసలు నిందితుడికి బదులు మరొక వ్యక్తి అరెస్టవడంతో ఈ అంశం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఈ వ్యవహారంలో బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ పాత్ర వుందని తేలడంతో దీనిపై నాటి కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా పరిగణించి మొత్తం పంజాగుట్ట పోలీసు స్టేషన్ సిబ్బందిపై వేటు వే శారు. హైదరాబాద్ పోలీసు విభాగంలో ఒక పోలీసు స్టేషన్ సిబ్బంది అందరిని బదిలీ చేయడం ఇదే తొలిసారి కావడంతో సంచలనం రేపింది. ఈ కేసులో అప్పటి ను ంచి షకీల్ పరారీలో వుండగా గురువారం తన తల్లి మరణించడంతో హైదరాబాద్‌కు వచ్చి పోలీసులకు పట్టుబడ్డారు.

## హోమియోపతి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న వైద్యవిధానం

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హోమియోపతి అనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్యవిధానమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఏప్రిల్ 10 ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా మంత్రి దామోదర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి యేట ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ శామ్యూల్ హానిమన్ జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2025 థీమ్ ఆరోగ్యకర భవిష్యత్తు కోసం- సహజ, సురక్షితం, సమర్థవంతమైనది అనే నినాదంతో హోమియోపతి వైద్యం ప్రాముఖ్యత, సూత్రాలు, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్మెంటును మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి, వినియోగదారులకు మంత్రి దామోదర రాజనర్సింహా ప్రపంచ హోమియోపతి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుటుంబ కలహాలతో అక్కను హత్య చేసిన సోదరుడు

**హైదరాబాద్ (మలక్‌పేట), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో సోదరుడు సొంత అక్కను కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఓల్డ్ మలక్‌పేటలోని వెంకటరమణ అపార్ట్మెంట్స్‌లో అనసూయ (90) తన ఇద్దరూ కుమారులు సుదర్శన్ (70) మదన్‌రావు (63) కూతురు లక్ష్మి (68) తదితరులతో కలిసి నివసిస్తున్నది. తండ్రి రిటైర్డ్ ఆర్మీఅధికారి, రెండేళ్ల క్రితం మరణించారు. కాగా బుధవారం రాత్రి మదన్‌రావు తాగి ఇంటికి వచ్చి తల్లిని డబ్బులు అడగగా అక్క లక్ష్మి, అన్న సుదర్శన్ ఇద్దరు కలిసి తల్లిని డబ్బులు అడగవద్దని వారించారు. దీంతో ఆగ్రహాన్ని గురైన మదన్‌రావు వంటగదిలోని కత్తితో అక్క లక్ష్మిని పొడిచి హత్య చేశాడు. సంఘటనను అడ్డుకోబోయిన అన్న సుదర్శన్‌ను కూడా గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన ప్రాంతానికి విచ్చేసిన పోలీసులు నిందితుడు మదన్‌రావు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. కుటుంబ సభ్యులో ఎవరికి వివాహం కాకపోవడంతోపాటు కుటుంబకలహాల నేపథ్యంలో గొడవలు జరిగి హత్య జరిగి ఉండవచ్చునని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా అన్నపై దాడికి గాయపరచడంతో మదన్‌రావుపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్రంలో మతతత్వానికి మనుగడ లేదు

### మాదిగ సామాజికవర్గానికి మంత్రి మండలిలో చోటివ్వండి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

**హైదారబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** తెలంగాణలో మతతత్వంకు మనుగడలేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మందుల సామేలు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గంకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. షెడ్యూల్ కులాల రిజర్వేషన్ ను ఎ,బి,సి,డి గా వర్గీకరణ ఆమోదించినందుకు గవర్నర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి పోరాడుతున్న మాదిగల సమస్యలను పరిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎస్సీ వర్గీకరణ ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వన్ మెన్ కమీషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ ఎంతో గొప్పగా సామాజిక అసమానతలు తగ్గించేలా సూచనలు చేశారని హర్షం వ్యక్తంచేశారు. వర్గీకరణ కు సహకరించిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రావడానికి అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 పని చేసింది ఎస్సీ వర్గీకరణకు కూడా ఆర్టికల్ 3 పని చేసింది అని ఆయన అన్నారు. ఎస్సీలకు న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ కు సాధ్యం అని ఆయన అన్నారు. దేశంలో సనాతన ధర్మాన్ని కాపాడకోవడం కోసం రాహుల్ గాంధీ పోరాడుతుండు అని అన్నారు. జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా పోరాడుతుందని ఆయన వివరించారు. మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఆయన తెలిపారు.

## లబ్ధిదారుల ఇంట ప్రజాప్రతినిధులు భోజనం చేయాలి



### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో ఒకరోజు భోజనం చేయాలని ఉంటుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో గురు వారం జల సౌధలో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సన్న బియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని అన్నారు. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఆయన గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం సంవత్సరంకు 13600కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉత్తమ్ గణాంకాలతో వివరించారు. గతంలో 10, 665కోట్లు మాత్రమే ఖర్చు చేసేది. గతంలో 2.81 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు 3.10 లక్షల మందికి రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 29 లక్షల రేషన్ కార్డులు పెరిగాయని తెలిపారు. సన్నబియ్యం కేంద్రం ఇస్తుందన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన చెప్పారు. కేంద్రం ఇచ్చే బియ్యానికి 20శాతం ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వివరించారు. కేంద్రం ఇచ్చేది మొత్తం దొడ్డు రకమే అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రేషన్‌కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నార ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని అన్నారు.

## రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దక్షిణాసియా ఇన్వెస్టర్లకు పిలుపునిచ్చారు. గురువారం ముంబాయిలో జరిగిన పోవై లేక్ దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ నూతన పర్యాటక విధానంతో తెలంగాణ ఆతిధ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందన్నారు. తమ రాష్ట్రంలో పిపిపి విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు మరింత మెరుగైన రాయితీలు,ప్రోత్సహకాలు కల్పించి పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. అంతే కాకుండా జాతీయ, అంతర్యాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా నిలబెట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకులను ఆకర్షించేవిధంగా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఏకో, హెరిటేజ్,మెడికల్, వెల్‌నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేవిధంగా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామన్నారు. రాష్ట్రంలో 2030 నాటికి 15 వేల కోట్లు పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ,అంతర్జాతీయ పర్యటాకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలోని మొదటి 5 రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామన్నారు.

## అక్రమడబ్బుతో యూట్యూబ్ ఛానళ్లకు బిఆర్ఎస్ పోషణ

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అక్రమ డబ్బుతో యూట్యూబ్ ఛానల్స్‌ను పెంచి పోషిస్తోందని జర్నలిజం ముసుగులో అబద్దాలు చెపుతామంటే ఊర్కోమని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని తిట్టినా విమర్శించినా పర్వా లేదు కానీ బిఆర్ఎస్ పెయిడ్ బ్యాచ్‌కు చెందిన జర్నలిస్టులు ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకొని బురద చల్లుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 33 య్యూటూబ్ చానల్ పెడితే బాగుంటుందని కెటిఆర్ అన్నారట వాటి ఉచ్చు పడి యువత ఇబ్బందులు తెచ్చుకోవద్దని హితవు చెప్పారు. యూట్యూబర్లు బిఆర్ఎస్ తొత్తులుగా పెయిడ్‌వర్కర్స్‌గా పనిచేస్తున్నారని ఆరోపించారు.



ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో కట్టెల పొయ్యి గ్యాస్ సిలిండర్ పెట్టి నిరసన వ్యక్తం చేసిన దృశ్యం

## పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించాలి

### సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.అరుణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించాలి సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో కట్టెల పొయ్యి గ్యాస్ సిలిండర్ పెట్టి నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పైన 50 రూపాయల ధరలు పెంచి దేశ ప్రజల మీద 3700 కోట్ల భారం వేసిందని విమర్శించారు. సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలు పేదలను కొట్టి గద్దలకు వేసినట్టుగా ఉన్నదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రూ. 380/ రూపాయలు ఉన్న సిలిండర్ ఈరోజు రూ 905/ రూపాయలకు పెరిగిందని అన్నారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

TN No.: 01/2025-26/SE (WS)/EE-III(WS-M)/DB-III, Dt: 08.04.2025

No. of Works : 1, Value of Work : Rs.57.02 Lakhs

Downloading Starting Date : 10-04-2025

Tender Closing Date : 25-04-2025

Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o EE (WS) Cell No.: 9912255228.

For Commissioner

**ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED**

Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007

Mktg/M6/0888/ICDS/FP.Oil Tender/Jul 25 to Sep 25 Dt : 10.04.2025

**TENDER NOTICE**

BIDS ARE INVITED FROM THE ELIGIBLE BIDDERS FOR SUPPLY OF 1362 KLS OF FORTIFIED EDIBLE P.OIL WITH VITAMIN A & D IN ONE (1) LITRE & HALF (1/2) LITRE WITH SECONDARY PACKING SHALL BE 12/16 LITER POUCHES IN 1 CARTON TO ALL MLS POINTS OF THE THREE ZONES COMPRISING OF 26 DISTRICTS IN ANDHRA PRADESH FOR DISTRIBUTION UNDER ICDS/THR SCHEME FOR THE MONTHS OF July 2025 to Sep 2025 THROUGH NCDEX e-Markets Limited (NeML) PLATFORM

Andhra Pradesh State Civil Supplies Corporation Ltd invites Short Tenders for supply of 1362 KLs of Fortified Edible P.Oil with Vitamin A & D in One (1) Litre & Half (1/2) Litre with Secondary Packing shall be 12/16 Liter Pouches in 1 Carton to all MLS Points of the three zones comprising of 26 Districts in Andhra Pradesh.

All the interested bidders may visit www.apscscl.in & www.neml.in to view and download tender documents at free of cost.

Interested bidders need to register in portal as vendor i.e., in NCDEX e Markets Limited **Contact: Tel: 9962059599 or 9032429420 or 9885549722 and Email: askus@neml.in.**

Last date for registration and completion of formalities for the e-auction shall be up to **24.04.2025 up to 5.00 pm** and the tentative date of online e- auction through NCDEX e-MARKETS LIMITED (NEML) platform would be **26.04.2025 at 11 am** onwards.

Sd/- VC & MANAGING DIRECTOR


## సోమాలియా సివిల్ వార్ కాల్పుల్లో యువకుడి మెదడులోకి దిగిన బుల్లెట్!



రోగి మహ్మద్ హెర్సీతో కలిసి సమావేశంలో పాల్గొన్న డాక్టర్లు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** సోమాలియా దేశంలో జరుగుతున్న సివిల్ వార్‌లో కాల్పులతో ఓ యువకుడి మెదడులోకి బుల్లెట్ దిగగా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడికి అరుదైన శస్త్రచికిత్స చేసిన నగర వైద్యులు మెదడులో నుంచి బుల్లెట్‌ను వెలికితీశారు. మెడికల్ హబ్‌గా మారిన హైదరాబాద్ నగర ఖ్యాతిని మరింత ఇనుమడించే విధంగా రోగిని పూర్తి ఆరోగ్యంగా చేశారు. నగరంలోని గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో జరిగిన ఈ శస్త్ర చికిత్సకు సంబంధించిన వివరాలను గురువారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోగితో కలిసి న్యూరోసర్జన్ డాక్టర్ లక్ష్మీనాథ్ శివరాజు వెల్లడించారు. ఈ సందర్భంగా లక్ష్మీనాథ్ మాట్లాడుతూ సోమాలియా దేశంలో జరుగుతున్న సివిల్ వార్‌లో గులేమ్ మహ్మద్ హెర్సీ అనే 26 సంవత్సరాల యువకుడి మీద కాల్పులు జరిగాయని, ఈ కాల్పుల్లో ఓ బుల్లెట్ హెర్సీ తల నుంచి దూసుకువెళ్లిందన్నారు. హెర్సీ నుదిటి మీద నుంచి పుర్రెను చీల్చుకుంటూ వెళ్లిన బుల్లెట్ చిన్నమెదడులో చేరిందన్నారు. సంఘటన అనంతరం సోమాలియాలోనే హెర్సీ చికిత్స తీసుకోగా, అక్కడ బుల్లెట్ తొలగించేందుకు డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో కుటుంబ సభ్యులు రెండు నెలల అనంతరం అసస్మారక స్థితిలో ఉన్న హెర్సీని ఎయిర్ అంబులెన్స్ ద్వారా నగరంలోని తమ కేర్ ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. హెర్సీకి అన్ని పరీక్షలు నిర్వహించి తీవ్ర అనారోగ్యంతో పాటు కాళ్లు, చేతులు బలహీనతతో ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో హెర్సీ మెదడులో నుంచి బుల్లెట్ తొలగించేందుకు సర్జరీ చేయాలని డాక్టర్ల బృందం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యులతో చర్చించి గత రెండు వారాల క్రితం అత్యంత క్లిష్టమైన సర్జరీని ఏకదాటిగా 12 గంటల పాటు నిర్వహించి విజయవంతంగా మెదడులో నుంచి బుల్లెట్ తొలగించామన్నారు. ఎటువంటి బ్లడ్ బ్లీడింగ్ లేకుండా, మెదడులోని బ్లడ్ సెల్స్ దెబ్బతినకుండా విజయవంతంగా సర్జరీ చేశామని, ప్రస్తుతం రోగి కోలుకుంటున్నాడని తెలిపారు. హెర్సీ మెదడులో నుంచి తొలగించిన బుల్లెట్ 3సెంటీమీటర్ల పొడవు, 1సెంటీ మీటర్ వెడల్పు ఉందన్నారు. మరో రెండు వారాల్లో హెర్సీ పూర్తిగా కోలుకుంటాడని అన్నారు. సమావేశంలో గచ్చిబౌలి కేర్ ఆసుపత్రి సిఓఓ నీలేష్‌తో పాటు ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### అరుదైన శస్త్రచికిత్సతో తొలగించిన హైదరాబాద్ వైద్యులు


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**I. A. NO.2263 OF 2024**
**IN**
**O. A. No. 1189 OF 2017**
**O. A. No. 95 OF 2014 (Old)**

Between:
UCO Bank ,
Somajiguda, Hyderabad,Rep. by its Assignee, J.M. Financial Asset Reconstruction Company Ltd. (Formerly known as JM Financial Asset Reconstruction Company Pvt. Ltd), Mumbai ... Petitioner/ Applicant
And
M/s. Micronet Technologies Limited
Rep. by its Managing Director & Others ... Respondents/ Defendants
To
4. Mr. M. Sreenivas # 1-1-309/60/306 Kapra, Aditya Nagar, Hyderabad-500062
5. Sri Maganti Gopala Krishna Murthy:- H.No.59/A-21/36-B, Don Bosco School Road, Vijaya Nagar Colony, Vijayawada-10
6. Sri Maganti Rama Chandra Rao S/o. M. Subba Rao:-UNIKILI Village, Mandavalli Mandal, Krishna District
11. Mr. Maganti Srinivasa Rao:- Flat No.106, Prasanthi Heights Prasanthi Colony, Kapra, ECIL Post, Hyderabad-62

Whereas the Applicant herein has filed **I. A. No.2263 of 2024 in O.A. No. 1189 of 2017** for attachment of your shares and the Hon'ble DRT-II, allowing the above I.A., vide order dated 20-11-2024 directed you to deposit sufficient security to the extent of value of shares i.e., **Rs.98,58,607-20 ps** before the Tribunal to the credit of the above OA within fifteen (15) days from the date of receipt of this order, failing which the Petition schedule shares shall stand attached.

The Hon 'ble Tribunal directed substitute service since you were not available in the above address.

Take notice that the above matter is posted on **28-04-2025** before the Hon'ble **DRT-II, Hyderabad at 10 .30 am** for your appearance. If you fail to appear on that day either in person or through an advocate, the matter will be decided in your absence.

(BY ORDER OF THE TRIBUNAL)
Sd/-
**Mrs. Kalpana Ekbote, Advocate,** Counsel for the Applicant
Flat No. 201,11-6-856+859, Arun Doyen Apartments,
Red Hills Hyderabad- 500 004, **Tel (Off)** 040-23396266


## ముస్తాబైన కొండగట్టు అంజన్న ఆలయం

### నేటి నుండి 13 వరకు చిన్నహనుమాన్ జయంతి

### దీక్షల విరమణకు తరలిరానున్న భక్తులు

### 900 మంది పోలీసులతో భారీబందోబస్తు



**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో ఈనెల 11 నుండి 13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, అంజన్న దీక్షలు చేపట్టిన వేలాదిమంది భక్తులు ఉత్సవాల సందర్భంగా కొండగట్టుకు భారీ ఎత్తున తరలి వస్తుంటారు, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఇప్పటికే మూడుసార్లు జయంతి ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలతో పాటు ఆలయంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పరిశీలన జరిపి అధికారులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మూడు రోజులు జరిగే జయంతికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున ఏర్పాట్లు సిద్ధం చేశారు.

ఇప్పటికే తెలంగాణ నలు మూలల నుండి వేలాదిగా భక్తులు కొండ గట్టుకు చేరుకొని స్వామివారి సన్నిధిలో దీక్షలు విరమణ చేపడుతుండగా, జయంతికి హను మాన్ దీక్ష స్వాము లతోపాటు సాధారణ భక్తులు సుమారు 2 లక్షల పైగానే వచ్చే అవ కాశం ఉందని భావిస్తున్నారు. పక్క రాష్ట్రాలైన చత్తీగఢ్,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు తమ దీక్షలను కొండగట్టులో విరమించేందుకు తరలి రానున్నారు, ఇదిలా ఉండగా, జయంతి ఏర్పట్లలో భాగంగా దొంగల మర్రి, దిగువ స్టేజీ, వై జంక్షన్ ల వద్ద స్వాగత తోరణాలను, ఘాట్ రోడ్డు మార్గంలో భక్తులకు అందుబాటులో చలి వేంద్రాలు, బొజ్జ పోతున్న ఆలయం వద్ద వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. దీక్షల విరమణకు వచ్చే స్వాముల తో పాటు సాధారణ భక్తుల రద్దీ కూడా విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున సాధారణ భక్తులకు నేరుగా దర్శ నానికి ప్రత్యేకించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలలో చలువ పందులను ఏర్పాటుతో పాటు, భక్తులకు అత్య వసర సేవలం దించేం దుకు వైద్య సిబ్బందితో శిబిరాలను ఏర్పాటు చేశారు. దీక్ష స్వాములకు మాల విరమణ కేంద్రం, స్వామివారి దర్శనం, తలనీలాలు , లడ్డు ప్రసాదాల కౌంటర్లకు ప్రత్యేకించి క్యూ లైన్లు, భారీ కేట్లను ఏర్పాటు చేశారు. జయంతి మూలంగా కొండగట్టు అంజన్న ఆలయంలో ఈనెల 11 నుండి 13 వరకు వివిధ ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

తిరిగి ఈనెల 14 నుండి యధావిధిగా ఆలయంలో భక్తులకు ఆర్జిత సేవలు కొనసాగుతాయని తెలిపారు.

**భారీగా పోలీసు బందోబస్తు..**

జయంతి ఉత్సవాలకు ఈసారి గతంలో లేని విధంగా భారీ సంఖ్యలో 900 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాట్లను చేశారు,


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 400 of 2024**

Between
HDFC Bank Ltd ... Applicant
and
Ms. Akkineni Nagasri ... Defendant/s

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Akkineni Nagasri,** D/o. VR Pollun, Age: 49 Years, Occ: self employed, Villa No. 102, Rajapushpa Green Dale, Rajapushpa Lifestyle City, Tellapur, Osman Nagar Road, Hyderabad - 502032, Mobile No.: 98485 35999. **Also at: Akkineni Nagasri,** C/o. Akkineni Projects LLP, Flat No. 104, Hallmark, Shilpa Park, KSN Residency, Kondapur, Hyderabad - 500084, Mobile No.: 98485 35999. **Also at: Akkineni Nagasri,** 1-36, Kamma Bazar, Near Bus Stop, Pothireddy Palli, Nuzvid, Krishna - 521201. Mobile No.: 98485 35999.
2. **Akkineni Satish,** Villa No. 102, Rajapushpa Green Dale, Rajapushpa Lifestyle City, Tellapur, Osman Nagar Road, Hyderabad - 502032, Mobile No.: 98485 35999. ... Defendant/s

Please take the summons in the above **O.A. No. 400/2024** filed by the Applicant for Recovery of money of **Rs. 25,12,373.59/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **15-05-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;

iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **15-05-2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this Day **3rd day of April, 2025.**

(By order of the Court)

**Signature of the Officer Authorised to issue Summons**


## జిఓ 21ని రద్దు చేయాలని యూనివర్సిటీల బంద్

### 12 వర్సిటీల్లో ఆందోళనలు

### నిర్వహించిన కాంట్రాక్ట్ లెక్చరర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల్లో ఆచార్యుల భర్తీ కోసం జారీ చేసిన జీవో నెం.21ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వరంలో కాంట్రాక్టు అధ్యాపకులు గురువారం బంద్‌ను నిర్వహించారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 1270 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేసిన తరువాతనే మిగిలిన ఖాళీల భర్తీకి ప్రభుత్వం ముందుకెళ్లాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యా మండలి వెంటనే జీవో 21ను రద్దు చేసి, ఒక నిర్దిష్ట కాలపరిమితితో కూడిన కమిటీ ఏర్పాటు చేసి, ఇతర రాష్ట్రాల్లోని విధానాన్ని అనుసరిస్తూ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం జీవో 21 రద్దు కోసం ఉన్నత విద్యా మండలిని సంప్రదించేందుకు వెళ్లిన కాంట్రాక్టు అధ్యాపకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు జేఏసీ నేతలు తెలిపారు.

అరెస్టులకు నిరసనగా గురువారం యూనివర్సిటీల బంద్‌కి పిలుపునిచ్చినట్టు తెలిపారు. బంద్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీల్లో నిరసనలు, ఆందోళనల కారణంగా విద్యా కార్యకలాపాలు నిలిపివేయబడ్డాయని నాయకులు తెలిపారు. జేఎన్‌టియూ క్యాంపస్‌తోపాటు అనుబంధ కళాశాలలైన హైదరాబాద్, జగిత్యాల, మంథని, సుల్తాన్‌పూర్, సిరిసిల్ల, పాలేరు, మహబూబాబాద్, వనపర్తి ప్రాంతాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు బంద్‌లో పాల్గొన్నారని జేఎన్‌టియూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజేష్ ఖన్నా తెలిపారు. జీవో 21 మూలంగా యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులకు అభద్రత ఏర్పడిందని.. వెంటనే తమ ఉద్యోగాల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతతో కూడిన వార్షిక పెరుగుదల 3 శాతంతో బేసిక్, డీఏ, హెచ్‌ఆర్ఏ వేతనం ఇవ్వాలని జేఏసీ నేతలు డాక్టర్ లోధ్ కుమార్, డాక్టర్ ఏ పరశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్ తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
**పురపాలక సంఘ కార్యాలయము దుబ్బాక, జిల్లా : సిద్దిపేట**
బహిరంగ వేలము

నం. ఎ1/280/2021-25. తేది: 10.04.2025

ఇందుమూలముగా దుబ్బాక పురపాలక సంఘ పట్టణ ప్రజలకు మరియు వ్యాణిజ్య వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా, దుబ్బాక పురపాలక సంఘ పరిధిలోని పోచమ్మ దేవాలయము వద్ద గల పురపాలక సంఘం దుకాణముల సముదాయములో 16 వాణిజ్య దుకాణముల గడువు ముగిసినందున, షాప్ నం. 2, 5, 7, 8, 9, 10, 16, 17, 18 జనరల్, షాప్ నం. 3, 19, 20 ఎస్.సి.షాపు నం. 4, 11 స్వయం సహాయక గ్రూపులు షాప్ నం. 14 వికలాంగులు, షాప్ నం. 15 ఎస్.టి.షాప్స్‌గా కేటాయించడం జరిగినది. అదే విధంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మొదటి అంతస్తులో గల 6 వాణిజ్య దుకాణముల సముదాయంలో షాప్ నం. 8, 10, 12 జనరల్, షాప్ నం. 9 ఎస్.సి.షాప్ నం. 11 స్వయం సహాయక గ్రూపులు, షాప్ నం. 13 ఎస్.టి.షాప్స్‌గా కేటాయించడం జరిగినది. అదేవిధంగా రెండు పడక గదుల గృహముల వద్ద గల 4 వాణిజ్య దుకాణముల సముదాయములో షాప్ నం. 1 వికలాంగులు, షాప్ నం. 5 జనరల్, షాప్ నం. 7 ఎస్.టి.షాప్ నం. 8 నాయిబ్రహ్మణ & వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలకు కేటాయించడం జరిగినది. ఇట్టి షాపులకు పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేలము తేది: 23.04.2025 రోజున ఉదయం : 11.00గం.ల వేలము వేయుటకు నిర్ణయించనైనది. ఇట్టి బహిరంగ వేలము దరఖాస్తు ఫారములు తేది: 11.04.2025 రోజు ఉదయం: 10.00గం.ల నుండి తేది: 22.04.2025 రోజు సాయంత్రం 5.00 గం.ల వరకు స్వీకరించబడును. వేలము నిబంధనలు :- 1. ఇట్టి పోచమ్మ గుడి వద్ద గల షాప్స్‌నకు బహిరంగ వేలములో పాల్గొను వ్యక్తులు, గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 50,000/- కమిషనర్, పురపాలక సంఘం దుబ్బాక గారి పేరున, ధరావత్తు డి.డి.రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించవలసి ఉండును. అదే విధంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మరియు రెండు పడక గదుల వద్ద గల షాప్స్‌నకు బహిరంగ వేలములో పాల్గొను వ్యక్తులు, గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 25,000/- కమిషనర్, పురపాలక సంఘం దుబ్బాక గారి పేరున, ధరావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించవలసి ఉండును. 2). ధరఖాస్తుతో పాటు 1). నివాస ధృవీకరణ పత్రం లేదా రేషన్ కార్డు. 2). రిజర్వేషన్ షాపునకు కుల ధృవీకరణ పత్రం, వికలాంగుల సర్టిఫికేట్, స్వయం సహాయక గ్రూపుల వివరాలు జతపరచవలెను. 3). పోచమ్మ గుడి వద్ద గల షటర్ ఒక్కంటికి నెలకు రూ: 7,000/-, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద షెటర్‌నకు రూ: 1500/-, రెండు పడక గదుల గృహముల వద్ద రూ: 3000/- చొప్పున వేలం ప్రారంభ ధరగా నిర్ణయించనైనది. 4). వేలం ధృవీకరణ పొందిన రోజు నుండి 7 దినములలో పాట పాడినటువంటి నెలసరి అద్దె 3 మాసములకు అడ్వాన్స్ రూపములో కార్యాలయములో అద్దె చెల్లించి రశీదు పొందగలరు. 5) గెలుపొందిన వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము యందు షాపు కేటాయింపు పత్రం పొందిన తేది నుండి 30 రోజులలో లీజ్ డిడ్ అగ్రిమెంట్ చేయించి ఇవ్వవలెను. 6). కేటాయింపు పత్రం పొందిన 7 రోజులలో లిజ్ డిడ్ రిజిస్ట్రార్‌కు సంబంధించిన వేలంలో నిర్ణయించబడిన నెలసరి అద్దె ప్రకారం 3 సంవత్సరముల అద్దె విలువపై 1% రుసుమును స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రార్ నిమిత్తం పురపాలక సంఘ కార్యాలయంలో విధిగా చెల్లించవలెను. 7) వేలములో నిర్ధారించబడిన నెలసరి అద్దెను ప్రతి నెల విధిగా 10వ తారీఖులోపు చెల్లించవలెను. నిర్ణీత గడువు 30 రోజులలోపు అద్దె చెల్లించనియెడల లీజ్ రద్దు చేయబడును. 8) వేలము సంతృప్తికరముగా లేని యెడల మరియు ఏ ఇతర కారణముల చేతనైన రద్దు పరచి తిరిగి వేలము వేయుటకు మరియు వేలము వాయిదా వేయుటకు కమిషనర్ గారికి అధికారము కలదు. 9). బహిరంగ వేలములో ఎక్కువ మొత్తం పాట పాడిన వారికి వేలము పాట హక్కు వర్తింప చేయబడును. 10). వేలము షాపు పొందిన వారు ఎట్టి పరిస్థితులలో కూడా ఇతరులకు సబ్ లీజ్/కిరాయికి ఇవ్వకూడదు. 11) అగ్రిమెంట్‌లోని నిబంధనలు అతిక్రమించిన ఎడల ఏవిధమైన ముందస్తు నోటీస్ లేకుండా లీజ్‌ను రద్దుపరిచి తిరిగి వేలము వేయు అధికారము కమిషనర్ గారికి ఉండును. 12) దుకాణముల నెలసరి విద్యుత్ ఛార్జీలు ప్రతినెల చెల్లించవలెను. 13) వేలములో పాల్గొనదలచినవారు పురపాలక సంఘ కార్యాలయములో దరఖాస్తు ఫారములు పొందగలరు. 14) ఇతర వివరములు కార్యాలయ పని దినములలో తెలియజేయబడును.

సం/-. కమిషనర్, పురపాలక సంఘం దుబ్బాక.

DIPR.NO. 267-PP/CL/ADVT/1/2025-26 తేది: 10.04.2025

వార్త

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటె రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేమా?


ఊ దురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లారుస్తున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్నిప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించే ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా ఇవేమీ తమకు పట్టనట్లు తమను ఏమీ చేయలేవన్నట్లుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. వాస్తవంగా ఈ విద్యాసంవత్సరం ఇంకా పూర్తికాలేదు. కొన్ని తరగతులకు పరీక్షలు కూడా జరుగుతున్నాయి. ఎంసెట్ లాంటి కీలక పరీక్షలు కూడా ఇంకా నిర్వహించలేదు. నూతన విద్యా సంవత్సరం ఆరంభంకావడానికి మరో రెండు నెలలవరకు సమయం ఉంది. కానీ కొన్ని యాజమాన్యాలు ఇప్పటి నుంచే కౌంటర్లు ఓపెన్ చేశాయి. గత యేడాదికన్నా ఫీజులు పెంచేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచే ఆరంభమవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి వారి ఆర్థిక స్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ ఫీజుల భారం భరించలేని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన గళం విప్పుతున్నారు. మరికొందరు ఏకంగా ప్రభుత్వాధికారులకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. ఈ తతంగమంతా ఏదో రహస్యంగా జరగడం లేదు. బాహాటంగానే జరుగుతున్నదీ ఈ వ్యాపారం. కానీ పాలకులు ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. అయితే శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ,నిబంధనలు కానీఅలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాలమోత పెరిగిపోయింది. అందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. మొత్తంమీద బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ఫీజుల భారం మోయలేనంతగా పెరిగిపోతున్నది. వాస్తవంగా ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే కానీ ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యా సంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాటి పాలకులకులేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు.కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్నియాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్,ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులుకూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇలాంటివి అన్ని ఒకఎత్తైతే అసలు ఏ అనుమతులులేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్యతక్కువేమీ కాదు.వాటిలో చదివే విద్యార్థుల భవిష్యతు అగమ్యగోచరంగా ఉంటుంది. మధ్యలో ఆ పాఠశాలలను మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరాదు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహాటంగా పెద్దపెద్ద బోర్డులు పెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమపాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా, గుర్తింపులేకుండా నడుస్తున్న పాఠశాలల్లో చేర్చవద్దని ఏదో నామమాత్రం పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.ఇక ఉన్నతవిద్య పరిస్థితి కూడా ఇందుకుభిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు ఎనిమిది నుంచి పదిలక్షలరూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంజినీరింగ్ విద్య పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ప్రధానంగా అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారింది. ఇప్పటికే భారత్‌లో లక్షలాదిమంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడుతున్నాయి. మరొకపక్క కొత్తవి కూడా పుట్టుకొస్తున్నాయి. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయలకుపైగా ధరపలుకుతున్నది. ఇక మెడికల్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్ కొన్ని సబ్జెక్టులకు నాలుగు నుంచి ఐదుకోట్ల రూపాయలకుపైగా ఎగబాకింది. ఈవిద్యావ్యాపారం గూర్చిపాల కులకు తెలియందేమీలేదు. అంతా బహిరంగమే. చదివిన వారిని చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటిదారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలను రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

# యూనివర్సిటీల అభివృద్ధికి నిధుల కొరత

**ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చినరీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి.కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇదికూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి.రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి.అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్‌అంద జేయడమే కాకుండా నూతన పరిశోధనలు,నూతన ఆవిష్క రణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది.**



డాక్టర్ మోటె చిరంజీవి

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది యువత. అలాంటి యువత ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా ఉన్నత భావాలు కలిగినటువంటి వ్యక్తులుగా తీర్చిదిద్దేది విశ్వవిద్యాలయాలలోనే. ఒకప్పుడు విశ్వవిద్యాలయాలు అంటే భారతదేశంలోనలంద, తక్షశిల గుర్తుకొచ్చేవి. ప్రపంచంలోనే అంత పేరు ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు అవి. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయి. దానికి ప్రధాన కారణం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే. సరస్వతీ మాత కొలువై ఉండేటువంటి యూనివర్సిటీలలో చదువుకోవడానికి సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. దానికి ప్రధానకారణం నిధుల కొరత.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరియైన నిధులను కేటాయించడం లేదనేది వాస్తవం. ప్రస్తుతం ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు విద్యార్థుల వారి భావజాలలకు, సంఘర్షణలకు, రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. ఎక్కడ చూసినా ఖాళీ తరగతి గదులు. అనేక సమస్యలతో సతమతమవుతున్నటువంటి వసతి గృహాలు. పరికరాలు లేని పరిశోధన కేంద్రాలు దర్శనమిస్తాయి.నిత్యం అనేక అల్లర్లతో అట్టుడుకుపోతున్నటువంటి విశ్వవిద్యాలయాలు కనిపిస్తాయి. రాష్ట్రంలోని దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి అందనంత దూరంలో ఉన్నాయి. బోధనలోను, పరిశోధనలోను ప్రత్యేకతను కలిగినటువంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పూర్వ వైభవాన్ని, ప్రతిష్టను రోజురోజుకు కోల్పోతున్నాయి. కేంద్రం ప్రకటించినటువంటి నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024ర్యాంకింగ్‌లో మన రాష్ట్రంనుండి ఏ ఒక్క విశ్వవిద్యాలయానికి కూడా మంచిర్యాంకు లేదు. మొదటి 100 ర్యాంకులలో తమిళనాడుకు చెందినవి 15 ఉండగా, కర్ణాటక నుండి 11,ఆంధ్రప్రదేశ్ నుండి 5, కేరళ నుండి 4 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం చోటు దక్కించుకున్నప్పటికిని ర్యాంకుల విషయంలో గతంలో కంటే కూడా ర్యాంక్ పడిపోయింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 36వ ర్యాంకు ఉండగా ప్రస్తుతం 43కి పడిపోయింది. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 2024లో ప్రకటించిన ర్యాంకులలో మొదటి ర్యాంకులో ఉండగా, న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉండగా, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 17వ స్థానంలో ఉంది. ర్యాంక్‌ల విషయంలో ఈ విధంగా ఉంటే విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో అరకొర నిధులతో నాణ్యమైనటువంటి విద్యా పరిశోధనలు సాధ్యం కావనేటువంటి విషయం ప్రస్ఫుటమైంది.ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో విశ్వవిద్యాలయాలకు మొండి చేయి చూపిస్తూ, వర్సిటీలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీ మినహా, రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు కలిపి 2024-2025 బడ్జెట్లో కనీసం రూ.1000 కోట్లు కూడా కేటాయించకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని,అభివృద్ధికి నోచుకోలేకపోతున్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు.వారు



కేటాయించినటువంటి బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లోపనిచేసేటువంటి ప్రొఫెసర్లు, ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవడం లేదనేటువంటి విమర్శలు ఉన్నాయి. విశ్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు,హాస్టల్ భవనాలు సరిపోనులేకపోవడం,ఉన్నవాటికి పదేపదే రిపేర్లు రావడం,వాటికి రిపేరు చేయించేందుకు, అభివృద్ధి పనులకు నిధులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి ఆశించినంత జరగడం లేదు.నిధులు లేని కారణంగా కొత్త కోర్సులు,కొత్త ప్రయోగశాలలు, కొత్త పరిశోధనలు ఆగిపోయాయి.గతంలో బడ్జెట్‌ను గనుక చూస్తే 2017-2018లో రూ.420 కోట్లు, 2018-2019లో రూ.210 కోట్లు, 2019-2020లో రూ.480.52 కోట్లు కేటాయించగా, 2020-2021 బడ్జెట్‌ను పరిశీలిస్తే రూ.536.36 కోట్లు కేటాయించగా నిర్వాహణకు ఇచ్చింది మాత్రం రూ.533.36 కోట్లు. 2023-2024లో రూ.835.94 కోట్లు ప్రతిపాదించి, రూ.784.64 కోట్లు కేటాయించగా, ఈఏడాది రూ.500 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో ఉస్మానియా, మహిళా విశ్వవిద్యాలయాలకు రూ.100 కోట్ల చొప్పున కేటాయించగా మిగిలిన రూ.300 కోట్ల ప్రతిపాదించారు. నిర్వహణ పద్దుకింద రూ.956.34 కోట్లను ప్రతిపాదించారు. ఇందులో ఉస్మానియాకు రూ.492కోట్లు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.134.94, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రూ.17.95కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ. 42.09 కోట్లు,తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.43.37 కోట్లు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి రూ.30.77 కోట్లు,శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.14.31 కోట్లు,పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.11.74కోట్లు, జేఎన్టీయూకు రూ.52.69 కోట్లు, జేఎన్ఏ ఫైన్ ఆర్ట్స్‌కు రూ.28.75 కోట్లు కేటాయించారు. ప్రతి విశ్వవిద్యాలయం అభివృద్ధికి సుమారు రూ.300కోట్లనుంచి రూ.600 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నప్పటికీ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అరకొరగా మాత్రమే నిధులను కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాల ప్రతిష్ట మసకబారుతుంది. ఈ విధంగా అరకోర నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయకపోవడం వల్ల విశ్వవిద్యాలయాలు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. తద్వారా ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో విశ్వవిద్యాలయాలకు ప్రకటించేటువంటి ర్యాంకుల్లో మన విశ్వవిద్యాలయాల ర్యాంకులు దిగజారిపోతున్నాయి. ఉదాహరణకు వందేళ్ల చరిత్ర కలిగి ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపులో వెనుకబడింది.నిధుల కొరత ఒక సమస్య అయితే విశ్వవిద్యాలయాలలో వివిధ దశల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలు సుమారు 5 వేలకు పైగానే ఉన్నాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక కాంట్రాక్టు, పార్ట్ టైంఫ్యాకల్టీతో బోధనను కొనసాగిస్తున్నారు. గతంలో మాదిరిగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు లేవు.ప్రస్తుతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడంతో అవికూడా తగ్గిపోయాయి. దీని ద్వారా కూడా విశ్వవిద్యాలయాలకు వచ్చేటువంటి ఆదాయానికి గండిపడింది. ఒకవైపు అణువైన ఫీజులు అంటూనే మరొకవైపు నచ్చినరీతిలో ఫీజుల విధానాన్ని రూపొందించుకునేటువంటి స్వేచ్ఛను ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఇవ్వడంతో అడ్మిషన్లు పెరిగాయి. కొత్త కోర్సులు, కొత్త ప్రయోజనాలు కూడా దీనికి ఒక ప్రధాన కారణం. కొంతమంది విద్యార్థులు విదేశీ విద్యపై మక్కువ చూపడంతో కూడా స్వదేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తగ్గడానికి ఇదికూడా ఒక కారణం. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులను కేటాయించాలి.రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి. వీటితోపాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయాలి.అధ్యాపకులకు సైతం కొత్త కోర్సులు, కొత్త టెక్నాలజీకి సంబంధించినటువంటి అవగాహనను కల్పించాలి. విద్యార్థులకు తగినంత ఫెలోషిప్‌అంద జేయడమే కాకుండా నూతన పరిశోధనలు,నూతన ఆవిష్క రణలు కూడా జరుగుతాయి. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పెంచినట్లయితే విద్యార్థులు వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరగలుగుతారు. అప్పుడే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదిశగా తగిన నిధులు సౌకర్యాలు పరిశోధన అవకాశాలు అందజేయడంతో పాటు,ప్రైవేటు విశ్వవిద్యాలయాల పైన నియంత్రణకు కఠినమైనటువంటి నిబంధనలు అమలు చేయాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలు మెరుగుపడతాయి. ●

# పెంపుడు జంతువుల సంరక్షణకు పెద్దపీట వేయాలి

ఎస్. కిష్టయ్య

ప్రతి ఏప్రిల్ 11న జరుపుకునే జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవం మానవ సమాజానికి మూగ జీవుల పట్ల ఉన్న మానవతా విలువలను గుర్తు చేసే రోజు. పెంపుడు జంతువులు మన జీవితాల్లో కేవలం వినోదానికి పరిమితమైన ప్రాణులు కాదు. అవి మన జీవిత భాగస్వాములు. కానీ ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సమాజంలో, ఇంకా అనేక జంతువులు నిర్లక్ష్యానికి, హింసకు గురవుతుండటం నిజంగా విచారకరం. ఈ దినోత్సవం 2006లో అమెరికాలోని జంతు హక్కుల ఉద్యమకారిణి కోలీన్ పైజ్ ద్వారా ప్రారంభించబడింది. ఇప్పుడది భారత దేశంలో కూడా చైతన్యాన్ని కలిగిస్తూ ఉంది. లక్ష్యం ఒక్కటే పెంపుడు జంతువుల పట్ల ప్రేమను వేడుక చేసుకోవడమే కాక, వాటి సంక్షేమాన్ని, హక్కులను గుర్తించి, సంరక్షణకు పెద్ద పీట వేయడం. పెంపుడు జంతువులు మనకు ఒత్తిడిని తగ్గించే సహచరులు, మనసుకు ఓదార్పు ఇచ్చే స్నేహితులు. అవి మాట్లాడలేవు గానీ మన హృదయానికి అత్యంత దగ్గరగా ఉంటాయి. ఇవి మనకు నిజమైన, స్వార్థ రహిత ప్రేమను అందిస్తాయి. అలాంటి జీవుల పట్ల మన ప్రేమను వ్యక్తపరచేందుకు, వాటికి మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ రోజు ఒక గొప్ప అవకాశంగా మారుతోంది. నగరాల్లో పెంపుడు జంతువుల పెంపకం ఒక ఫ్యాషన్‌గా మారుతోంది. కానీ పలు సందర్భాల్లో, బాధ్యతలేమి వల్ల, జంతువులను వీధుల్లో వదిలేయడం, గాలికొదిలేయడం వంటిఘటనలు పెరుగుతున్నాయి. వీధుల్లో తిరిగే అనేక మూగ జీవులు ఆకలితో, వ్యాధు



లతో బాధపడుతూ, ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇది మన సమాజానికి కంటిపాపగా నిలవాల్సిన సత్యం. పెంపుడు జంతువుల దినోత్సవం అంటే వాటికి ట్రీట్ ఇవ్వడం, ఫోటోలు తీసి షేర్‌చేయడం మాత్రమేకాదు. వాటి ఆరోగ్యం, భద్రత, మానసిక శాంతిని కాపాడడం కూడా మన బాధ్యత. ప్రతి యజమాని ఈ విషయాలను అర్థం చేసుకొని, జంతువుల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పిల్లల్లో చిన్ననాటి నుంచే జంతువుల పట్ల దయాదాక్షిణ్యాలు కల్పించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. కుటుంబాల స్థాయిలో జంతు సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించాలి. ప్రభుత్వాలు ఈ దినాన్ని పురస్కరించుకొని అనాథ జంతువుల ఆశ్రయకేంద్రాలకు నిధులు, పశు వైద్యం కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలి. పెంపుడు జంతువుల కొనుగోలుకన్నా, ఆశ్రయ కేంద్రాల్లోఉన్న జంతువులను దత్తత తీసుకోవడంద్వారా ఒక జీవితం కాపాడవచ్చు.కాలానుగుణంగా జంతువులకు వైద్య పరీక్షలు, టీకాలు, చికిత్సలు అందించాలి. పెంపుడు జంతువుల బాధ్యతలపై వర్క్‌షాపులు, అవగాహన కార్యక్రమాలు జరపాలి. జంతు హింసకు పాల్పడిన వారికి శిక్షలు తప్పనిసరిగా ఉండాలి. జాతీయ పెంపుడు జంతువుల దినోత్సవం మన ప్రేమను వ్యక్తపరచే ఒకరోజు మాత్రమే కాదు. మన బాధ్యతలను గుర్తుచేసే పిలుపు కూడా. మూగ జీవుల పట్ల మన ప్రేమ నిజంగా పరిపూర్ణం కావాలంటే, దానికి బాధ్యత అనే పునాదిని కలిపిచూడాలి. ఒక మూగ జీవికి మనం చూపే శ్రద్ధ, ప్రేమ,సంరక్షణ – ఇవే నిజమైన మానవత్వానికి నిదర్శనం. ఈ దినోత్సవం ద్వారా ఒక్కొక్కరికీ మానవతా స్పర్శగల హృదయం కల గాలి.ప్రేమతో పాటు బాధ్యతను చాటే ఉదాత్త జీవన దృక్కోణం కలగాలి. ●

# ఇంకుడు గుంతలతో నీటి సమస్యలకు చెక్


కోట దామోదర్

నీరు లేకుండా ఏ జీవి కూడా బ్రతకజాలదు. మనం నీటిని పొదుపుగా ఉపయోగిస్తే, ప్రతి నీటి చుక్క మన భవిష్యత్తు తరాలను కాపాడుతుంది. మనం నీటిని వృథా చేస్తే, మన భవిష్యత్తు తరాలు అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. పెరిగిపోతున్న నీటి ఎద్దడికి నిదర్శనం గత సంవత్సరం బెంగళూరులో జరిగిన తీవ్ర నీటి కొరత పరిస్థితులు. జనాభాకు తగినట్టు నీటి సరఫరా కొన్నేళ్ల క్రితం వరకు ప్రధాన నగరాల్లో నీటి కొరత అంత తీవ్రంగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అత్యధికంగా భూగర్భజలాల వినియోగం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ కారణంగా యథేచ్ఛగా అటవీ నిర్మూలన వంటి అంశాలతో నీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. పర్యావరణ అసమతుల్యత కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం, వర్షపు నీటిసంరక్షణ మెరుగైన సరస్సునిర్వహణ లేకపోవడంవల్ల నీటి సమస్య గణనీయంగా పెరిగింది. నీటి సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై సుజల దీప్తికి బాటలు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యం నుంచే నీటి పొదుపు జీవన శైలిలో ఒక భాగంగా మార్చాల్సి ఉంది. బెంగళూరు నీటి సంక్షోభాన్ని గట్టెక్కించేందుకు 'రెయిన్ రీచ్' కార్యక్రమం ద్వారా పర్యావరణవేత్త చేపట్టిన చొరవ ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది. చాలా నగరాలలో ఏటా కురిసే వర్షపాతంలో దాదాపు 90 శాతం వృథా అవుతుంది. నగరాలలో సరస్సులు కనుమరుగవడం, వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా రోడ్లనిర్మాణం చేపట్టడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. నగరాలలో కురిసే వర్షపునీరు డ్రైనేజీ గుండా నేరుగా నదుల్లోకి చేరడం వల్ల భూగర్భజలాల పునరుద్ధరణకు అవకాశం లేదు. నీటిని సంరక్షించడానికి మన జీవన శైలిలో మార్పులు అవసరమని భావించి, పిల్లలలో సరైన అవగాహన కల్పిస్తే తద్వారా నీటిని ఆదాచేయడం చిన్నప్పటి నుండే అలవాటుగా మారుతుందని పర్యావరణ వేత్త పాఠశాల విద్యార్థులకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి 'రెయిన్ రీచ్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెంగళూరు నీటి సంక్షోభం ప్రతి ఒక్కరికి ఒక గుణపాఠం వంటిది. నీటి సమస్యను అధిగమించడానికి పొదుపు మంత్రాన్ని జపించాల్సిందేనని రెయిన్ రీచ్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పాఠశాలల్లో వర్షపు నీటిని సురక్షితమైన తాగునీటిగా మార్చడానికి వడపోత వ్యవస్థతోకూడిన వర్షపు నీటి సేకరణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది కాకుండా, వర్షపాతాన్ని డేటాలాగ్‌ను ఎలా కొలవాలో పిల్లలకు శిక్షణ ఇవ్వడం, వర్షపు నీరు శుద్ధి చేసే ప్రక్రియను అర్థం చేసుకోవడానికి పిల్లలకు సహాయపడే 'రెయిన్ గేజ్' వాతావరణ స్టేషన్‌ను ఏర్పాటు చేసి తద్వారా పిల్లలకుపూర్తి



అవగాహన ఏర్పడేలా అనుభవం కలిగిన నిపుణులతో వారికి శిక్షణ ఇస్తారు. ప్రతి నెలా పిల్లలకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ, నీటి దుర్వినియోగంతో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అర్థమయ్యేలా, వ్యవస్థలను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో నేర్పిస్తారు. ఈ కార్యక్రమం ఫలితంగా బెంగళూరులోని 40 పాఠశాలలు ఇప్పటివరకు 34 మిలియన్ లీటర్ల నీటిని ఆదా చేయడం గర్వించదగిన విషయమే. విద్యార్థుల ఈ కృషిని స్ఫూర్తిగా తీసుకుని దీనిని ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే నీటికి ఢోకా ఉండదు. రెయిన్ రీచ్ సిస్టమ్ మాత్రమే కాదు, మిలియన్ వెల్స్ ఫర్ అనే సంస్థ కూడా బెంగళూరులో నీటిసంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో కీలకమైన చొరవను చేపట్టింది. బెంగళూరు నీటి సరఫరా మురుగు నీటి పారుదల బోర్డుకు మద్దతుగా ఉన్న ఈ ప్రాజెక్ట్, సాంప్రదాయ బావి మైనింగ్ పద్ధతులను ఉపయోగించి నగరం అంతటా పది లక్షల లోతు బావులు నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. బావి నిర్మాణం పురాతన పద్ధతులను ఉపయోగించడం ద్వారా, భూగర్భజల వనరులను సమర్థవంతంగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తుంది, 2025 నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిన మిలియన్ వెల్స్ ఫర్ బెంగళూరు ప్రాజెక్ట్ బెంగళూరుకు నీటి భద్రతను నిర్ధారించే దిశగా ప్రయత్నిస్తోంది. బెంగళూరు మాదిరిగానే హైదరాబాద్ లో కూడా నీటిసంక్షోభం ఏర్పడే అవకాశం లేకపోలేదు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడానికి ఎన్నో కారణాలున్నప్పటికీ, అధిక నీటి వినియోగంతో పాటు వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసులు విఫలం కావడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. అయితే వర్షం నీటిని భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసుల అలసత్వం ఒక కారణమైతే, ఈ అంశంపై ప్రభుత్వం తగిన ఆసక్తిని చూపకపోవడం మరో కారణం. ప్రతిచోటా సిసి రోడ్ల నిర్మాణం కారణంగా నగరంలో ఏటా కురిసే వర్షంనీరు భూమిలోకి ఇంకే అవకాశం చాలాతక్కువ. వర్షం నీరు భూమిలోకి ఇంకాలంటే అందుకు ఇంకుడుగుంత ద్వారానే సాధ్యం అని గ్రహించి మొదటిసారిగా ఇంకుడు గుంతల ఆలోచన ద్వారా జలయజ్ఞానికి శ్రీకారం చుట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపచేసిన వ్యక్తి బాకారం వద్ద గల పద్మశాలి కాలనీ వాస్తవ్యులు రాజాపేట ఆంజనేయులు. తొలి ప్రయత్నంలోనే ఆంజనేయులు శ్రమ ఫలించి భూగర్భ జల మట్టం పెరగడంతో కాలనీలోని మిగతా వారు కూడా ఆయన సారథ్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని ఉపశమనం పొందారు. భూగర్భ జలాలు పెరగడానికి, నీటి ఎద్దడి నివారణకు ఇంకుడుగుంత తప్పనిసరని నిరూపించారు.తమిళనాడు రాష్ట్రానికి చెందిన మాజీ అధికారిణి శాంతా శీలా నాయర్ వ్యూహాత్మక ప్రణాళిక, విధాన రూపకల్పన నైపుణ్యం వల్ల చెన్నై తీవ్ర నీటిసంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు దోహదపడింది.నాయర్ సూచనమేరకు చెన్నైలోని ప్రజలందరూ ఇంటి అవసరాల కోసం ప్రత్యేక ట్యాంకులుపైపులను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటి సంరక్షణకు పూర్తి మద్దతు ఇచ్చారు. ఈ చొరవ నీటి సంక్షోభాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నగరంలో స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులకు ఒక ఉదాహరణగా నిలిచింది. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న సాంకేతికత

ఏప్రిల్ 6 శ్రీరామనవమి శుభదినాన భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన రామేశ్వరంసముద్రం మీద నిర్మించిన పాంబన్ నిలువు లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఓ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెప్పవచ్చు. గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయంలోని శివలింగం గాలిలో తేలి ఉంటుందట. మన దేశంలో ఇటువంటి అపురూపమయిన శిల్పాలు, కళాఖండాలు పురాతన కాలం నుండి దేశం నలుమూలలా కానవస్తాయి. అధర్వణ వేదంలో పేర్కొన్న అస్త్రశస్త్రాలు ఈనాడు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా లేవనేది నిర్వివాదాంశం.ఆనాడే మనసాంకేతిక నిపుణతను తేటతెల్లం చేసాయి. హైద్రాబాద్‌లోని చార్మినార్, కొవ్వూరు రాజమండ్రి రైల్వే స్టేషన్ల మధ్య గోదావరి నది మీద 1897 లో బ్రిటిష్ వారు నిర్మించిన హావలాక్ బ్రిడ్జి కూడాఆనాటి సాంకేతికకు నైపుణ్యానికి చిహ్నాలు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పౌర సేవ ప్రతి పౌరుడి బాధ్యత

పౌర సేవ అనేది ఒక సమాజంలోని వ్యక్తులు పాటించాల్సిన నైతిక సామాజిక బాధ్యతల సమాహారం. ఇది వ్యక్తిగత స్థాయిలో మాత్రమేకాకుండా,సమాజం మొత్తం సుభిక్షంగా, శుభ్రంగా,శాంతియుతంగా ఉండేలా చేసే అత్యవసరమైన ప్రవర్తన. కానీ,దురదృష్టవశాత్తు, మన దేశంలో పౌరసేవ పెద్దగా ప్రోత్సహించబడలేదు.ఫలితంగా, వీధుల్లో చెత్తవేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ప్రజాఆస్తులను ధ్వంసం చేయడం, ఇతరులను గౌరవించకుండా ప్రవర్తించడం వంటి సమస్యలు విస్తృతంగా కనిపిస్తాయి.మార్పుకు ప్రయత్నించాలి.

-సింగు.లక్ష్మీనారాయణ, కరీంనగర్

## ట్రాఫిక్‌కు అంతరాయం

గ్రామాలలో రోడ్లు ఇరుకుగా ఉంటున్నాయి. ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ ఇంటి యజమానులు రోడ్లపై నెలల కొద్ది ఉంచడం వలన స్కూటర్లు, ఆటోలు, జీపులు,కార్లు, ట్రాక్టర్లు రావడానికి పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటున్నాయి. ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన మెటీరియల్ రోడ్లపై ఉంచడం వలన ప్రయాణికులకు వాహనదారులకు గత సంవత్సర కాలం నుండి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి.

- రాపాక రవీందర్, జనగాం

## ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమికాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పని నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా,మానసికంగా దృఢంగాఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకువెంటనే స్వస్తిపలకాలి. భక్తి,భుక్తి మితంగా ఉండాలి. అప్పుడు వృత్తిలో కూడా ఎదగడానికి ఆస్కారం ఎంతో ఉంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## పెన్షన్ ఫండ్ చెల్లించాలి

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని అధికారులకు కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్ ద్వారా దాదాపు ఐదులక్షల మందికి పింఛన్ చెల్లిస్తున్నారు. అధికారులు, కార్మికుల వద్ద బేసిక్ నుంచి ఏడు శాతం వసూలు చేసి యాజమాన్యాలు ఏడుశాతం కలిపి పెన్షన్‌ఫండ్‌కు జమచేస్తున్నారు. పదవి విరమణ తర్వాత వారి బేసిక్, మారేడు కరువు భత్యంపై ఇరవై శాతం పెన్షన్ చెల్లిస్తున్నారు.నవంబర్ 2024సంవత్సరంవరకు రూ.3389.53 కోట్లు పెన్షన్ ఫండ్‌కు వచ్చాయి. కానీ పెన్షన్ చెల్లింపులు 3705.76 కోట్లు చెల్లింపులు జరిగాయి. పెన్షన్ ఫండ్‌కు వచ్చిన మొత్తంకంటే 316.23కోట్లు తక్కువ జమ కావడంతో చెల్లింపులమధ్య ఆంతర్యం పెరుగుతుంది.2021సంవత్సరం నుంచి కోల్ ఇండియా,సింగరేణి సంస్థలు టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ.10 పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తున్నారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## శ్రీలంక, భారత్ మధ్య సంబంధాలు

శ్రీలంక, భారత్‌మధ్య సంబంధాలు చరిత్రకమైనవి. సాంస్కృతికమైనవి. అది రామసేతు నుండి మొదలుపెట్టి శ్రీలంక తమిళుల వరకు ఉన్నవి. అయితే ఇక్కడ ప్రస్తావించాల్సింది శ్రీలంక తమిళుల గురించి వారు అక్కడ మైనారిటీలుగా బ్రతుకుతున్న వారే భారత్, శ్రీలంక మధ్య వారధులుగా ఉన్నారన్న విషయం మరిచిపోకూడదు. ఇకపోతే భారత్ శ్రీలంక మధ్య కచతీవు ద్వీపాలును ఒక స్నేహ బంధంగా మార్చి దాన్ని ఉభయ కుశలోపరిగా ఫిషింగ్‌హబ్‌గా ఎందుకు మార్చకూడదని ఆలోచించాలి.

- భారత అవినాష్, జనగామ

మీ విని | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డేవిడ్ హెడ్లీని ఎందుకు అప్పగించలేదు?



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారత అభ్యర్థన నేపథ్యంలో ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవ్వూర్ రాణాను అమెరికా అప్పగించింది. ఈ నేపథ్యంలో మరో కీలక సూత్రధారి డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకొస్తారనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే అతడిని భారత్‌కు తీసుకురావడం సాధ్యం కాదని తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబయి దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరించినట్లు చెబుతున్నారు. అయితే ఇప్పుడు రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్ప గించింది. కానీ హెడ్లీని అప్పగించేందుకు అమెరికా సుముఖంగా లేదని తెలుస్తోంది. అందుకు కొన్ని చట్ట, దౌత్య, వ్యూహాత్మక కారణాలు న్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి. తనను భారత్, పాక్, డెన్మార్క్‌కు అప్పగించ వద్దని 2010లో యుఎస్ అధికారులతో హెడ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపాయి. ఇది చట్టపరమైన ఒప్పందమని, రాణా వంటి కుట్రదా రులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు బదు లుగా అతడికి మరణ శిక్ష తప్పిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ముంబయి దాడుల్లో ప్రమేయం, లష్కరే తొయిబా, పాకిస్థాన్ ఐఎస్ఐ సంబంధాల గురించి అతడు అంగీకరించిన నేపథ్యంలో అమెరికా దర్యాప్తుసంస్థలకు కీలకంగా మారాడు. ఇప్పుడు అతడిని అప్పగించడం వల్ల నిఘా కార్యాకలాపాలు, ప్రస్తుతం విచారణకు ఆటంకం ఏర్పడుతుందని అమెరికా భావిస్తున్నట్లు చెప్పాయి. యుఎస్ ఏజెన్సీలైన ఎఫ్‌బిఐ వంటి వాటితో అతడికి సంబంధాలు ఉన్నాయి. అతడు గతంలో వాటికి ఇన్‌ఫార్మర్‌గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబయి దాడి గురించి ముందుగానే యుఎస్ నిఘా సంస్థ దృష్టికి వచ్చిందని, అయితే దానిని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీకైన పత్రాలను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడిని అప్పగించడం వల్ల నిఘా సమాచాన్ని సేకరించే విధానాలు, ఉగ్రవాది-ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బయటపడవచ్చని పేర్కొన్నాయి. ముందస్తు ఒప్పందం ప్రకారం అతడికి మరణశిక్ష విధించకూడదు. అయితే అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠినవైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని నిఘా వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది. రాణా ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచమయ్యాడు. ముంబయి ఉగ్రదాడికిముందు రాణాతో పాకిస్థాన్- అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్ఐఎ తెలిపినట్లు ఇటీవల ఓ మీడియా కథనం వెల్లడించింది.

26/11 దాడికి ముందు ఎనిమిదిసార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబరు 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించా డని..అప్పుడు 32 సార్లు రాణాతో మాడ్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహరించాడో ఎన్ఐఎ పత్రాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని పేర్కొంది.



## రెచ్చగొడితే మేము భయపడం..

### చైనా విదేశాంగ ప్రతినిధి

**బీజింగ్, ఏప్రిల్ 10:** చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ టారిఫ్‌లపై ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ తీవ్రంగా స్పందించారు. తాము చైనీయులమని.. కవ్వింపు చర్యలకు భయపడమని పేర్కొంటూ ఒక పాత విడియోను ఆమె పంచుకున్నారు.

డ్రాగన్ దిగుమతులపై 125 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నింగ్ ఎక్స్ వేదికగా ఒక పోస్టుచేశారు. 'మేము చైనీయులం. కవ్వింపు చర్యలకు భయపడం. టారిఫ్ విషయంలో వెనక్కి తగ్గం' అని పేర్కొన్నారు. దీనికి ఆమె 1953 నాటి విడియోను పంచుకున్నారు. నాడు యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ నాయకుడు మావో జెడాంగ్ ప్రసంగించిన విడియోఅది. అందులో 'ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో మేము నిర్ణయించలేం.. అది వాళ్ల ఇష్టం. ఇది ఎంతకాలం సాగినా మేము వెనక్కి తగ్గం. పూర్తిగా విజయం సాధించే వరకు పోరాడతాం' అని జెడాంగ్ పేర్కొన్నారు.

అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. డ్రాగన్ దిగుమతులుపై ఉన్న 20 శాతం సుంకాలకు అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. బీజింగ్ చర్యపై ట్రంప్ భగ్గుమన్నారు. చైనాకు డెడ్‌లైన్ పెట్టి.. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, లేదంటే 104 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ బెదరింపుల నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం విధిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చైనాపై మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పలు దేశాలపై విధించిన సుంకాలపై ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. 90 రోజులపాటు ఆయా టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అయితే, వాటిపై 10 శాతం సుంకాలు అమలులో ఉంటాయన్నారు.



## రూ.3880 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన

**వారణాసి, ఏప్రిల్ 10:** ప్రధానిమోడీ తన సొంత నియోజకవర్గం వారణాసిని సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగిస్తారు. రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్‌రాజ్‌శర్మ వివరాలప్రకారం 130 తాగునీటిప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథా టలయాలు. పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. ప్రధాని పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్; రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభిస్తారు. శాస్త్రి ఘాట్, సమ్మేఘాట్‌లను కూడామోడీ ప్రారంభిస్తారు. వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ చేపట్టిన వివిధప్రాజెక్టులను కూడా ప్రధానిమోడీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధానిమోడీ వారణాసి లాల్ బహదూర్‌శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. 4వేల మందికిపైగా పోలీసులను మొహరించారు. మోడీ రాక సందర్భంగా జరిగే బహిరంగసభలో 50వేలమందికిపైగాప్రజలు పాల్గొంటారని అంచనా.

# సుంకాలపై 90 రోజులు బ్రేక్



## ట్రంప్ నిర్ణయానికి కారణం ఏమిటి?

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలను వణికించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. చైనా మినహా అనేక దేశాలపై టారిఫ్‌ల అమలుకు 90 రోజుల విరామం ప్రకటించారు. సుంకాలపై ముందునుంచీ 'తగ్గేదేలే' అంటూ దూసుకెళ్లిన ట్రంప్.. ఇప్పుడు ఉన్నంటుండి వాటికి ఎందుకు నిలిపివేశారన్నది చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం 'బాండ్ మార్కెటే' అంటున్నారు విశ్లేషకులు..!

ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై భారీ స్థాయిలో ప్రతీకార సుంకాలతో ట్రంప్ విరుచుకుపడ్డారు. దీంతో ప్రపంచ మార్కెట్లన్నీ భారీ ఒడుదొడుకులను చవి చూశాయి. అయితే, ఈ టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యద్ధ భయాలు నెలకొడంతో పాటు అంతర్జాతీయ మాంద్యం రావొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. ఇదే విషయాన్ని తోటి రిపబ్లికన్ నేతలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ పదేపదే హెచ్చరించారు కూడా..! అయినా అధ్యక్షుడు టారిఫ్‌లను సమర్థించుకున్నారు. ఈ విషయంలో తన నిర్ణయం ఎప్పటికీ మారదు అని గట్టిగా చెప్పారు. ఆయనకు సర్దిచెప్పేందుకు చేసిన ప్రయత్నాలు కూడా విలఫలమయ్యాయి. అయితే, చివరి నిమిషంలో అనూహ్యంగా సుంకాలపై విరామం ప్రకటించడం గమనార్హం.

**ఆ ఒక్క కారణం వల్లేనా..?**

ట్రంప్ నిర్ణయం వెనక 'బాండ్ మార్కెట్' ఒక్కటే కారణమని తెలుస్తోంది. ఈ మార్కెట్‌లో నెలకొన్న పరిణామాలతో యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో మొదలైన ఆందోళనలవల్లే అధ్యక్షుడు వెనక్కి తగ్గినట్లు కథనాలు వస్తు న్నాయి. అటు ట్రెజరీమార్కెట్‌లో వేగంగా జరుగు తున్న అమ్మకాల గురించి వైట్‌హౌస్ ఆర్థిక సలహాదారులు కూడా అధ్యక్షుడికి వివరించారట..! ఇదిలా ఉండగా టారిఫ్ విరామం ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ బాండ్ మార్కెట్ గురించి ప్రస్తావించడం గమనార్హం. 'బాండ్ మార్కెట్ చాలా గమ్మత్తయినది. ప్రస్తుతం చాలా అద్భుతంగా ఉంది. దీని భవిష్యతు గురించి ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అర్థమైంది. కొంతమంది కోపంగానూ ఉన్నారు' అని ట్రంప్ అన్నారు.

**ఏమిటీ బాండ్ మార్కెట్..**

కచ్చితమైన రాబడితోపాటు దీర్ఘకాలంలో నష్ట భయం తక్కువగా ఉండే పెట్టుబడి సాధనం బాండ్లు. వీటిని జారీ చేసే సంస్థలు మదుపర్ల దగ్గరి నుంచి నిధులు సమీకరించి ఒక నిర్దిష్టం కాలంలో ముందుగా నిర్ణయించిన వడ్డీరేటు ప్రకారం తిరిగి పెట్టుబడిని చెల్లిస్తాయి. బాండ్లు, స్టాక్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం ఏంటంటే.. కంపెనీలో స్టాక్‌హోల్డర్లకు ఈక్విటీ వాటి ఉంటుంది. అదే బాండు హోల్డర్లకు కంపెనీలో క్రెడిటార్ వాటా దక్కుతుంది. చాలా దేశాల్లో ప్రభుత్వంతోపాటు పలు కార్పొరేట్ కంపెనీలు కూడా ఈ బాండ్లను జారీ చేస్తుంటాయి.

## విమానం లాండ్ అయిన వెంటనే గుండెపోటుతో పైలట్ మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** విమానయాన సంస్థ ఎయిరిండియాలో పనిచేస్తున్న 28 ఏళ్ల పైలట్ గుండెపోటుతో మృతిచెందాడు. విమానం ల్యాండ్‌చేసిన తర్వాత అస్వస్థతకుగురై ప్రాణాలు కోల్పోయారు. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ ఆర్మాన్ బుధవారం శ్రీనగర్‌నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేసారు. ఆ తర్వాత డిస్పాచ్ ఆఫీసుకువెళ్లిన ఆయన అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. తక్షణమే స్పందించిన తోటి సిబ్బంది ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. కానీ దారిలోనే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అంతకుముందు విమానంలో కూడా వాంతులు చేసుకున్నారని సిబ్బంది తెలిపారు. విమానం ల్యాండ్ అయిన తర్వాత డిస్పాచ్ ఆఫీస్‌కు వెళ్లేముందు కాస్త నీరసంగా కనిపించారని ఆవెంటనే గుండెపోటుకు గురయ్యారని చెప్పారు. తమ కళ్లముందే సహోద్యోగికి ఇలా జరగడంతో వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయనకు ఇటీవలే వివాహం జరిగింది. ఘటనపై ఎయిరిండియా తీవ్ర విచారం వ్యక్తంచేసింది. అర్మాన్ ఆకస్మిక మృతికి తీవ్రంగా చింతిస్తున్నాం. ఆయన కుటుంబం గురించే మా ఆలోచన అంతా. ఈ క్లిష్టసమయంలో ఆకుటుంబానికి మా సహాయ సహకారాలు అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ గోప్యత పాటించాలని ఊహాగానాలు చేయొద్దని కోరుతున్నాం అని సంస్థ ప్రతినిధి అభ్యర్థించారు. ఈ ఘటన నేపథ్యంలో పైలట్ల పని గంటల గురించి మరో సారి చర్చ మొదలయింది.

## కాపురంలో చిచ్చురేపిన నీటి ఎద్దడి

### మధ్యప్రదేశ్‌లో ఘటన

**భోపాల్, ఏప్రిల్ 9:** గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి ఓ కుటుంబంలో చిచ్చురేపింది. మంచినీళ్లు లేని ఊళ్లో తాను ఉండలేనంటూ ఓ ఇల్లాలు తన భర్తను వదిలి పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. మధ్యప్రదేశ్‌లోని దేవ్రి గ్రామంలో జరిగిన అ ఘటన మంగళవారం వెలుగు చూసింది. దేవ్రి గ్రామంలో నివసించే జితేంద్ర సోని రోజువారీ కూలీ చేసుకుని బతికే కార్మికుడు. జిల్లా ప్రధాన కార్యాలయానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవ్రి గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రస్థాయిలో ఉంది. గ్రామంలో ఉన్న ఒకే ఒక్క బోరుబావి వద్ద బిందెడు నీళ్ల కోసం గ్రామస్థులు రోజంతా బారులు తీరి ఉండాల్సిందే. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును ప్రభుత్వం నిర్మించినా దానికి నీటి సరఫరా ఏర్పాట్లు లేవు.

గ్రామంలో నల్లా కనెక్షన్లు అసలే లేవు. నీటి సమస్యను భరించలేక తన భార్య పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయిందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని చెప్పినా భవిష్యత్తు లేని గ్రామంలో తన పిల్లలు ఏం బాగుపడతారని ఆమె నిలదీసిందని జితేంద్ర జిల్లా అధికారుల వద్ద వాపోయాడు. దీంతో స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ (పీహెచ్ఇ) శాఖను ఆదేశించారు.

## వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్లపై 16న విచారణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు ఈనెల 16న విచారణ జరపనుంది. ఈ పిటిషన్లను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌తో కూడిన ముగ్గురు సభ్యులు ధర్మాసనం విచారించనుంది. ఇంతకుముందు ఏప్రిల్ 15న సుప్రీం విచారణ జరపనున్నట్లు వార్తలు వచ్చాయి. కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జమియత్ ఉలమాయె హింద్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఇతర ముస్లిం పక్షాల తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, న్యాయవాది నిజాం పాషా పిటిషన్లు దాఖలు చేశారు. మొత్తం 10 పటిషన్లు సుప్రీం కోర్టులో దాఖలు అయ్యాయి. వీటిని పరిశీలించిన సుప్రీం కోర్టు బెంచ్, వాటి అత్యవసర విచారణకు అంగీకారం తెలిపింది. ఏప్రిల్ 15 విచారించనున్నట్లు తెలిపింది.

అయితే దీనిపై కేంద్రం మంగళవారం సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో కేవియట్‌ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దంటూ ఈ పిటిషన్ వేసింది. అంతకుముందే కేవియట్‌పై విచారణ జరపాలంటూ విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే వక్ఫ్ వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను ఏప్రిల్ 16న విచారణ చేపట్టనున్నట్లు సుప్రీం తెలిపింది. వక్ఫ్ చట్టం అమలు ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఈనెల 8నుంచే అమల్లోకి తెచ్చింది కేంద్రం. ఈమేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో పాస్ అయిన వక్ఫ్ బిల్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ)బిల్లు, చట్టంగా మారింది. ఇదిలా ఉండగా, విపక్ష ఇండియా కూటమి కొత్తవక్ఫ్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొంటున్నాయి. బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పేశారు.

## డిప్యూటీ ప్రధానిగా నితీశ్‌కుమార్?

### కేంద్ర మాజీ మంత్రి అశ్విని కుమార్‌చౌబే సంచలనం



**పాట్నా, ఏప్రిల్ 10:** బీహార్ సిఎం నితీష్‌కుమార్ దేశ ఉపప్రధాని పదవిని చేపడతారా అవునంటూ వస్తున్న వార్తలు దేశరాజకీయాల్లో చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబీ మాట్లాడుతూ జెడియు అధినేత నితీశ్‌కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. ఎన్డీయేకు నితీశ్‌చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలకపాత్రపోషిస్తున్నారు. ఈసేవలను గుర్తించి ఆయనకు డిప్యూటి పిఎం పదవి ఇవ్వాలన్నది నాకోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే బీహార్‌నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నితీశ్ నిలుస్తారని అన్నారు. అంతకుముందు బీహార్‌నుంచి బాబూ జగజ్జీవన్‌రామ్ ఉపప్రధానిగాపనిచేసారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీఎన్నికలకు వెళ్లనుంది. నితీశ్‌మరోసారి ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్రరాజకీయాల్లో కీలకపాత్రపోషిస్తున్ననితీశ్ ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి మారే ప్రయత్నంచేస్తారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏ పార్టీతో జట్టుకట్టినా సీఎం స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈరాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన బిజెపి ఆయన్ను గౌరవ ప్రదంగా పక్కనపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సీఎం అభ్యర్థిగా నితీశ్‌కుమార్‌ను ప్రకటించేందుకు బిజెపి ఆసక్తిచూపించడంలే దంటూ ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత కిశోర్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల మధ్య బిజెపినేత చేసిన ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

## పశుపతినాథ్ ఆలయం సందర్శించిన కేంద్ర మంత్రిచౌహాన్



**ఖాట్మండు, ఏప్రిల్ 10:** కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి శిరాజ్‌సింగ్ చౌహాన్ నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పశుపతినాథ్‌ను దర్శించుకన్నారు. బిమ్స్‌టెక్ దేశాలకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రులు ఖాట్మండులో సమావేశం అవుతున్నారు. ఆ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన పశుపతినాథుడి దర్శనంచేసుకున్నారు. తన సోషల్‌మీడియా ఎక్స్‌ఖాతాలో పశుపతినాథ్ ఆలయ సందర్శనకు చెందిన విడియోనుపోస్టు చేసాడు. ఆలయ ఆవరణలో రుద్రాక్ష, హార్ సింగార్‌మొక్కలను కేంద్ర మంత్రి నాటారు.

## రేప్‌కేస్ నిందితుడికి బెయిల్ ఇచ్చిన హైకోర్టు!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అలహాబాద్ హైకోర్టు ఓ రేప్ కేసులో నిందితుడికి బెయిల్ మంజూరీ చేసింది. అత్యాచారానికి గురైన మహిళే.. ఆ సమస్యకు కారణమైందని కోర్టు అభిప్రాయపడింది. ఆమె సమస్యకు ఆమే బాధ్యురాలు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆ కేసులో తీర్పును వెలువరించారు. 2024 సెప్టెంబర్‌లో ఢిల్లీలోని హౌజ్ ఖాస్ బార్‌లో ఓ మహిళకు ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. అయితే ఆ వ్యక్తే తనను రేప్‌కు గురి చేసినట్లు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. డిసెంబర్ 2024లో నిందితుడిని అరెస్టు చేశారు. ఆ కేసులో ఇవాళ అలహాబాద్ హైకోర్టు తీర్పుఇచ్చింది. ఒకవేళ బాధితురాలు చెప్పిన విషయాలన్నీ నిజమే అయినా.. ఆ సమస్యకు కారణం ఆమే అని కోర్టు చెప్పింది. సమస్యను ఆమే ఆహ్వానించిందని న్యాయమూర్తి తెలిపారు. బాధితురాలి హైమెన్ పొరకు డ్యామేజ్ అయినా.. అది లైంగిక దాడి వల్లే జరిగినట్లు డాక్టర్లు ధ్రువీకరించలేకపోయారు. ఆ మెడికల్ రిపోర్టును కోర్టు పరిగణలోకి తీసుకున్నది. ముగ్గురు మహిళా మిత్రులతో కలిసి బార్‌కు వెళ్లిన యూనివర్సిటీ విద్యార్థిని అక్కడ ఫుల్‌గా తాగింది. మత్తులో ఉన్న ఆమెకు ఓవ్యక్తి ఆ పబ్‌లో పరిచయం అయ్యాడు. ఆ వ్యక్తే ఈ కేసులో నిందితుడు. తెల్లవారుజామున 3 గంటల వరకు బార్‌లో ఉన్న ఆ వ్యక్తి.. ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. రెస్ట్ తీసుకునేందుకు అతని ఇంటికి వెళ్లినట్లు ఆ మహిళ తన ఫిర్యాదులో తెలిపింది. అయితే ఆ వ్యక్తి తనను అసభ్యకరంగా టచ్ చేశాడని, తన ఇంటికి బదులుగా బంధువుల ఇంటికి తీసుకెళ్లి రేప్ చేసినట్లు ఆమె ఆరోపించింది. నోయిడా పోలీసులు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి నిందితుడిని అరెస్టు చేశారు. బెయిల్ పిటీషన్‌లో నిందితుడు ఆ రోజు జరిగిన సంఘటనలను వివరించారు. ఫుల్‌గా తాగిన ఆ మహిళకు సపోర్ట్ అవసరమైన నేపథ్యంలో ఆమెను ఇంటికి తీసుకెళ్లినట్లు అతను చెప్పాడు. బంధువుల ఇంటికి ఆమెను తీసుకెళ్లినట్లు చేసిన ఆరోపణలను అతను కొట్టివేశాడు. తానేమీ రేప్‌కు పాల్పడలేదని, కానీ ఇరువురం ఇష్టపూర్వకంగా శృంగారంలో పాల్గొన్నట్లు చెప్పాడు. కోర్టు ఈ కేసులో తీర్పునిస్తూ.. బాధితురాలు ఓ పీజీ విద్యార్థి అని, ఆమె చర్యలపై ఆమెకు అవగాహన ఉంటుందని తెలిపింది. కేసు పూర్వాపరాలు, పరిస్థితులు, సాక్ష్యాలను పరిగణలోకి తీసుకుని తీర్పును ఇస్తున్నట్లు జస్టిస్ పేర్కొన్నారు. పిటీషనర్ బెయిల్‌కు అర్హుడని, అందుకే అతని బెయిల్ పిటీషన్‌ను ఆమోదిసున్నట్లు జస్టిస్ కుమార్ ఆదేశాలు ఇచ్చారు. సీనియర్ అడ్వకేట్ వినయ్ సరన్, అడ్వకేట్ బల్బీర్ సింగ్‌లు నిందితుడి తరపున వాదించారు.

## పిడుగుపాటుకు బీహార్‌లో 21 మంది మృతి

**పాట్నా, ఏప్రిల్ 10:** రాష్ట్రంలో వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఈదురుగాలులు, వడగళ్ల వానలు రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలంచేసాయి. వర్షం కారణంగా అనేక చోట్ల పిడుగులు పడ్డాయి. ఈపిడుగుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగుసరాయ్, దర్భంగా జిల్లాల్లో ఐదుగురుచొప్పున, మధుబనిలో నలుగురు, ఔరంగాబాద్, సమస్తిపూర్, సహర్సా జిల్లాల్లో ఇద్దరేసి చొప్పున మృతిచెందారు. ఔరియాలో ఒకరు చనిపోయారని అధికారులు తెలిపారు. సిఎం నితీష్‌కుమార్ ఈ పిడుగుపాటుకు 21 మంది మృతిచెందడంపై తీవ్ర విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.4 లక్షలుచొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడుతున్న సమయాల్లో బహిరంగప్రదేశాలకు వెళ్లకుండా ఇంటిపట్టునే ఉండాలనిసూచించారు.

## రూ.63 కోట్ల అవకతవకలపై ఇడి దర్యాప్తు

**బెంగుళూరు:** కర్నాటకలోని కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచీలో సుమారు రూ.63 కోట్ల ఆర్థిక అవకతవకలు జరిగాయి. ఆ కేసులో సహకార బ్యాంక్ మాజీ చైర్మెన్ ఆర్ఎం మంజునాథ గౌడ్‌ను ఇన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. మనీల్యాండరింగ్ చట్టం కింద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులోని ప్రత్యేక కోర్టులో అతన్ని ప్రవేశ పెట్టారు. మంజునాథ గౌడను సుమారు 14 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. బెంగుళూరుతో పాటు శివమొగ్గ జిల్లాల్లో ఇడి ఇటీవల తనిఖీలు చేపట్టింది. శివమొగ్గ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్‌లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. భారీ స్థాయిలో నిధుల అవకతవకలు జరిగాయని, గౌడ ఆదేశాల మేరకు సిటీ బ్రాంచ్ మేనేజర్ బీ శోభ అక్రమాలకు పాల్పడినట్లు ఇడి ఆరోపించింది. ఇడి చేసిన ఆరోపణలపై స్పందించేందుకు బ్రాంచ్ మేనేజర్లు అందుబాటులో లేరు. లోకాయుక్త పోలీసుల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మేనేజర్ శోభతో కలిసి చైర్మెన్ 63 కోట్ల నిధుల్ని అక్రమంగా తరలించినట్లు ఇడి పేర్కొన్నది.అకౌంట్ హోల్డర్లకు తెలియకుండా గోల్డ్ లోన్ అకౌంట్లు అక్రమంగా ఓపెన్ చేసి నిధుల్ని స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కోసం నకిలీ డాక్యుమెంట్లు సమర్పించినట్లు ఈడీ పేర్కొన్నది. బ్యాంక్ నుంచి అక్రమంగా తీసిన డబ్బును .. మేనేజర్ శోభ చైర్మెన్ గౌడకు పంపినట్లు ఇడి తన రిపోర్టులో తెలిపింది. ఆ డబ్బుతో మంజునాథ గౌడ్ వివిధ ప్రదేశాల్లో ప్రాపర్టీలను కొనుగోలు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు లోకాయుక్త పోలీసులు గుర్తించారు.

## అమిత్‌షాది డేరింగ్ పర్సనాలిటీ.. నేనూ అలానే ఉంటా

### ఢిల్లీ సిఎం రేఖాగుప్తా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా.. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షాలన కొనియాడారు. మోడీని ఆమె సాధువు మనస్తత్వంతో పోల్చారు. అమిత్‌షా మాదిరిగా తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిఎం వెల్లడించారు. ప్రధాని మోడీ సాధువు మనస్తత్వం కలవారుగా భావిస్తున్నా. సాధారణంగా కొందరు భగవంతుడి సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. కానీ, దేశానికి సేవ చేసేందుకు ప్రధాని తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన బాటలో నడుస్తున్న వారు మా పార్టీలో చాలా మంది ఉన్నారు. వారితో కేంద్రమంత్రులు అమిత్‌షా, నితిన్‌గడ్కరీ కూడ ఉన్నారు' అని పేర్కొన్నారు. కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా డేరింగ్ పర్సనాలిటీ. ఎంత క్లిష్ట పరిస్థితులనైనా ఆయన ఎదుర్కోగలరు. ఆ సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని చివరి వరకు వాటిని పాటిస్తారు. సామర్థ్యం ఆయనకుంది. ఆయన మాదిరి నేను ఉండాలని కోరుకుంటున్నారు. దేశం పట్ల బిజెపి ఎంతో విధేయతతో ఉంటోంది.' అని కొనియాడారు.

# కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన సుప్రీంకోర్టు సిఇసి కమిటీ

## ఎంసిహెచ్ఆర్‌డిలో విద్యార్థులు, జెఎసి ప్రతినిధులతో కమిటీ సమావేశం



కంచ గచ్చిబౌలి భూములను పరిశీలిస్తున్న సిఇసి కమిటీ

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని కంచ గచ్చిబౌలి భూములను గురువారం సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సిఈసి) పరిశీలించింది. పలు విభాగాలకు చెందిన అధికారులు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, మాదాపూర్ డిసిపి వినీత్‌లతో కలిసి కమిటీ సభ్యులు కంచ గచ్చిబౌలి భూములను సందర్శించారు. ఈ సందర్భంగా వివాదానికి కేంద్రమైన 400 ఎకరాల భూముల స్థితిగతులు, అక్కడ ఉన్న పర్యావరణం, అటవీ సంపద, జంతువుల వివరాలను సేకరించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వివాదస్పదంగా మారిన విషయం తెలిసిందే. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబరు 25లో గల 400 ఎకరాల భూములు ప్రభుత్వానివని రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ భూములంటూ వర్సిటీ వర్గాలు ముందుకు రావడం వివాదస్పదంగా మారింది. ఓ వైపు యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన బాటపట్టగా, అదే సమయంలో సదరు భూముల్లో ఉన్న చెట్లను తొలగిస్తూ భారీ ఎత్తున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టడం సంచలనంగా మారింది.

దీంతో పనులను అడ్డుకుంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టగా, పోలీసులు పలువురు విద్యార్థుల మీద కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టులు చేశారు. విద్యార్థుల అరెస్టుతో ఒక్కసారిగా భగ్గుమన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు కలిసి జెఎసిగా ఏర్పడి ఆందోళనను ఉధృతం చేశారు. వీరి ఆందోళనలకు రాజకీయ వర్గాల నుంచి మద్దతు రావడంతో ఈ వివాదం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో పాటు 400 ఎకరాల భూమిలో ఉన్న పర్యావరణాన్ని దెబ్బతీస్తూ భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందని, సదరు భూమిలో ఉన్న వన్యప్రాణుల ఉనికి దెబ్బతింటుందంటూ విద్యార్థులు విడుదల చేసిన వీడియోలు, ఫోటోలతో పర్యావరణవేత్తలు, పలు సంఘాలు ఆందోళన చెందాయి. దీంతో ఈ వివాదంపై సూమోటోగా స్పందించిన సుప్రీంకోర్టు 400 ఎకరాల భూమిపై స్టే విధించింది.

సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు విడుదలయ్యే వరకు సదరు భూముల్లో ఎటువంటి పనులు చేపట్టవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. వివాదస్పద భూముల్లో పరిస్థితిపై నివేదిక అందించేందుకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ(సిఈసి)ని సుప్రీంకోర్టు నియమించింది. దీంతో పలు విభాగాల అధికారులతో కలిసి సిఈసి కమిటీ గురువారం కంచ గచ్చిబౌలి భూములను సందర్శించారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో వర్సిటీకి చేరుకున్న సిఈసి కమిటీ కంచ గచ్చిబౌలిలోని భూములను సందర్శించి అందులో ఉన్న పర్యావరణం, ప్రభుత్వం చేపట్టిన పనులు, అటవీ సంపదపై వివరాలు సేకరించారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల సందర్శనకు వచ్చిన సిఈసి కమిటీని కలిసేందుకు వర్సిటీ విద్యార్థులకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో పలువురు విద్యార్థులు అసహనం వ్యక్తం చేశారు.

**ఎంసిహెచ్‌ఆర్‌డిలో సమావేశం..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్, జెఎసి ప్రతినిధులు, టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం జూబ్లిహిల్స్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సుప్రీంకోర్టు సిఈసి కమిటీతో సమావేశమయ్యారు. మొదట కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన సమయంలో కమిటీని కలిసేందుకు విద్యార్థులు ప్రయత్నించగా, పోలీసులు అనుమతించ లేదు. అనంతరం ప్రతినిధులను ఎంసిహెచ్‌ఆర్‌డికి పిలువడంతో వారు కమిటీని కలిసి తమ డిమాండ్లను వివరించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఉన్న పరిస్థితిని కమిటీకి వివరించడంతో పాటు ప్రభుత్వం చేసిన పనులు, ధ్వంసం చేసిన పర్యావరణాన్ని ఆధారాలతో కమిటీకి అందజేసినట్లు స్టూడెంట్ యూనియన్ సభ్యులు తెలిపారు.



శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జ్ఞాపికను అందజేస్తున్న విసి ప్రొ.కుమార్ మొలగరం

# మహనీయులు నడిచిన మార్గం నేటి తరానికి ఆదర్శం

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

### ఘనంగా ప్రారంభమైన మహనీయుల జయంత్యుత్సవాలు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మహనీయుల జయంత్యుత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో శాసనసభాపతి గడ్డం ప్రసాదకుమార్ ప్రారంభించారు. మహాత్మా జ్యోతిబాఫూలే, జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ల జీవితం, వారు నడిచిన మార్గం నేటి తరానికి ఆదర్శమన్నారు. విద్య, మహిళాసాధికారత కోసం చేసిన కృషిని కొనియాడారు. వారు చూపించిన మార్గం.. సమాజంలో ఉన్న కఠినస్థితిగతులు, వివక్షలు, అసమానతలను తొలగించేందుకు ఎంతగానో సహాయపడ్డాయని గుర్తు చేశారు. పేద, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమం దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని... ఇటీవలే విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల భర్తీ కోసం ఇటీవలే ప్రభుత్వ నియమావళి విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహనీయులు జయంతి ఉత్సవాలకు కృషి చేస్తున్న ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చొరవను అభినందించారు. గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్.. తన ప్రసంగం ద్వారా విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్ర, ప్రతిష్ట, ప్రపంచ, జాతీయ స్థాయి గుర్తింపును ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ వివరించారు.

# శాంతి చర్చలకు మేము సిద్ధం

### మావోయిస్టు పార్టీ ప్రకటన

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** శాంతి చర్చల కోసం తాము సిద్దంగా వున్నామని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర బస్తర్, పశ్చిమ సబ్ జో నల్ బ్యూరో గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. శాంతి చర్చలకు తాము సిద్దంగా వున్నామని, అయితే ఇందుకోసం అనుకూల వాతావరణం ఏర్పా టవడం తప్పనిసరి అని పార్టీ పేర్కొంది. ఇందులో భాగంగా మొదట బస్తర్‌లో జరుగుతున్న మారణకాండను ఆపాలని కోరింది. తమ డిమాండ్‌ను కేంద్రంతో పాటు ఛత్తీస్‌గఢ్ సర్కారు తోసిపుచ్చడం సరైంది కాదని మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్, పశ్చిమ సబ్ జో నల్ బ్యూరో అధికార ప్రతినిధి రూపేష్ తెలిపారు.

# ప్రతి విఆర్వోను షరతులు లేకుండా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

### మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబును కలిసిన ఉద్యోగ జెఎసి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మంత్రులు శ్రీధర్‌బాబు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి



సీతక్కను కలిసి వినతి పత్రం సమర్పించారు. రెవెన్యూ శాఖ జారీచేసిన జీవో 129ను సవరించి, రద్దయిన ప్రతి విఆర్వోను ఎలాంటి షరతులు లేకుండా యథావిధిగా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలన్నారు. గతంలో అపారమైన సేవా అనుభవం, ప్రజాపాలనలో చురుకైన పాత్రను దృష్టిలో పెట్టుకుని, వీరికి విద్యార్హతల పేరుతో పరీక్షల వంటి షరతులు విధించడం ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని భావిస్తున్నామన్నారు. దాదాపుగా 20 సంవత్సరాల అనుభవం కలిగిన వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకుంటూ, వారి గత సేవను పరిగణనలోకి తీసుకోకుండా సర్వీసును జీరో చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం, వారి గత సేవలను పరిగణనలోకి తీసుకోవాల్సిందే. లేకపోతే వారు ప్రమోషన్‌లతో పాటు ఇతర సర్వీస్‌కు సంబంధించిన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో 129 సవరణ వల్ల ప్రభుత్వానికి ఎలాంటి అదనపు ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు. చిన్న చిన్న సాంకేతిక లోపాలను సవరించడం ద్వారా రద్దయిన వీఆర్వోలు మరింత చురుకుగా సేవలందించగలుగుతారన్నారు. .మంత్రులను కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు,టివిఆర్ఓ జేఏసీచైర్మన్ గోల్కొండ సతీష్ తదితరులు ఉన్నారు.



నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్, నైనాల గోవర్ధన్, ప్రతాప్ తదితరులు

# మేడిగడ్డ మరమ్మతు వద్దు.. ప్రాణహిత చేవెళ్ల నిర్మాణమే ముద్దు

### నీటిపారుదలశాఖ మంత్రికి ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరాం వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని బ్యారేజిల మరమ్మతు కోసం నిధులు దుర్వినియోగం చేయొద్దని మేడిగడ్డ ఒక బ్లాక్ పునర్నిర్మాణం చేస్తే మరో బ్లాక్ కుంగిపోదనే ధీమా లేదని తుమ్మడిహట్టి వద్ద ప్రాణాహిత చేవెళ్ళప్రాజెక్టు నిర్మాణమే శ్రేయస్కరం అని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరామ్,తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాలగోవర్ధన్ ప్రాణహిత పరిరక్షణ వేదిక కన్వీనర్ కెవి ప్రతాప్ అన్నారు. జలసౌధలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సుదీర్ఘమైన వినతి పత్రం ఇచ్చి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో శంకుస్థాపనచేసి పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేయాలని కోరారు. తుమ్మిడిహట్టి ,కుప్టి ప్రాజెక్టులు వెంటనే నిర్మించాలని కోరారు.2008లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత బ్యారేజి కోసం శంకుస్థాపన చేసి ప్రాణహిత నుంచి ఎల్లంపల్లి వరకు 116కి.మి కాలువ తవ్వకానికి 1700కోట్లరూపాయలు వ్యయంచేశారని గుర్తుచేశారు. ప్రాణహిత ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి పోలవరంకు నిధులు ఇచ్చినట్లు ఇవ్వాలని దీని కోసం తెలంగాణ ప్రభుత్వం తోపాటు కాంగ్రెస్‌పార్టీపెద్దలు కూడాచొరవ తీసుకోవాలని కోరారు. జవహర్‌లాల్‌నెహ్రూ (1950)నుంచి ప్రాణహిత ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని జలగం వెంగళరావు నుంచి అనేక ముఖ్యమంత్రులు ప్రాజెక్టు నిర్మాణం కోసం చొరవచూపారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 23లక్షల ఎకరాల సాగుభూమి ఉండగా మూడున్నర లక్షల ఎకరాలు కూడా నీటి వసతి లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. న్యూసదర్‌మాట్, కొమురంభీం, జగన్నాథపూర్,గొల్లవాగు, నీల్వాయి,ఎస్సారెస్పీ ఉత్తరం కాలువ,కడెం మందాకిని కాలువ తవ్వకం చేసి చెన్నూరు,బెల్లంపల్లి ,మంచిర్యాల ప్రాంతంకు నీరు అందించాలని నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రతిపాదనలు అమలు చేయలేదని బిఆర్‌ఎస్‌పాలకులు నిర్లక్ష్యంచేశారని వారు ఆరోపించారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఆసియాలో అతిపెద్ద విద్యా సంస్థలలో ఒకటైన శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ గ్రూప్, భారతీయ చెస్ గ్రాండ్ మాస్టర్,




ప్రపంచ చెస్ ఛాంపియన్ అయిన గుకేష్ దొమ్మరాజును తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. ఈ భాగస్వామ్యం దేశ వ్యాప్తంగా జేఈఈ, నీట్ ఛాంపియన్లను అత్యధికంగా అందించే లక్ష్యంతో శ్రీచైతన్య, ఇన్ఫినిటీ లెర్న్ ఈ నిర్ణయం తీసుకున్నాయి. అతిచిన్న వయస్సులో ప్రపంచ చెస్ ఛాంపియన్ గా గుర్తింపు పొందిన గుకేష్ జేఈఈ, నీట్ అభ్యర్థులతో సుస్థిరమైన స్ఫూర్తిని కలిగించే భావాలను నింపగలడు. జేఈఈ, నీట్ అభ్యర్థులకు మెంటర్‌గా మారి, విజయం సాధించేందుకు కావలసిన వ్యూహాలతోపాటు ఒత్తిడి నిర్వహణ పద్ధతులపై మార్గదర్శకుడిగా ఉంటాడు. ఈ ప్రకటనపై ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీచైతన్య గ్రూప్ సీఈవో, డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ.. ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజును శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్ స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము.. చిన్న వయస్సులోనే ఆయన సాధించిన అసాధారణ విజయాలు పాఠశాల విద్యార్థుల నుండి జేఈఈ, నీట్ అభ్యర్థుల వరకు ప్రేరణగా నిలిచాయి. శ్రీచైతన్యలో, మేము విద్యార్థులను సమస్య పరిష్కారం, విశ్లేషణాత్మక నైపుణ్యాలతో అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో ఉన్నాము. గుకేష్ సామర్థ్యాలు, సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కొనేందుకు, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉండటానికి అవసరమైన నైపుణ్యాలతో పోటీ పరీక్షలలో విజయాన్ని సాధించడంలో విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటాయి. గుకేష్ ప్రేరణతో, శ్రీచైతన్యలో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, వ్యూహాత్మకంగా ఆలోచించి, అత్యున్నత సామర్థ్యాలను చేరుకునేందుకు సమర్థులవుతారు. శ్రీచైతన్యలో బ్రాండ్ అంబాసిడర్ మారడం గురించి గుకేష్ దొమ్మరాజు మాట్లాడుతూ... చదరంగం, పోటీ పరీక్షలలో విజయం వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ, మానసిక స్థితిస్థాపకతపై ఆధారపడి ఉంటుంది. చదరంగంలో ముందస్తు ప్రణాళిక అవసరమైతే, జేఈఈ, నీట్‌లో కూడా విశ్లేషణాత్మక విధానం తప్పనిసరి, ఈ భాగస్వామ్యం ద్వారా, నేను విద్యార్థులకు మాత్రమే కాదు, వారి జీవితాంతం విజయం సాధించడానికి కూడా ఈ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రేరణ ఇవ్వాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# 7వ తరగతి నుంచే సివిల్స్ ఓరియంటేషన్

### 8 నుంచి జెఇఇ, నీట్ కోచింగ్
### ప్రణాళికాబద్ధంగా ఎస్సీ గురుకులాల్లో బోధన
### గతేడాది 181 మందికి ఎంబిబిఎస్.. 38 మందికి ఐఐటీల్లో సీట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులకు వెళుతూ .. ఉన్నత పదవులను చేపడుతున్నారు. ప్రధానంగా ఎస్సీ గురుకులాల్లో ప్రణాళికాబద్ధంగా విద్యను అభ్యసిస్తున్నారు. ప్రాథమిక విద్యలోనే వారికి ఉన్నత విద్యపై ఆసక్తి కల్పిస్తున్నారు. ఉన్నత పదవులైన ఐఏఎస్ వంటి వాటికి వెళ్లడంతోపాటు సమాజానికి సేవ చేసే వైద్య వృత్తి, ఇంజనీరింగ్ కోర్సులను నేర్చుకోవడానికి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకి 7వ తరగతి నుంచే సివిల్స్‌కి సిద్ధం కావడానికి అవగాహన కల్పిస్తున్నారు. 7వ తరగతిలోనే విద్యార్థులకు ఉన్న ఐక్యూను పరిశీలించి.. ఎవరికైతే సమాజంపై అవగాహన ఉండి.. సమాజసేవ చేయాలనే కోరిక వారిలో ఉంటుందో.. అటువంటి వారిని గుర్తించి వారికి అప్పటి నుంచే సివిల్స్‌లో విజయం సాధించడం కోసం అవగాహనను కల్పిస్తున్నారు. సివిల్స్‌లో విజయం సాధించాలనుకునే వారికి 7వ తరగతి నుంచి వారిని ప్రత్యేకంగా కోచింగ్ ఇస్తూ తర్ఫీదు చేస్తున్నారు. సమాజంపై అవగాహన ఉండి వైద్య వృత్తిని చేపట్టాలనుకునే వారికి.. అలాగే ఇంజనీరింగ్ చేయాలనుకునే వారికి ప్రత్యేకంగా 8వ తరగతి నుంచే వారికి ప్రత్యేకంగా నీట్, జేఈఈపై శిక్షణను ఇప్పిస్తున్నారు. ఇలాంటి వారికి ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ తరువాత వారిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ(సీవోఈ)గా నిర్ణయించిన కాలేజీల్లో చేర్పించి వారికి మరింత తర్ఫీదును ఇస్తున్నారు.

రాష్ట్రంలోని ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 36 సైన్స్ కాలేజీలను, 2 ఆర్ట్స్ కాలేజీలను సీఈవోగా గుర్తించి వాటిలో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణను ఇప్పిస్తున్నారు. సీఈవోలో కూడా ప్రీమియర్ సీఈవో పేరుతో 7 కాలేజీలను గుర్తించి.. వాటిలో నీట్, జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ సిలబస్‌ను బోధించడానికి బయటి నుంచి అత్యంత ప్రతిభావంతమైన ఫ్యాకల్టీని తీసుకొచ్చి విద్యార్థులకు బోధన కొనసాగిస్తున్నారు. ఇలాంటి వాటిలో సబ్జెక్టును బోధించడానికి ఒకరిని కొనసాగిస్తుండగా.. వారు చదువుకొనే సమయంలో వారికి సందేహాలను తీర్చడానికి వారిని గైడ్ చేయడానికి మరో అధ్యాపకున్ని నియమించారు. ఇలాంటి బాగా చదువుకోవాలి.. అభివృద్ధిలోకి రావాలనుకునే వారికి ప్రత్యేకంగా శిక్షణను ఎస్సీ గురుకుల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతోంది. ఇలాంటి శిక్షణను ఇవ్వడం వల్ల గత ఏడాది మంచి ఫలితాలు వచ్చినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాదిలో 181 మందికి ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. బీడీఎస్‌లో ఇద్దరికి బీఏఎంఎస్‌లో ముగ్గురు, బీహెచ్ఎంఎస్ ఇద్దరు సొంతం చేసుకున్నారు. ఇక దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో 38 మంది సీట్లు సాధించారు. ఎన్ఐటీల్లో మరో 56 మందికి సీట్లు రాగా.. ట్రిపుల్ ఐటీ, జీఎఫ్‌టీఏలో 38 మందికి సీట్లు వచ్చాయి. ప్రత్యేకంగా నిర్వహించే ఫోరెన్సిక్ సైన్స్ పరీక్షలో నెగ్గి 8 మంది సీట్లు సాధించగా.. సెంట్రల్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్(సీయూఈటీ)లో 6 మంది వివిధ యూనివర్సిటీల్లో సీట్లు సాధించారు. అజీమ్‌ప్రేమ్‌జీ యూనివర్సిటీలోల 12 మంది విద్యార్థులు సీట్లు సాధించగా.. సీఎంఏలో 39 మంది సీట్లు సాధించారు.

# బలహీనవర్గాలకు ముద్ర యోజనతో ప్రయోజనం

### 52 కోట్ల రుణాలకు రూ.33.54 లక్షల కోట్లు
### కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి నాగరాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ముద్ర యోజనతో సమాజంలో అణగారిన, బలహీనవర్గాలకు ప్రయోజనం చేకూరిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం.నాగరాజు వెల్లడించారు. పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 52 కోట్లకుపైగా రుణాలు మంజూరయ్యాయని, వీటి విలువ రూ. 33.54 లక్షల కోట్లు అని తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో ముద్ర యోజన పథకం చిన్నవారికి అండగా నిలుస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా ప్రజలు బ్యాంకుకు పూచీకత్తుగా ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే రుణాలను పొందగలుగుతున్నారని తెలిపారు. సేవారంగాల్లో ఆదాయాన్ని ఆర్జించే చిన్న వ్యాపార సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలను అందించేలా ఈ పథకాన్ని రూపొందించారని పేర్కొన్నారు. పీఎమ్ఎంవై కింద, టర్మ్ రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు రెండింటినీ కవర్ చేస్తూ, బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు సహా మెంబర్ లైండింగ్ ఇనిస్టిట్యూషన్స్ ఈ రుణాలను అందిస్తున్నాయని వివరించారు.

ప్రారంభంలో శిశు, కిశోర్, తరుణ్ అనే మూడు వర్గాల కింద ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.10 లక్షల వరకు రుణాలు అందించారన్నారు. అలాగే తరుణ్ కేటగిరీ కింద గతంలో రుణాలు తీసుకున్న రుణాలను విజయవంతంగా తిరిగి చెల్లించిన వ్యాపారుల కోసం కేంద్రం తరుణ్ ప్లస్ అనే కొత్త కేటగిరీని జోడించిందని చెప్పారు. అంతే కాకుండా రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచిందని పేర్కొన్నారు. అర్హులైన వారికి సులభంగా రుణం అందించడమే కాకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు అంబర్‌పేట్‌లో తాత్కాలిక విడిది

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విపత్తుల నిర్వహణకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలకు చేదోడువాదోడుగా వుంటున్న ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో నాలుగేళ్ల పాటు తాత్కాలిక విడిది కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 150 మంది సభ్యులతో కూడిన మూడు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అంబర్‌పేట్ లోని పోలీసు శిక్షణా కేంద్రంలో వుంటాయి. ప్రస్తుతం ఈ బృందాలు ఎపిలోని విజయవాడ కేంద్రంగా వున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ పదవ బెటాలియన్‌కు అనుబంధంగా పని చేస్తున్నాయి. అయితే తెలంగాణలో ఏమైనా విపత్తులు సంభవిస్తే విజయవాడ నుంచి రాకపోకలు సాగించడం ఇబ్బందిగా వుండడంతో హైదరాబాద్‌లో విడిది కావాలని ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు సర్కారును కోరగా షేక్‌పేట్‌లో ప్రభుత్వ భవనాన్ని కేటాయించారు. అయితే అది చిన్నది కావడంతో మరింత పెద్దది కావాలని ఆ విభాగం కోరడంతో అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో తాత్కాలిక బసను ఏర్పాటు చేశారు. కాగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాల కోసం శంషాబాద్‌లోని హామీదుల్లానగర్‌లో శాశ్వతంగా ఒక ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. అప్పటి వరకు వీరంతా అంబర్‌పేట్‌లోని పోలీసు శిక్షణా కేంద్రంలో వుంటారు. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా గురువారం నాడు ఆదేశాలు జారీ చేశారు.

# పోషకాహార తెలంగాణ లక్ష్యంగా పని చేయాలి

### అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేస్తే సహించం
### చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో టీచర్లు, హెల్పర్ల పాత్ర గొప్పది: సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పోషకాహార తెలంగాణ లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని,అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చరన్యలు తీసకోవాలని పంచాయితీరాజ్, మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం అంగన్ వాడీలపై ఆమె సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగన్ వాడీ సెంటర్లకు గ్రేడింగ్‌లు ఇస్తామని, మంచి గ్రేడింగ్‌లు సాధించిన సెంటర్లకు, సిబ్బందికి, జిల్లా అధికారులకు అవార్డులు ఇస్తామన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని కేంద్రాలు చిన్నారులతో కళకళాడాలన్నారు. చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదని,కనీసీ సెంటర్‌లో 20 మంది చిన్నారులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులు లేని అంగన్‌వా కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించారని ఆదేశించారు. అదే విధంగా అంగన్ వాడికి సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి బాట తరహాలోనే మీరు గ్రామాల్లో చిన్నారులను గుర్తించి అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 30 అంగన్ వాడీ కేంద్రాల్లో అసలు పిల్లలు లేరని,198 కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య లోపే ఉందని, 586 కేంద్రాల్లో 10లోపే చిన్నారులు ఉన్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమంపై వందల కోట్లు ఖర్చు చేస్తోందని, మీరు సీరియస్ ఉంటేనే ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని, అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచే బాధ్యత మీదే అన్నారు. కంది పప్పు కొనుగోలు విషయంలో సొంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారు ? ఈ టెండర్ విధానాన్ని ఎందుకు పాటించలేదు? మీ తప్పుల కారణంగా మేము విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని జిల్లాల్లో అధికారులు పాత కాంట్రాక్టర్లకే కందిపప్పును నామినేషన్ పద్ధతిలో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిని నిలిపివేసి ఈ టెండర్ విధానాన్ని అవలంబించాలని, కలెక్టర్ నేతృత్వంలో డిస్ట్రిక్ట్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలన్నారు. సామ్,మాక్ చిన్నారులను గుర్తించి రిపోర్టు చేయాలన్నారు. మీకు చెడ్డపేరు వస్తుందని పోషకాహార లోపాన్ని దాచిపెడితే సమాజానికి నష్టం వాటిల్లు తుందన్నారు. పిల్లల అమ్మకాలు బాల్యవివాహాలు, నిబంధనలకు విరుద్దంగా జరిగితే దత్తతలపై దృష్టి సారించాలన్నారు. పరిశుభ్రత, పౌష్టికాహారంలో అంగన్ వాడీ కేంద్రాలు నెంబర్ 1గా నిలవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గ్రేడింగ్ ఇచ్చిన విధంగానే మేము కూడా జిల్లాలకు గ్రేడింగ్ ఇస్తామని, ఎక్కువ గ్రేడింగ్ ఉన్న జిల్లాల్లో అనుసరిస్తున్న విధానాలను ఇతర జిల్లాల్లో అమలు చేస్తామన్నారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ల పాత్ర చాలా గొప్పదన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సరపరా అయ్యే సరుకుల్లో నాణ్యత లోపిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని మంత్రి సీతక్క హెచ్చరించారు. సామాజిక దురాచారాలను, రుగ్మతలను పారదోలే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. మహిళలపై దాడులు వెలుగు చూసిన వెంటనే జిల్లా సంక్షేమ అధికారులు కేసులు బుక్ చేయించాలని, బాధితులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖ కార్యదర్శి అనితారామచంద్రన్, డైరెక్టర్ కాంతివెస్లీ జిల్లాసంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# జ్యోతిరావుపూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 10:** మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.ఫూలే 198వ జయంతి (ఏప్రిల్11) సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన ఫూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా,వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహాత్మా జ్యోతిబాఫూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందన్నారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. అంతేగాకుండా మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళా శక్తి పాలసీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు,వారి పేరిట పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇలా ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయిదు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు కూడా మహిళల పేరు మీద ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను సిఎం అంటూ సంబోధించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల!

**హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి పేరును మరిచిపోయారో, లేక ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని భవిష్యత్‌వాణి చెప్పాల నుకున్నాడో కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యాముల్ మొత్తానికి అందరిని ఆశ్చర్యపరచడమే కాదు నెట్టింట్లో ఆయన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. గురువారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో సిఎం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటూ సంబోధించారు. మాదిగలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే... రాహుల్‌గాంధీ ఆదేశాలమేరకు సిఎం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ రిజర్వేషన్ చేశారని వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. పుష్ప-2 ప్రమోషన్ సందర్భంగా ముఖ్యమంత్రి పేరును అల్లూ అర్జున్ మరిచిపోతేనే ఎంతో రాద్ధాంతం జరిగింది. తరువాత జరిగిన అనేక సందర్భాలలో కూడా కొందరు పార్టీనేతలు సిఎం పేరును గుర్తుపెట్టుకోవడానికి కనీసం ముందు జాగ్రత్తలు తీసుకోకుండా వేదికలపై మాట్లాడి అభాసుపాలయ్యారు.

## రేపు మద్యం దుకాణాలు బంద్

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 12 (శనివారం) హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని మందు షాప్‌లు మూతపడనున్నాయి.ఈ మేరకు హైదరాబాద్ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ( ఆదివారం) ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. వీటితో పాటు బార్లు,కల్లుకంపౌండ్లు, కూడా మూసివేయాలని నగర సిపి ఆదేశాలు జారీ చేశారు. స్టార్ హోటళ్ళలోని బార్లు, రిజిస్టర్ క్లబ్‌లకు మాత్రం మినహాయింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దొంగ చాటుగా మద్యం విక్రయాలు జరిపితే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా మతపరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయనే నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు ఆయన తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

## కలెక్టర్‌పై మండలి చైర్మన్ గుత్తా ఆగ్రహం

### వివరణ ఇవ్వాలని నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 10:** నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠిపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆగ్రహం చెందారు. కొద్ది రోజుల క్రితం గుత్తా ఉపాధి హామీ ప్రతిపాదనలను కలెక్టర్ రద్దు చేశారు. దీంతో కలెక్టర్ నిర్ణయంపై మండలి చైర్మన్ ఆగ్రహించారు. దీంతో కలెక్టర్ త్రిపాఠికి అసెంబ్లీ సెక్రటరీ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో కలెక్టర్ త్రిపాఠి స్వయంగా వచ్చి మండలి చైర్మన్ ఎదుట వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ను దేశం నుంచి తరిమేస్తాం: ఎంపి లక్ష్మణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 10:** రాష్ట్రంలో బిజెపిని బలపడనివ్వబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సోనియాగాంధీ మెప్పుకోసమే చేసినట్లు ఉందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు., గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తెలంగాణ,కర్ణాటక,హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, ఈ మూడు రాష్ట్రాలలోని ప్రభుత్వాల పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులాగే ఉందని ఎద్దేవా చేశారు. నిజాం పాలనలో రజాకార్లను తరిమికొట్టినట్లు దేశం నుంచి కాంగ్రెస్‌ను తరిమికొట్టడం ఖాయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం అసాధ్యమని, ఈ పార్టీ నుంచి రేవంత్‌రెడ్డే చివరి ముఖ్యమంత్రి అని అన్నారు. రేవంత్‌రెడ్డిలో అసహనం, అభద్రత కనిపిస్తోందని,ఆ ఆందోళనతోనే రాహుల్‌గాంధీ మెప్పుకోసమే బిజెపిపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి నేతలది బ్రిటీష్ వారసత్వం అంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నిజానికి బ్రిటీష్ పాలకుల వారసత్వాన్ని అందిపుచ్చుకున్నది కాంగ్రెస్ నేతలేనని విమర్శించారు.

## టెంపుల్ సిటీలో వేద పాఠశాల

### 15 ఎకరాల కేటాయింపు

### భవన నిర్మాణానికి రూ.23.78 కోట్లు మంజూరు

**హైదరాబాద్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** భువనగిరి జిల్లా యాద్రాద్రిలోని టెంపుల్ సిటీలో వేద పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించింది. అలాగే, స్కూల్ నిర్మాణానికి రూ.23.78 కోట్లు మంజూరు చేసింది. ఇందులో సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధుల నుంచి రూ.18.78 కోట్లు, మిగిలిన రూ.5 కోట్ల యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ ఫండ్ (వైటీడీఏ) నుంచి కేటాయించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు.ఆలయానికి 1,241 ఎకరాల భూమి ఉండగా..దీనిలో భాగంగా 15 ఎకరాలను వేద పాఠశాల కోసం కేటాయించి టెంపుల్ సిటీగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అప్రూవల్ వచ్చిందని అధికారులు వెల్లడించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. అన్ని హంగులు, వసతులతో ఈ పాఠశాలను నిర్మించనున్నారు.అయితే గత ప్రభుత్వం రాయగిరిలో వేదపాఠశాల నిర్మించాలని భావించి అందుకు ప్రణాళికలు కూడా రూపొందించింది.ఆ బాధ్యతలను చిన్న జీయర్ స్వామికి అప్పగించింది. ఆ తర్వాత కెసిఆర్,చిన్నజీయర్ స్వామికి మధ్య గ్యాప్ రావడంతో వేద పాఠశాల నిర్మాణం పెండింగ్‌లో పడింది.తర్వాత కెసిఆర్ ఈ పాఠశాల నిర్మాణపై ఆసక్తి చూపకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. మరోవైపు, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మిస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని కాంగ్రెస్ సర్కార్ భావించింది.

# సాహసయాత్ర మూడు రోజులే..

### నేటి నుంచి తెలంగాణ అమర్‌నాథ్‌యాత్ర ప్రారంభం

### ఆదివారంతో ముగియనున్న లింగమయ్య దర్శనం

### నల్లమలలో మార్మోగనున్న నామస్మరణ.. ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** సలేశ్వరం సాహసయాత్ర ప్రారంభమైంది. తెలంగాణ అమర్‌నాథ్‌యాత్రగా పేరుగాంచిన ఈ యాత్ర శుక్రవారంతో మొదలై ఆదివారంతో ముగియనున్నది. గతంలో ఐదు రోజులు యాత్రకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం మూడు రోజులకే కుదించింది. జాలువారే జలపాతం..చుట్టూ కొండలు..గుట్టలు దాటుతూ రాళ్ల రప్పల మీదుగా కాలినడకన కిలోమీటర్ల మేర పయనం సాగించాల్సి ఉన్నది. యేటా వచ్చే చైత్రపౌర్ణమి సందర్భంగా యాత్ర సాగుతుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు తరలిస్తుంటారు. లింగమయ్యను దర్శించాలంటే భక్తి మాత్రమే కాదు, సహనం, సాహసం కూడా ఉండాలి. దట్టమైన అడవిలోని గుహలో కొలువైన ఆ స్వామి భక్తులకు దర్శనం ఇచ్చేది ఏడాదికి కేవలం మూడు రోజులే.

**వస్తున్నాం లింగమయ్య అంటూ..**


నాగర్‌కర్నూల్ జిల్లాలో అమ్రాబాద్ మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో అత్యంత సాహసోపేత ప్రయాణంతో కాలినడకన సాగే సలేశ్వరం యాత్ర వస్తున్నాం లింగమయ్య..అంటూ స్వామి నామస్మరణతో ప్రారంభమై తిరుగు ప్రయాణంలో వెళ్లొస్తాం లింగమయ్య అంటూ భక్తుల నామస్మరణల మధ్యం యాత్ర సాగుతుంది. కరోనా కారణంగా రెండేండ్లు యాత్రను నిలిపివేసిన ప్రభుత్వం అనంతరం లింగమయ్య దర్శనాన్ని మూడు రోజులకు కుదించింది. ఎండలో పాదయాత్ర చేసుకుంటూ సలేశ్వరం చేరుకున్న భక్తులకు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణలో చల్లని కొండలు గుట్టల నడుమ ఉపశమనం కలుగుతుంది. సుమారు 200అడుగుల పై నుంచి జాలువారే జలపాతంలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో లింగమయ్యను దర్శించుకుంటున్నారు.

**ఇలా వెళ్లాలి..**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి యాత్రకు వెళ్లేవారు నాగర్‌కర్నూల్ అక్కడి నుంచి అచ్చంపేట దోమలపెంట మీదుగా ఫరహాబాద్ చౌరాస్తాకు చేరుకోవాలి. నల్గొండ జిల్లా నుంచి మల్లేపల్లి, దేవరకొండ, డిండినుంచి హాజీపూర్ చౌరస్తాకు చేరుకోవాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి వచ్చే యాత్రికులు హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి మీదుగా మన్ననూరు చేరుకొని అక్కడి నుంచి ఫరహాబాద్ చౌరాస్తాకు చేరుకోవాలి. సలేశ్వరం యాత్రకు ఉదయం 7గంటల నుంచి మాత్రమే అనుమతి ఉంటుంది.సాయంత్రం 6తర్వాత వెళ్లడానికి అనుమతి ఇవ్వరు.

**ఎక్కడి నుంచి ఎంత దూరం..**

హైదరాబాద్ నుంచి ఫరహాబాద్ చౌరాస్తాకు 157 కి.మీ., మహబూబ్‌నగర్ నుంచి 131కి.మీ., నల్గొండ నుంచి 141కి.మీ.అచ్చంపేట నుంచి 38, మన్ననూరు నుంచి 18కి.మీ. ప్రయాణం చేయాల్సి ఉంటుంది. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఫరహాబాద్ నుంచి అప్పాపూర్ చెంచుపెంట, రాంపూర్ చెంచు పెంట మీదుగా సుమారు 30కి.మీ. ప్రయాణం చేసి అక్కడి నుంచి తిరిగి ఆటోలో 2కి,మీ. ప్రయాణం, అక్కడ నుంచి 3కి.మీ. కాలినడన కొండలు గుట్టలు దాటుతూ సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటుంది.



**ఆర్టీసీ బస్సు సౌకర్యం..**

ప్రతి యేటా జాతరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నది. సలేశ్వరం యాత్రకు తెలంగాణలోని పలు డిపోల నుంచి బస్సు సౌకర్యం కల్పించింది. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని కల్వకుర్తి, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్,గద్వాల నుంచి బస్సు సౌకర్యంఏర్పాటు చేసింది.

నల్గొండ లోని దేవరకొండ, మిర్యాలగూడ,నల్గొండ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం ఉంది. ఈ పురాతన ఆలయం ఎన్నో విశేషాలకు నిలయం. సలేశ్వరం యాత్రను అమరనాథ్ యాత్రతో భక్తులు పోల్చుతూ ఉంటారు.

**పండితారాధ్య చరిత్రలో..**

క్రీస్తుశకం 13వ శతాబ్దం నాటి మల్లికార్జున పండితారాధ్య చరిత్రలో సలేశ్వర క్షేత్రం గురించి పాల్కురికి సోమనాథుడు వైభవంగా వర్ణించాడు. 16వ శతాబ్దంనాటి శ్రీ పర్వత పురాణంలో... ఈ గుహాలయం గురించి, ఇక్కడి సర్వేశ తీర్థం, పుష్కర తీర్థం గురించి ప్రస్తావనలు ఉన్నట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తున్నది. విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో జరిగిన నిర్మాణాలు ఈ ఆలయంలో ఉన్నాయి. ఏడాదిలో కొద్దిరోజులు మాత్రమే తెరిచి ఉండడం ఈ ఆలయం ప్రత్యేకత.

**11 రోజుల నుంచి 3 రోజులకు..**

30ఏండ్ల కిందట 11రోజుల పాటు సలేశ్వరం దర్శనానికి అవకాశం ఉండేది. దారులన్నీ తెరిచి ఉంచేవారు. తరువాత భద్రత తదితర కారణాల వల్ల ఏడు రోజులకు, అయిదురోజులకు, చివరకు మూడు రోజులకు కుదించారు. ప్రతి సంవత్సరం చైత్ర పౌర్ణమికి అటు రెండు రోజులు, ఇటు రెండు రోజులు సలేశ్వర స్వామి ఆలయాన్ని తెరిచి ఉంచే అనవాయితీ కొన్ని ఏళ్ళు కొనసాగింది. ప్రస్తుతం మూడు రోజులే తెరుస్తున్నారు. ఫాల్గుణ మాసంలోనే ఏర్పాట్లు మొదలవుతాయి.

### నేడు సిరిసిల్లలో రూ.102 కోట్ల వ్యయంతో

# అత్యాధునిక దుస్తుల పరిశ్రమ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 10:** సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్క్‌లో రూ.102 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక దుస్తుల పరిశ్రమను వ్యవసాయ, జౌళి, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ, పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్ బాబులు శుక్రవారం నాడు ప్రారంభించనున్నారు.

ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లపై గురువారం నాడు సచివాలయంలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ఇతర అధికారులతో మంత్రులు సమీక్ష జరిపారు. అంతంత మాత్రం ఆదాయంతో ఇబ్బంది పడుతున్న బీడీలు చుట్టే మహిళలు, పద్మశాలి సామాజిక వర్గం వారికి కుట్టు పనిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నారు. పారిశ్రామిక షెడ్లు, విద్యుత్ సరఫరా లాంటి మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా బెంగళూరుకు చెందిన టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ రూ.40 కోట్లతో యంత్రాలను ఏర్పాటు చేసి పరిశ్రమను ఏర్పాటు చేసింది. ఇక్కడ రూపొంచిన దుస్తులను 'టెక్స్ పోర్ట్' వంద శాతం ఎగుమతి చేస్తుంది.

యేటా రూ.300 కోట్ల విలువైన దుస్తులను టామీ హిల్ఫిగర్, రాబర్ట్ గ్రాహం, వ్యాన్స్, మైఖేల్ కోర్స్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లకు సరఫరా చేస్తుంది. ఏటా 70 లక్షల పీస్‌లు తయారు అవుతాయి. ప్రస్తుతం వెయ్యి కుట్టు మిషన్లను ఏర్పాటు చేసి రెండు షిఫ్టుల్లో 1600 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తారు.

మరో మూడు ఏళ్లలో ఇంకో 2000 మందికి ఉద్యోగఅవకాశాలు దొరుకుతాయి. ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు ఉద్యోగాలు పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేస్తారు. 1.73 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీజీఐఐసీ బిల్ట్ టు సూట్ యూనిట్‌ను నిర్మించింది. దీనికి రూ.62 కోట్ల వ్యయం అయింది.

## ఆర్సీబిపై ఆడుతూ పాడుతూ ఢిల్లీ కేపిటల్స్ విజయం

### ఆరు వికెట్ల నష్టంతో రాయల్ ఛాలెంజర్స్ ఓటమి

**బెంగళూరు, ఏప్రిల్ 10:** చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ పరువుతీసుకుంది. సొంతగడ్డపైనే ఢిల్లీ కేపిటల్స్ విజయాన్ని కట్టడిచేయలేకపోయింది. ఐపిఎల్ 18వ సీజన్‌లో 24వ మ్యాచ్‌జరిగిన ఆర్సీబీ, ఢిల్లీకేపిటల్స్ జట్ల మధ్య హోరాహోరీ జరిగినా ఢిల్లీని ఆర్సీబీ బౌలర్లు నిలువరించలేకపోయారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ ఏడు వికెట్ల నష్టానికి 163 పరుగులుచేసి ప్రత్యర్థికి 164 పరుగులు లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఢిల్లీ కేపిటల్స్ నాలుగు వికెట్ల నష్టానికి 169 పరుగులుచేసింది. 13 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో గెలిచి ఢిల్లీసేనసత్తాచూపించింది. పవర్‌ప్లేలో కీలక వికెట్లు పడినా అదరని బెదరని కెఎల్‌రాహుల్ 93 పరుగులుచేసి విజృంభించాడు. 38 కీలకభాగస్వామ్యాలు నెలకొల్పిజట్టును గెలుపు బాటపట్టించాడు. దాంతో ఢిల్లీ ఆడుతూ పాడుతూ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. టేబుల్ టాపర్స్ పోరులో ఢిల్లీ కేపిటల్స్ ఇపుడు పైచేయి సాధించింది. ఆర్సీబీ ఓటమితో రెండోస్థానానికి రాలేకపోయింది. తొలుత ఢిల్లీకేపిటల్స్ లో 3 ఓవర్లకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. యశ్‌దయాల్ బౌలింగ్‌లో ఫాఫ్ డుప్లెసిస్ రెండు, రజత్‌పటిదార్ క క్యాచౌట్ అయ్యాడు.



కాసేపటికే మెఖ్‌గుర్క్ ఏడు పరుగులకే భువనేశ్వర్ వెనక్కిపంపించాడు. జితేశ్‌శర్మ ఒడుపుగా బంతిని అందుకునానడు. పది పరుగులవద్దనే ఢిల్లీ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ పోరెల్, అక్షర్‌పటేల్‌లు దూకుడుగా ఆడేక్రమంలో వికెట్లు నష్టపోయారు. 54కే నాలుగు వికెట్లుపడిన ఢిల్లీని కెఎల్‌రాహుల్ 93 పరగులుచేసి నాటౌట్‌గా నిలిచి ఆదుకున్నాడు. యశ్‌దయాల్ వేసిన 14 ఓవర్‌లో సింగిల్‌తో అర్థసెంచరీచేసాడు. 37 బంతుల్లో 3 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అర్థసెంచరీకొట్టి జట్టును ఓటమినుంచి బయటపడేసాడు. యువ కెరటం ట్రిస్టన్ స్టబ్స్‌తోకలిసి కీలక భాగస్వామ్యం తెచ్చాడు. హేజిల్‌వుడ్ వేసిన 15వ ఓవర్‌లో మూడుఫోర్లు, ఒకసిక్స్ బాది 22 పరుగులుచేసాడు. మరోవైపుట్రిస్టన్‌స్టబ్స్ 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. సుయాశ్‌బౌలింగ్‌లో నాలుగు, ఆరు కొట్టిన స్టబ్స్ భువీ వేసిన 17వ ఓవర్‌లో రెండుఫోర్లు రాబట్టాడు. ఆ తర్వాత దయాల్‌బౌలింగ్‌లో 6,4,6 బాదిన రాహుల్ ఢిల్లీకి ఆరువికెట్లతో విజయం తెచ్చాడు. ఇక ఆర్సీబీ టాపార్డర్ మొత్తంకుప్పకూలింది. టర్నింగ్ ఫిచ్‌పై ఢిల్లీ జట్టు స్పిన్నర్లు రెచ్చిపోయారు. పవర్‌ప్లేలో ఆడిన ఓపెనర్ ఫిలిప్‌సాల్ట్ 37 టాప్‌స్కోరర్; పవిప్రజ్‌నిగమ్‌బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడిన రజత్‌పటీదార్ 25, కోహ్లీలు 22 పరుగులకే నిరాశపరిచాడు. టిమ్‌డేవిడ్ 37 చేసి నాటౌట్‌గా నిలిచాడు. డెత్‌ఓ వర్లలో రెచ్చిపోయిన టిమ్ రెండుఫోర్లు,4 సిక్సర్లు బాదిజట్టుస్కోరు 160 దాటించాడు. డేవిడ్ షాకింగ్ హిట్టింగ్‌తో ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్లనష్టంతో 163 పరుగులుచేయగలిగింది.

## కంచ గచ్చిబౌలి భూముల్లో అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు ఉన్నాయి

### మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 10:** కేంద్రం నుంచి వచ్చిన సాదికారిక కమిటీతో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించిన డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను బీఆర్ఎస్ బృందం కమిటీకి అందజేసింది. అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో హరీశ్ రావు మాటాడుతూ, వాల్టా చట్టం ప్రకారం చెట్లు కొట్టివేయాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అటవీ శాఖ అనుమతులు ఇచ్చిన తర్వాతే చెట్లను తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కో చెట్టుకు రూ.400 డిపాజిట్ చేశాకే నరకాలని పేర్కొన్నారు. అటవీ శాఖ పట్టించుకోకపోవడం వల్లే కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లను నరికేశారని ఆయన విమర్శించారు.2011లో కంచ గచ్చిబౌలి భూముల్లో జీహెచ్ఎంసీ లక్ష మొక్కలు నాటిందని ఆయన గుర్తు చేశారు. ఆ భూముల్లో మన్మోహన్ సింగ్ కూడా మొక్కలు నాటారని తెలిపారు. ఇక్కడ ఉన్న అరుదైన వృక్షాలు, జంతువులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## అక్షర చిట్‌ఫండ్, అక్షర టౌన్‌షిప్ బాధితులకు న్యాయం చేయాలి

### సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** హనుమకొండ, నక్కలగుట్టలోని అక్షర చిట్‌ఫండ్ మరియు అక్షర టౌన్షిప్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టిన బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. గురువారం ఇందారాపార్కు ధర్నాచౌక్‌లో అక్షర చిట్‌ఫండ్ మరియు అక్షర టౌన్షిప్ బాధితులు వేలాదిమంది అక్షర చిట్‌ఫండ్ ఛైర్మన్ పేరాల శ్రీనివాస్, డైరెక్టర్లు పేరాల శ్రీవిద్య తదితరులు అధికవడ్డీలు ఆశచూపి, అమాయకుల నుండి దోచుకున్న డబ్బును తిరిగి ఇప్పించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా కూనంనేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ అగ్రిగోల్డ్, సహార వంటి అనేక పెద్దపెద్ద సంస్థలు సైతం అమాయక ప్రజలను మోసం చేశాయని గుర్తు చేశారు. ప్రైవేట్ చిట్‌ఫండ్‌ల మోసాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు మాట్లాడుతూ 2009లో ప్రారంభ మైన అక్షర చిట్‌ఫండ్ పది సంవత్సరాలు నమ్మకంగా పనిచేస్తూ గత ఐదు సంవత్సరాల నుండి పెట్టుబడి పెట్టిన వారికి డబ్బులు ఇవ్వకుండా సీనియర్ సిటిజన్స్‌ను, మహిళలను, చిన్న మధ్యతరగతి వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# వడగండ్ల వానకు 14,956 ఎకరాల్లో పంట నష్టం

### త్వరలో నష్టపరిహారం చెల్లింపు

### జూన్ తొలి వారంలో విత్తన కార్యక్రమం

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన వడగండ్ల వానలకు 14,956 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో దెబ్బతిన్న పంటకు త్వరలో పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత నెలలో కురిసిన వడగండ్ల వానలకు 8,408 ఎకరాలలో పంట నష్టం జరిగిందని, అలాగే ఈ నెల 3 నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా చెదురుమదురు వర్షాలకు, వడగండ్ల వానకు, ఈదురు గాలులకు మిగిలిన నష్టం జరిగిందని, దీనిపై ప్రాథమిక నివేదికను అధికారులు సమర్పించారన్నారు. కాగా గ్రామ గ్రామానికి వ్యవసాయ యూనివర్సిటీ నాణ్యమైన విత్తనం అనే నూతన కార్యక్రమాన్ని జూన్ మొదటి వారంలో ప్రారంభిస్తామని వెల్లడించారు. దీనికి సంబంధించి సచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12,000 గ్రామాలలోని ప్రతి గ్రామం నుండి మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు ఈ పథక కింద సీడ్ పంపిణీ చేస్తామన్నారు.

సుమారుగా 2,500 నుం డి 3 వేల క్వింటాళ్ళ వరి, కంది, పెసర, మినుము మరియు జొన్న విత్తనాన్ని దాదాపు 40 వేల మంది రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. దీంతో వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలోని రైతులందరికీ నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంటుందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి పరచిన విత్తనాల్లో ప్రాముఖ్యం కలిగిన రకాలను రైతులకు అందించడం ద్వారా వారి స్థాయిలోనే నాణ్యమైన వాటిని ఉత్పత్తి చేసుకొనే విధంగా ప్రోత్సహించవచ్చన్నారు. ఇందువల్ల రైతాంగం నకిలీ విత్తనాల మోసాల బారినుండి రక్షి ంచబడటమే కాకుండా. నాణ్యమైన విత్తనం ద్వారా 10 నుండి 15 శాతం దిగుబడి అదనంగా పెరిగే అవకాశాలున్నాయని చెప్పారు. ఇదే సమయంలో రైతుకు నికర ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ డైరక్టర్ డాక్టర్ బి. గోపి, వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ జానయ్య, విత్తన సంచాలకులు డాక్టర్ నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

TN No.: 01/2025-26/SE (WS)/EE-III(WS-M)/DB-III, Dt: 08.04.2025

No. of Works : 1, Value of Work : Rs.57.02 Lakhs

Downloading Starting Date : 10-04-2025

Tender Closing Date : 25-04-2025

Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o EE (WS) Cell No.: 9912255228. For Commissioner

**ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED**

Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007

Mktg/M6/0888/ICDS/FP.Oil Tender/Jul 25 to Sep 25 Dt : 10.04.2025

**TENDER NOTICE**

BIDS ARE INVITED FROM THE ELIGIBLE BIDDERS FOR SUPPLY OF 1362 KLS OF FORTIFIED EDIBLE P.OIL WITH VITAMIN A & D IN ONE (1) LITRE & HALF (1/2) LITRE WITH SECONDARY PACKING SHALL BE 12/16 LITER POUCHES IN 1 CARTON TO ALL MLS POINTS OF THE THREE ZONES COMPRISING OF 26 DISTRICTS IN ANDHRA PRADESH FOR DISTRIBUTION UNDER ICDS/THR SCHEME FOR THE MONTHS OF July 2025 to Sep 2025 THROUGH NCDEX e-Markets Limited (NeML) PLATFORM

Andhra Pradesh State Civil Supplies Corporation Ltd invites Short Tenders for supply of 1362 KLs of Fortified Edible P.Oil with Vitamin A & D in One (1) Litre & Half (1/2) Litre with Secondary Packing shall be 12/16 Liter Pouches in 1 Carton to all MLS Points of the three zones comprising of 26 Districts in Andhra Pradesh.

All the interested bidders may visit www.apscscl.in & www.neml.in to view and download tender documents at free of cost.

Interested bidders need to register in portal as vendor i.e., in NCDEX e Markets Limited Contact: Tel: 9962059599 or 9032429420 or 9885549722 and Email: askus@neml.in.

Last date for registration and completion of formalities for the e-auction shall be up to 24.04.2025 up to 5.00 pm and the tentative date of online e- auction through NCDEX e-MARKETS LIMITED (NEML) platform would be 26.04.2025 at 11 am onwards.

Sd/- VC & MANAGING DIRECTOR

తెలంగాణ ప్రభుత్వం

**చెన్నూర్ మునిసిపల్ కౌన్సిల్ యొక్క కార్యాలయం, మంచిర్యాల జిల్లా**

నెం. E1/MCC/EOI/533/2025 డ్రాఫ్ట్ - ఆసక్తి వ్యక్తీకరణ (EOI) తేది: 10.04.2025

చెన్నూర్ మునిసిపాలిటీ కమిషనర్, మునిసిపాలిటీచే TUFIDC, DMFT, SDF, సాధారణ నిధి మరియు ఏ ఇతర నిధుల క్రింద చేపట్టే అన్ని రకాల అభివృద్ధి పనుల కొరకు కన్సల్టెన్సీల కొరకు ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి గల సంస్థలు ఫైనాన్షియల్ ఆఫర్‌తో సహా మరియు క్రింది అవశ్యక డాక్యుమెంట్‌లతో వారి ఆసక్తి వ్యక్తీకరించవలసినదిగా కోరుతున్నారు. కన్సల్టెంట్‌లు, చెన్నూర్ మునిసిపాలిటీ కమిషనర్ పేరిట తీసిన రూ.5000/- డిమాండ్ డ్రాఫ్ట్‌ను దాఖలు చేయవలెను. షెడ్యూల్ జారీ కొరకు చివరి తేదీ: 16.04.2025 సమయం మ.01:00గం. డిమాండ్ డ్రాఫ్ట్ రూ.5,000తో, సీల్ చేసిన ఆసక్తి వ్యక్తీకరణ కవర్‌లు స్వీకరణకు చివరి తేదీ: 16.04.2025 సమయం మ.3.00గం. కన్సల్టెంట్‌లు లేదా అధీకృత వ్యక్తుల సమక్షంలో ఆసక్తి వ్యక్తీకరణలు తెరువబడును. నిబంధనలు: 1. EOI యొక్క నిబంధనలను తప్పక అంగీకరించవలెను. 2. ఈ స్వభావ తరహా పనులలో అనుభవం గల కన్సల్టెంట్‌లు మాత్రమే పరిగణించబడతారు. 3. కన్సల్టెంట్ ఏరాష్ట్రంలో ఏ విభాగంలో అయినా జాబితాలో తప్పక వుండవలెను. 4. DPR నిర్దేశించబడిన కాలంలో తయారు చేయబడి మరియు డిపార్ట్‌మెంట్‌చే ఆమోదం పొంది వుండవలెను. 5. DPRలు డిపార్ట్‌మెంట్‌చే సూచించబడిన చెక్ లిస్ట్ ప్రకారం, మొత్తం సమాచారం మరియు మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం తయారు చేయబడవలెను. 6. సీల్డ్ టెండర్‌లను అంగీకరించడం లేదా తిరస్కరించడానికి, చెన్నూర్ మునిసిపాలిటీ కమిషనర్‌కు అన్ని అధికారాలు ఉన్నాయి. 7. చెన్నూర్ మునిసిపాలిటీ, కమిషనర్ పేరిట తీసిన రూ.5,000 కొరకు డిడి (వ్యక్తిగతం)తో సహా EOI దాఖలు చేయవలెను. 8. కన్సల్టెంట్‌లచే కోట్ చేయబడిన రేట్, మొత్తం అంచనా వ్యయం యొక్క పర్సంటేజ్ (%)లో ఉండవలెను. ఏ ఇతర వివరాలకైనా, పనివేళలలో చెన్నూర్ మునిసిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్‌ను సంప్రదించవలెను. కాంటాక్ట్ మొబైల్ నం. కమిషనర్ (9121151760), మునిసిపల్ ఇంజనీర్ (8919018994).

సం/-. మునిసిపల్ కమిషనర్, చెన్నూర్ మునిసిపాలిటీ.

DIPR.NO. 246-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 10.04.2025

# 22న నీల్‌సెట్స్‌లోకి ఎన్‌టిఆర్ ..

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, మావెరిక్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి ఎన్‌టిఆర్‌నీల్ అని వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఈ ప్రాజెక్ట్ మీద ఇప్పటికే అంచనాలు ఆకాశంన్నంటేశాయి. ఈ క్రేజీ ప్రాజెక్ట్ చిత్రీకరణ ఇటీవల హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఘనంగా ప్రారంభమైంది. ఈ మూవీ సెట్స్‌లోకి ఎన్‌టిఆర్ ఎంట్రీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అభిమానుల ఎదురు చూపులకు తెర దించుతూ మేకర్లు అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఏప్రిల్ 22 నుంచి సెట్స్‌లోకి




ఎన్టీఆర్ అడుగు పెడుతున్నారు. ఏప్రిల్ 22 నుంచి ఎన్టీఆర్ మీద దర్శకుడు ప్రశాంత్ నీల్ అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించబోతోన్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రాబోతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం మరియు ఇతర భాషలలో విడుదల కానుంది. బ్లాక్ బస్టర్ చిత్రాలను అందిస్తూ సక్సెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రశాంత్ నీల్, ఈ ప్రాజెక్ట్‌కి భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఇమేజ్‌ను మరింత పెంచేలా ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరి కృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి భువన్ గౌడ సినిమాటోగ్రఫర్‌గా, రవి బస్రూర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ మూవీకి ప్రొడక్షన్ డిజైనర్‌గా చలపతి వర్క్ చేస్తున్నారు. నటీనటులు: మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్

సాంకేతిక బృందం: బ్యానర్లు: మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్,
నిర్మాతలు: కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ యెర్నేని,
రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు
రచన, దర్శకత్వం: ప్రశాంత్ నీల్
ప్రొడక్షన్ డిజైన్: చలపతి.

# 'పోలీస్ వారి హెచ్చరిక' నుంచి ప్రేమగీతం..

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ పోలీస్ వారి హెచ్చరిక చిత్రం నుంచి ఒక వినూత్నమైన ప్రేమగీతం ఆవిష్కరణ జరిగింది. ఈ సినిమాలో విలన్లు ప్రేమగీతాలు పాడుకునే విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ పాటను నటకిరీటి రాజేంద్ర ప్రసాద్



గ్రాండ్‌గా లాంచ్ చేశారు. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, సాధారణంగా సినిమాల్లో హీరోహీరోయిన్లు ప్రేమగీతాలు పాడుకుంటారు. కానీ, ఈ సినిమాలో విలన్లు డ్యూయెట్‌లు పాడుకోవడం ఒక వెరైటీ కాన్సెప్ట్. ఈ సినిమా విడుదలైన తర్వాత విలన్లకు కూడా డ్యూయెట్‌లు పెట్టే ట్రెండ్ మొదలవుతుందని నానమ్మకం. ఇలాంటి సరికొత్తపాటను ఆవిష్కరించే అవకాశం రావడం నాకు సంతో షంగా ఉంది" అని అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ, పోలీస్ వారి హెచ్చరిక సినిమా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాం. త్వరలో సెన్సార్ పనులు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నాం" అని తెలిపారు. నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ, ఈ సినిమాను తెలుగురాష్ట్రాల్లో వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో రిలీజ్ చేసేందుకు ప్లాన్‌చేస్తున్నాం. ప్రేక్షకులకు ఈ చిత్రం ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. నటినటులు: సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, గిద్దేష్, శుభలేఖ సుధాకర్, షాయాజీ షిండే, హిమజ, జయ వాహిని, శంకరాభరణం తులసి, ఖుషి మేఘన, రుచిత, గోవిందా, హనుమ, బాబురామ్ తదితరులు. కెమెరా: నళిని కాంత్, మ్యూజిక్: గజ్వేల్‌వేణు, ఎడిటర్:షార్వాణి శివ, పబ్లిసిటీ స్టిల్స్: శ్రీకాంత్ భోక్రె, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్: హనుమంత రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్.పి. సుబ్బారాయుడు, ప్రొడ్యూసర్: బెల్లి జనార్దన్.



# 'నారి నారి నడుమ మురారి' ఫస్ట్ సింగిల్

చార్మింగ్ స్టార్ శర్వా హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారి నారి నడుమ మురారి. సామజవరగమన ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. అనిల్ సుంకర ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రంలో సాక్షివైద్య, సంయుక్త కథానాయికలుగా నటించారు. ఇప్పటికే, సినిమా నుండి ఫస్ట్‌లుక్, ఇతర పోస్టర్లు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ సినిమా ఫస్ట్ సింగిల్ దర్శనమే రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ దర్శనమే కోసం క్లాసిక్ మెలోడీని ఫ్రెష్ బీట్స్‌తో అద్భుతంగా కంపోజ్‌చేశారు. మనసుని కట్టిపడేసే ట్రాక్ ఇది. యాజిన్ నిజార్ వోకల్స్ పాటను మరో స్థాయికి తీసుకెళ్తాయి, అతని వాయిస్ మెస్మరైజ్ చేసింది. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శర్వా ఎమోషన్స్ అద్భుతంగా వర్ణిస్తుంది. స్క్రీన్‌పై శర్వా చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. సంయుక్త అందంగా కనిపిస్తుంది. శర్వాతో మ్యాజికల్ కెమిస్ట్రీని పంచుకుంటుంది. వారు తమ ప్రేమకథను ప్రేక్షకులను అలరించే విధంగా పెర్ఫామ్ చేశారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్, యువరాజ్ సినిమాటోగ్రఫీ నిర్వర్తిస్తున్నారు. భాను బోగవరపు కథను రాశారు. నందు సావిరిగణ సంభాషణలను అందించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.

# 'హిట్: ది థర్డ్ కేస్' సాంగ్ రిలీజ్

నాచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్' మ్యూజిక్ ప్రమోషన్స్ లీడ్ పెయిర్ రొమాంటిక్ సాంగ్‌తో ప్రారంభమయ్యాయి. నాని, శ్రీనిధి శెట్టి ఈ పాటలో డాజ్లింగ్ కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనాని మస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. మేకర్స్ సెకెండ్ సింగిల్ అబ్కీ బార్ అర్జున్ సర్కార్ రిలీజ్ చేశారు. ఈ పాట అర్జున్ సర్కార్ పాత్రకు ప్రాణం పోసింది. ఇది అతని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది, ఈ సాంగ్ అతని ఫెరోషియస్ ఎనర్జీని సూచిస్తోంది. అతను తన శత్రువులకు పీడకల, తప్పుకు ప్రతీకారం తీర్చుకునే కఠినమైన తత్వాన్ని కలిగి ఉంటాడు. కృష్ణకాంత్ రాసిన సాహిత్యంతో అతని పాత్ర సారాంశాన్ని పాట ద్వారా అద్భుతంగా చూపించారు. మిక్కీ జె మేయర్ ఆకట్టుకునే ట్రాక్‌ను, ఎలక్ట్రిఫైయింగ్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజ్‌చేశారు, అనురాగ్ కులకర్ణి డైనమిక్ వాయిస్ సాంగ్‌ని మరోస్థాయికి తీసుకెళుతుంది. నాని కమాండింగ్ ప్రజెన్స్, సాంగ్‌లో ఇంటెన్స్ ఎనర్జీని నింపుతుంది. అర్జున్ సర్కార్ ఎసెన్స్‌ని కంప్లీట్‌గా ప్రజెంట్ చేసే అడ్రినలిన్‌చార్జ్ యాంథమ్‌ని క్రియేట్ చేస్తోంది. ప్రతి మూమెంట్‌ని అద్భుతంగా తీర్చిదిద్దాడు, కార్తీక శ్రీనివాస్ ఆర్



ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఏప్రిల్ 14న ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ పాట ద్వారా అనౌన్స్ చేశారు. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న విడుదలకు సిద్ధమవుతోంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్. రఘునాథ్ వర్మ
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.




# 'ప్రాజెక్ట్ క్రూసియల్ రోల్'లో టబు

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స్ పావు గ్రాండ్‌గా నిర్మిస్తారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్.



ఎక్సయిట్మెంట్ పెంచుతూ, యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్‌కి పాపుల రైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు. ఈ సినిమా జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: విజయ్ సేతుపతి, టబు, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, చార్మి కౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్ సిఇఒ విషు రెడ్డి, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'అర్జున్ S/O వైజయంతి' ముచ్చటగా బంధాలే సాంగ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా, విజయశాంతి హీరో తల్లిగా కీలక పాత్ర పోషిస్తుంది. తల్లీ కొడుకుల అనుబంధం సినిమా ప్రధానాంశం. ఈరోజు, చిత్తూరులో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో సినిమా సెకండ్ సింగిల్ ముచ్చటగా బంధాలే సాంగ్‌ని లాంచ్ చేశారు. స్టార్ కంపోజర్ బి అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ముచ్చటగా బంధాలే, కళ్యాణ్ రామ్, విజయశాంతి తల్లీ కొడుకుల భావోద్వేగ అనుబంధంను సున్నితంగా చిత్రీకరించిన మేలోడిక్ మాస్టర్ పీస్. రఘు రామ్ సాహిత్యంతో కూడిన ఈ పాట తల్లి స్వభావాన్ని హైలైట్ చేస్తుంది, ఆమె తన కొడుకు విజయం సాధించాలనే కలలను సాకారం చేసుకుంటూ, అతనికి నిరంతరం ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అదే సమయంలో, కొడుకు తన తల్లిని సంతోషంగా, గర్వంగా ఉంచేందుకు ఎంతో ప్రయత్నిస్తాడు. తల్లికొడుకుల బంధంతో పాటు, ఈ పాట కళ్యాణ్ రామ్ ప్రేమ వైపు ఒక గ్లింప్స్ అందిస్తుంది, సాయి మంజ్రేకర్‌తో అతని సున్నితమైన రిలేషన్‌ని పాటకు అదనపు ఎమోషన్‌ని జోడిస్తుంది.



హరిచరణ్ సోల్ ఫుల్ వాయిస్ ఈ పాట ఒక మ్యాజిక్‌ని క్రియేట్ చేసింది, మొత్తంమీద, ముచ్చటగా బంధాలే తల్లి కొడుకుల బంధానికి హృదయపూర్వక నివాళి. ఈ చిత్రానికి సోహైల్ ఖాన్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ప్రముఖ పాత్రల్లో కనిపిస్తారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రామ్ ప్రసాద్, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే: శ్రీకాంత్ విస్సా. ఇప్పటికే హ్యూజ్ సెన్సేషన్ సృష్టిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కానుంది.

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి
నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు
సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్
బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్
ఎడిటర్: తమ్మిరాజు
సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి
స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా
ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి
యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్
పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్ లాంచ్

మెగాస్టార్ చిరంజీవి మాగ్న మోపస్ విశ్వంభర ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. టీజర్ విడుదలైన తర్వాత ఈ చిత్రం కోసం డిజైన్ చేసిన మెస్మరైజ్ చేసే వరల్డ్‌లోకి ఒక గ్లింప్స్ అందించింది. ప్రతిష్టాత్మక ఎంఎం క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా మేకర్స్ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ అకాడమీ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి స్వరపరిచిన రామ రామ ఏప్రిల్ 12న విడుదల కానుంది. సాంగ్ టైటిల్, పాట పోస్టర్ కూడా రామ రామ భక్తి గీతం అని సూచిస్తున్నాయి. ఈ పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ హనుమంతుడి వేషధారణలో ఉన్న పిల్లలు, బ్యాక్ డ్రాప్‌లో రాముడి గొప్ప విగ్రహం ఉంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాట కోసం సాహిత్యం రాశారు.



తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్ మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభరని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తారు. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డివోపి చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్, ఆశికా రంగానాథ్, కునాల్ కపూర్.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' మీట్ ది ప్రెస్

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచి రాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రిరిలీజ్ ప్రెస్ మీట్‌లో హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మమ్మల్ని సపోర్ట్ చేసిన మీడియా వారికి థాంక్ యు. మీ ద్వారా సినిమాని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడం మాకు ఎప్పుడూ ఆనందం. చాలా మంచి టీంతో కలిసి పని చేసే అవకాశం నాకు దొరికింది. రధన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చాడు. బాల్ రెడ్డి విజువల్స్ చాలా వండర్ ఫల్ వుంటాయి. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్, ప్రొడక్షన్ డిపార్ట్మెంట్, టెక్నీషియన్స్, యాక్టర్స్ అందరూ ఈ సినిమాని వోన్ చేసుకుని సొంత సినిమాలా వర్క్ చేశారు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాతో చాలామంది కొత్తవారు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్ళ పేర్లు చాలా గట్టిగా వినిపిస్తాయి. నితిన్ భరత్ ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు. సరికొత్త స్టైల్‌ని స్క్రీన్‌పై చూపించబోతున్నారు. సందీప్ రాసిన కథ డైలాగ్స్ చాలా రీసౌండ్ చేస్తాయి. భరత్ నితిన్ ఈ సినిమా ద్వారా నాకు బ్రదర్స్ లాగా దొరికారు. మా యూనిట్ మొత్తానికి రాజకుమారి దీపిక. మేము కూడా తనని రాజకుమారి లాగే చూసు కున్నాం. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సపోర్టుతో తొలి అడుగు వేసాం. ఆయన మా సాంగ్‌ని లాంచ్ చేయడం మాకెంతో బలాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా సూపర్ స్టార్ మహేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. మా సినిమా మొట్టమొదటి టికెట్‌ని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పర్చేజ్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాగురించి తెలుసుకుని ఇంటికి పిలిపించి మాట్లాడారు. ఆ సపోర్ట్‌ని మేము మర్చిపోలేం. రామ్ చరణ్ పెద్ది ఫర్ ప్రదీప్ అని చెప్పడం నా అదృష్టంగా భావిస్తున్నాను. షూటింగ్లో చాలా బిజీగా ఉంటూ కూడా మాకు సమయాన్ని కేటా యించి సపోర్ట్ చేసిన రామ్ చరణ్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమా ట్రైలర్‌చూశారు. చాలా హ్యాపీగా ఫీల య్యారు. రామ్ చరణ్ మా అందరితో సరదాగా ఇన్వాల్వ్ అవుతూ టికెట్‌ని ఫస్ట్ టికెట్ ని పర్చేజ్ చేయడం



మాకు ఒక బ్యూటిఫుల్ మెమొరీ. ఎంతో పెద్ద మనసుతో మాకు సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ సో మచ్. ఈ సమ్మర్లో ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా నవ్వుకునే సినిమా ఇది. మాకోసం ఒక్క రెండున్నర గంటలు స్పెండ్ చేయండి. సూపర్‌గా ఎంటర్టైన్ చేస్తాం. ఇది నా ప్రామిస్. మైత్రి మూవీ మేకర్స్ మా సినిమాని రిలీజ్ చేయడం మా బిగ్గెస్ట్ స్ట్రెంత్. వారిస్తున్న సపోర్టుకి మా టీం తరఫున మా టీం అందరి తరపునుంచి థాంక్యూ సో మచ్. మా సినిమా రిలీజ్ ముందే ఓటిటి శాటిలైట్ క్లోజ్ చేసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇంతమంది మా కాన్ఫిడెన్స్‌ని బిల్డ్ చేస్తున్నారంటే తప్పకుండా ఇది ప్రేక్షకులు కూడా నచ్చుతుందని నమ్ముతున్నాం. అందరికీ థాంక్యూ వెరీమచ్ అన్నారు.

# వేసవి తాపం

తీవ్రమైన ఎండలవల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయి. సెలవుల్లో హుషా రుగా ఉండాలంటే ఆనందంగా ఉండే దుకు ఆరోగ్యాన్ని సంరక్షించు కోవాలి. ముఖ్యంగా డీహైడ్రేషన్, ఫుడ్‌పాయిజనింగ్ విషయాల్లో వేసవిలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండా కాలంలో వచ్చే చిక్కులను అధిగ మించాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడమే మేలు.



ఎండాకాలంలో చెమట ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా శరీరం నీళ్లు, మినరల్స్‌ను కోల్పోతుంది. ఇలాంటప్పుడు తగినన్ని మంచినీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ తలెత్తుతుంది. దీంతో తలతిప్పడం, తలనొప్పి, అలసట, చర్మం పొడిబారడం వంటివి బాధిస్తాయి. కాబట్టి దాహంగా అనిపించనప్పటికీ రోజంతా వీలైనన్ని సార్లు నీళ్లు తాగుతూ ఉండాలి. పుచ్చకాయ, కీరదోస, నారింజలాంటివి ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. కెఫీన్, ఆల్కహాల్ మోతాదుకు మించి తీసుకోకూడదు. ఇవి డీహైడ్రేషన్ సమస్యను తీవ్రం చేస్తాయి. ఎండలో బయటికి వెళ్లేటప్పుడు ఓ నీళ్ల బాటిల్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలి. ఎండలో ఎక్కువసేపు ఉంటే చర్మం కందిపోవడం, దద్దుర్లు, చెమటకాయలు సహా ఎన్నో చర్మ సమస్యలు వస్తాయి. అందువల్ల బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి ఎస్‌పిఎఫ్ 30, అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్ అప్లయ్ చేసుకోవాలి. తేలికైన, గాలి ధారాళంగా వచ్చే కాటన్ దుస్తులు ధరించాలి. దీంతో చెమట అంతగా పట్టదు. ఫంగల్ ఇన్ఫెక్షన్లు సోకకుండా చల్లటి నీళ్లతో స్నానం చేయాలి. చర్మం కమిలినప్పుడు చికిత్స కోసం అలోవెరా జెల్ కానీ, ఏదైనా కూలింగ్ మాయిశ్చరైజర్ కానీ వాడాలి. డీహైడ్రేషన్, అధిక చెమట మూత్రం పరిమాణాన్ని తగ్గిస్తాయి. ఇది మూత్రనాళంలో బ్యాక్టీరియా ముప్పును పెంచుతుంది. దీంతో మూత్రనాళ ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. స్త్రీలు మరీ జాగ్రత్తగా ఉండాలి. శరీరం నుంచి టాక్సిన్లు బయటికి వెళ్లడానికి నీళ్లు, ఫ్లూయిడ్స్ తాగుతూ ఉండాలి. పబ్లిక్ టాయిలెట్ ఉపయోగిస్తే ఆ తర్వాత శరీర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మూత్రాన్ని ఎక్కువసేపు ఉగ్గబట్టుకోకూడదు. బ్యాక్టీరియా నివారణ కోసం వదులుగా ఉండే కాటన్ అండర్‌వేర్‌ను ధరించడం మంచిది. ఎండలో ఎక్కువసేపు గడిపితే తలతిప్పడం, వికారం, అధిక చెమటలాంటి సమస్యలు తలెత్తుతాయి. దీంతో చాలామంది వడదెబ్బకు గురవుతారు. ఈ పరిస్థితి రాకుండా ఎండ బాగా ఉండే మధ్యాహ్నం సమయం నుంచి సాయంత్రం వరకు బయటికి వెళ్లకుండా ఉండేలా చూసుకోవాలి. ఇటువంటి కొన్ని కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎండాకాలాన్ని అధిగమించవచ్చు.

**చెలి చిట్కా**

వేడిచేసిన కప్పు పాలల్లో ఒక స్పూను మిరియాల పొడిని కలిపి రెండు పూటలా తీసుకుంటే జలుబు త్వరగా తగ్గుతుంది.

## ఆహారంతో సమతుల్యత

వయసు పైబడినా ఆరోగ్యంగా ఉండేలా చాలా కాలంగా పరిశోధనలు జరుగుతునే ఉన్నాయి. ఎలాంటి దీర్ఘవ్యాధుల బారిన పడకుండా వృద్ధాప్య జీవితాన్ని కొనసాగించేలా ఉండడమన్నది ఎవరికైనా కష్టమైన సమస్యే. తీసుకునే ఆహారం వల్ల ఏమైనా ప్రయోజనం ఉంటుందా అనే దిశగా పరిశోధనలు చేశారు శాస్త్రవేత్తలు. అయితే అందుకు పరిశోధనల్లో పరిష్కారం దొరికిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆహారం వృధ్యాప్యాన్ని ఎలా నిర్ణయిస్తుందో నిర్ధారించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. ఎక్కువ కాలం బ్రతకడం కోసం అని కాకుండా వయసు మీరిన కాలంలో ఆరోగ్యసమస్యలు లేకుండా ఉండేలా జీవించాలనేది అత్యంత ప్రాధాన్యం. సమతుల్య ఆహారం, దీర్ఘాయువు,మెదడు పనితీరుతో సహా మొత్తం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుతుందని నిపుణులు అంటున్నారు. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు మంటను తగ్గించడానికి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి శారీరకవిధులకు మద్దతు ఇవ్వడానికి సహాయపడతాయని చెప్పారు. అందుకు 30 ఏళ్ల లోపు వయసువారిపై చేసిన పరిశోధనలో ఆహారపు అలవాట్లను గమనించినట్లు తెలిపారు. వారు తీసుకున్న ఆహారం వారి 70 ఏళ్ల వయసులోను ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో నిర్ధారించామని వివరించారు. ఈ క్రమంలోనే ఆరోగ్యకరమైన వృద్ధాప్యజీవితం కోసం తీసుకోవాల్సిన సరైన ఆహార విధానాలను గుర్తించినట్లు చెప్పారు. దాన్ని ఆరోగ్యకరమైన సూచికగా నిర్ధారించారు. ఈ విధమైన ఆహారాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కూడా స్పష్టంగా చెప్పారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు, చిక్కుళ్లు, ఆరోగ్యకరమైనకొవ్వులు తదితరాలు మంచివని చెప్పారు. అదేసమయంలో నాణ్యమైన మాంసం, ప్రాసెస్ చేసిన ఆహారాలు, శుద్ధిచేసిన ధాన్యాలు, అధిక సోడియం తదితరాలను నివారిస్తే మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలను పొందగలరని అన్నారు.



ఈ ఆహారపు అలవాట్లకు కాస్త దగ్గరగా ఉన్నవారు 70లలో మెరుగైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకున్నట్లు వివరించారు. ఇలాంటి కొన్ని ఆరోగ్యసూత్రాలు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించేందుకు సహకరిస్తాయి. అందుకోసం వివిధ రకాల రంగురంగుల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, అసంతృప్త కొవ్వులు తదితర ఆహారపు అలవాట్లు ప్రాధాన్యత ఇస్తే 70లలో ఏ చీకు చింతా లేకుండా హాయిగా ఉండవచ్చునని పరిశోధకులు స్పష్టం చేశారు.

## నిస్సత్తువకు కివీ నీళ్లు

సపోటా, ద్రాక్ష, కమలా ఇలా ఆయా కాలాల్లో దొరికే పండ్లు నానబెట్టిన నీళ్ల గురించి తెలుసు కదా. కివీ వాటర్ కూడా ఆరోగ్యపరంగా ఉపయోగపడుతుంది. తాజా ఉండే నాలుగు కివీ పండ్లను తీసుకుని పైన చెక్కు తీసి వాటర్ జగ్గులో లీటర్ నీళ్లు తీసుకోవాలి. కివీ పండ్లను చక్కటి ముక్కలుగా కట్‌చేసుకుని పెట్టుకోవాలి.



వాటిలో కొన్ని పండ్ల ముక్కలను తీసుకుని మెత్తగా చేసి నీళ్లలో కలపాలి. ఆ నీళ్లలో కొన్ని తాజా పుదీనా ఆకులను నలిపి వేయాలి. ఆ నీటిని ఒక గంట పాటు పక్కన పెట్టాలి. తర్వాత వాటిని చల్లగా కావానుకుంటే కొంతసేపు ఫ్రిజ్‌లో పెట్టి తీసి ఆతర్వాత అయినా తాగవచ్చు. కివీ పండ్లు కచ్చావి కాకుండా మరీ పండిపోయినవి కాకుండా పక్వానికి వచ్చిన పండ్లను ఎంచుకుంటేమంచిది. వీటిని రాత్రి ఫ్రిజ్‌లో పెట్టి, ఉదయం తీసి ఇలా తయారుచేసుకోవచ్చు. ఈ నీళ్ల తాగటం వల్ల అజీర్తి బాధ తొలగుతుంది. ఆకలి మందగింటం లాంటి సమస్యలు రావు. బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. రోగనిరోధకశక్తి పెంచుతుంది. శరీరంలో చేరిన విషపదార్థాలను హరిస్తుంది. శక్తి చేకూరుతుంది. నిస్సత్తువ తగ్గుతుంది. రక్తపోటు క్రమబద్ధంగా ఉంటుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం ఉండదు. కంటిచూపు మెరుగవుతుంది. ఎముకలకు పటుత్వం చేకూరుతుంది. కివి పండ్లు చేర్చిన నీరు రుచిగా ఉంటుంది. కాబట్టి పిల్లలు కూడా ఇష్టంగా తాగుతారు.

## గర్విస్తే పతనం తప్పదు!

ధనం సంపాదించటం కోసం మానవులు అనేక పాపాలు, మోసాలు చేస్తుంటారు. సంపాదించిన ధనంతో ఘోరాలు, అకృత్యాలు చేస్తూ ఇతరులకి హాని కలిగిస్తుంటారు. తాము ధనవంతులమనే గర్వంతో విర్రవీగుతూ దరిద్రులను చిన్నచూపు చూస్తుంటారు. అందరూ కాకపోయినా ఈ రోజుల్లో ఇలాంటి వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. అయితే ధనమున్నది చంచలమైనది అది ఒకచోట స్థిరంగా ఉండదు. ఉన్నా కూడా ఒక్కొక్కసారి ఉపయోగపడదు. ఆయువు తీరిన మనిషి కోసం ఎంత ధనం ఖర్చుపెట్టినా వృధా. అలాగే మరణించిన మనిషితో పాటు ధనం వెంట రాదు. ధనంలాగానే అధికారం కూడా చంచలమైనది. అది కూడా ఒకరి వద్ద ఉండదు. అందువల్ల అధికారాన్ని చూసుకుని గర్వపడకూడదు. అధికారాన్ని దుర్వినియోగపరచకూడదు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారం ప్రవర్తించకూడదు. అలా చేస్తే ధనంలాగానే అధికారం కూడా మరికొకరి వద్దకు చేరుతుంది. ఇక బలగర్వంతో ఎగిరెగిరి పడేవారు ఈ కాలంలోనే కాదు పురాణ కాలంలోను ఎంతోమంది ఉన్నారు. తాను భారీ ఆకారం గల దాన్నని బలమైనా దాన్నని తనని ఎవరూ ఏమీ చేయలేరన్న గర్వంతో నీటిలోకి దిగిన గజేంద్రుడు మొసలి బారిన పడి విలవిలలాడాడు. తాము వందమంది సోదరులమని మహా వీరులెందరో తమ పక్షాల ఉన్నారని పంచపాండవులతో యుద్ధం చేసి ఆ యుద్ధంలో బంధుమిత్రులని, సోదరులని పోగొట్టుకుని చివరికి తాను కూడా తొడలు విరిగి దిక్కులేని చావు చచ్చాడు దుర్యోధనుడు. నరులు, వానరులని బలహీనులుగావించి వారితో తలపడిన రావణుడు కూడా దుర్యోధనుడిలానే బంధుమిత్రపరివార సమేతంగా నాశనమయ్యాడు. గర్వం, అహంకారం వంటివి ఎంతటివారినైనా అధోగతిపాలు చేస్తాయని చెప్పటానికి పురాణాల్లో ఇలా ఇంకా ఎన్నో ఉదాహరణలున్నాయి.

**- మిథునం**

## స్వచ్ఛమైన గాలికి ఇంట్లో మొక్కలు

**సీజన్ మారేటప్పటికల్లా అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కువ సమయం ఇంటికే పరిమితం కావడం వల్ల వ్యాధినిరోధక శక్తీ తగ్గుతోంది. అలాకాకుండా ఇంట్లోని వాతావరణమూ ఆరోగ్యకరంగా మారాలంటే.. గది లోపల ఈ మొక్కల్ని పెంచమని సూచిస్తున్నారు నిపుణులు.**

స్వచ్ఛమైన గాలి కోసం ఎక్కడెక్కడికో వెళ్లక్కర్లేదు. మనం ఉన్న చోటే పచ్చని మొక్కను పెంచితే అదే మనకు ప్రాణ వాయువును ఇస్తుంది. అలా గాలిని శుభ్రం చేయడంలో స్పైడర్ ప్లాంట్ ముందుంటుంది. దీన్ని హాలులో ఓ మూలన పెడితే అందంగా కనిపించడమే కాదు.. తగినంత ఆక్సిజన్‌నీ ఇస్తుంది.

ల రబ్బర్ ప్లాంట్ కూడా తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తుంది. గాల్లోని టాక్సిన్లనూ శుద్ధి చేస్తుంది.

ల ఇంటి అలంకరణ ఆకర్షణీయంగా కనిపించేలా చేయడంలనట వెదురుకి మించింది లేదు. మీకున్న స్థలాన్ని బట్టి చిన్న కుండీ నుంచి పెద్ద తొట్టె వరకూ ఎందులోనైనా వెదురుని పెంచేయొచ్చు. దీన్ని ముందుగదిలో ఉంచితే చూడ్డానికీ బాగుంటుంది.

ల పీస్‌లిల్లీ గాలిని శుభ్రం చేయడమే కాదు.. రాత్రిపూట ఆక్సిజన్‌నూ ఎక్కువగా విడుదల చేస్తుందట. అందుకే, దీన్ని హాల్లోనో, పడకగదికి దగ్గరగానో పెడితే సరి.



హాయిగా నిద్రపడుతుంది.

స్నేక్ ప్లాంట్.. సన్నగా, పొడవాటి చారల ఆకులతో కనిపిస్తుంది. ఇది గాల్లోని సూక్ష్మజీవులను నాశనం చేస్తుంది., ఇంటిలోపల వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. పైగా నీళ్ల పోయాల్సిన అవసరమూ ఎక్కువగా ఉండదు. ఇంకేం ఎంచక్కా పెంచుకోవచ్చు.

---

## భక్తుల పాలిట శాంతి ధామం ఆధ్యాత్మికతకు నిలయం

# శ్రీ శుకబ్రహ్మాశ్రమం

**(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)**

తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సువర్ణముఖి తీరార వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో శనివారం నుంచి వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు ఏర్పాట్లును ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షిస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్ని స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన, 112వ జన్మదినోత్సవ వేడుకలు, ఆశ్రమ 75వ వార్షికోత్సవం ఈనెల 11 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. భక్తులు విరివిగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే వారికి అలాగే ఆశ్రమ పీఠాధితపతులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరిగింది. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పట్టణానికి శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన పవిత్ర సువర్ణముఖి నదీ తీరాన ప్రశాంత వాతావరణంలో వెలసిన దివ్యధామం శుకబ్రహ్మాశ్రమం. ఇక్కడ 1950లో ఏర్పేడు మలయాళ సద్గురు శిష్యులు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి ఆశ్రమాన్ని స్థాపించారు. సుమారు 50 ఎకరాల స్థలంలో నిర్మించిన ఆశ్రమం ఎంతో ప్రశాంత వాతావరణంలో సాగుతుంది. ఓ వైపు ధార్మిక కార్యక్రమాలు మరో వైపు సామాజిక కార్యక్రమాలతో పాటు 'గీతా మకరందాన్ని' ప్రపంచ నలుమూలల్లో అన్ని భాషల్లో అందించిన ఘనత సద్గురు విద్యాప్రకాశానందగిరి స్వామిదే అని చెప్పవచ్చు. ఆయన ప్రసంగాలంటే భక్తులకు ఎనలేని ఆశక్తి. ఆయన విద్యావంతుడైనా పండిత పామరులకు అర్థమయ్యేరీతిలో సులభశైలిలో వాడక భాషలో తాను చెప్పదల్చుకున్నది స్పష్టంగా క్లుప్తంగా అందించేవారు. 1948 వరకు మళయాళ స్వామి ఆశ్రమం వ్యాసాశ్రమంలో సాధువుగా మళయాళ సద్గురు శిష్యుడుగా కొనసాగిన ఆయన తరువాత గురోపదేశంతో పవిత్ర సువర్ణముఖి తీరాన ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయన 'మానవ సేవే మాధవ సేవ అనే'నినాదంతో తమ ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్ని చేపట్టారు. ఆశ్రమాలే సన్మార్గానికి మార్గదర్శకాలని ఆయన సమాజానికి చాటిచెప్పారు. పట్టణానికి సుమారు కిలో మీటర్‌దూరంలో వెలసిన శుకబ్రహ్మాశ్రమంలో గురుకులాలు, సంస్కృత పాఠశాలల్ని ఏర్పాటు చేశారు. అలాగే మానవునికి అన్ని అంగాల కన్నా కన్ను మిన్న అని భావించిన ఆయన భక్త కన్నప్ప



కంటి ఆసుపత్రిని 1994లో ప్రారంభించారు. అప్పటి నుంచి సుమారు లక్షాలాది మంది నిరుపేదలకు ఆయన చూపును ప్రసాదించిన ఘనత దక్కింది. ఏ వైద్యసదుపాయం లేని రోజుల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు.

# జనాభా ప్రాతిపదికన నిధులివ్వాల్సిందే!

### - కేంద్ర హోంశాఖ కార్యదర్శికి ఎపి ప్రభుత్వం స్పష్టీకరణ

**విజయవాడ,ఏప్రిల్10,ప్రభాతవార్తప్రతినిధి:** సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి నిధులతోనే ఏర్పాటు చేసినందున జనాభా ప్రాతిపదికన వాటిని పంపిణీ చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటిపోయినా ఇప్పటికీ ఆస్తులు పంపకాలు పూర్తిస్థాయిలో జరగలేదు. విభజన చట్టం ప్రకారం 9వ షెడ్యూల్‌లో ఉన్న ఆస్తులను జనాభా ప్రాతిపదికన పంపకాలు చేపట్టాలని కేంద్ర హోంశాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ ఆస్తులన్నీ ఉమ్మడి నిధులతోనే ఏర్పాటు చేసినందున ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. ఇప్పటి లెక్కల ప్రకారం ఆ ఆస్తుల విలువ 21 వేల కోట్లకు పైగానే ఉందని, అందులో 14 వేల కోట్లు ఏపీకి ఇవ్వాలని తేల్చి చెప్పింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ కార్యదర్శికి స్పష్టం చేసింది. ఉమ్మడి ఏపీ విభజన అంశాలపై ఢిల్లీలోని కేంద్రహోంశాఖ కార్యాలయంలో కీలక సమావేశం జరిగిన నేపథ్యంలో సమావేశంలోని అంశాలపై ఏపీ సీఎంవో నుంచి సమాచార పత్రాన్ని విడుదల చేసింది. హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ సీఎస్‌లు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా పరిష్కారం కాని ప్రధానాంశాలపై అధికారులు చర్చించారు. విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైనా ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. ఇటీవల కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఎఎస్ అధికారి గోవింద్ మోహన్ తొలిసారి ఏపీ విభజన చట్టంపై సమీక్ష చేపట్టారు. దాదాపు రెండు సంవత్సరాల తర్వాత విభజన చట్టం అమలుపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి అధ్యయనం చేస్తూ చర్చలు జరిపారు. రాష్ట్ర విభజన చట్టం 9, 10 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజన, ఆస్తులు, అప్పుల పంపకాలపై ఎక్కువ చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఉన్నాయన్నట్లు వెల్లడించారు. వాతావరణం సానుకూలంగా ఉన్నప్పుడే సమస్యలు కూడా త్వరగా పరిష్కారం అవుతాయని అధికార వర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్లోని సంస్థలను విడివిడిగా కాకుండా అన్నింటినీ ఒకేసారి పంపిణీ చేయాలని కోరింది. గతంలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన ఫిబ్రవరి 3న ఇరురాష్ట్రాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆస్తుల పంపకాల గురించి గట్టిగానే తేల్చి చెప్పారు. విశ్రాంత ఐఎఎస్ షీలా బిడే నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఏపీఎస్ఎఫ్‌సీ మినహా మిగిలిన 90 సంస్థల విభజనకు సిఫార్సు చేసింది. 24 వేల 19 కోట్ల విలువైన ఆస్తులను జనాభా ప్రాతిపదికన 58:42 నిష్పత్తిలో పంచాలని సీఎస్ కేంద్ర హోంశాఖకు తెలియజేశారు. అందులో ఏపీ వాటా కింద 14 వేల 2 కోట్లు వస్తాయని స్పష్టం చేశారు. అయితే తెలంగాణ మాత్రం 21 వేల 28 కోట్లు అడిగింది. నిపుణుల కమిటీ మాత్రం ఏపీకి 7 వేల 127 కోట్లు, తెలంగాణకు 16 వేల 891 కోట్లు పంచాలని సిఫార్సు చేసింది. 9వ షెడ్యూల్‌లోని ఆస్తులన్నీ అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి నిధులతో సృష్టించినవే కాబట్టి వీటిని జనాభా నిష్పత్తిలో పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోరారు. నిపుణుల కమిటీ సిఫార్సుల్లో పేర్కొన్న 53 కంపెనీలు/ కార్పొరేషన్ల విభజన వరకు మాత్రమే ఇప్పటి వరకు ఒప్పందం కుదిరిందని. మరో 15 కంపెనీలు /కార్పొరేషన్లకు సంబంధించి చేసిన సిఫార్సులను తెలంగాణ ప్రభుత్వం అంగీ కరించింది తప్పితే ఏపీ అంగీకరించలేదని తెలిపారు. మిగిలిన 22 కంపెనీలు/ కార్పొరేషన్లపై నిపుణుల కమిటీ సిఫార్సులను తెలంగాణ అంగీకరించలేదు. ఇప్పుడు రెండురాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన 53 కంపెనీలు/ కార్పొరేషన్ల విలువ కేవలం 187 కోట్లు మాత్రమే కాగా, 15 కంపెనీలు,.కార్పొరేషన్ల విలువ 4,389 కోట్లుగా ఉంది. తెలంగాణ అంగీకరించని 21 కంపెనీలు,కార్పొరేషన్ల విలువ ఏకంగా 19 వేల443 కోట్లు గా ఉంది. ఇరురాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన 53 సంస్థల విలువ చాల తక్కువగా ఉంది. అన్ని సంస్థల సమస్యలనూ ఒకే సారి పరిష్కరించడం మంచిదని సీఎస్ కేంద్ర హోంశాఖకు తెలిపారు. 2014- 15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తెలంగాణ వాటా కింద ఏపీ నుంచి 495.21 కోట్లు రావాల్సి ఉందని తెలంగాణ సీఎస్ కోరగా రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాల్సిన కేంద్ర ప్రాయోజిత పథకాల వాటాను, అలాగే ఉమ్మడి సంస్థలపై ఇరురాష్ట్రాలు పెట్టిన ఖర్చుల లెక్కలను త్వరగా తేల్చాలని కాగ్‌కు లేఖ రాయనున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి హామీ ఇచ్చారు. అలాగే విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరగా ప్రారంభించాలని రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి రెండేళ్ల సమయం పడుతుందని రైల్వే అధికారులు బదులిచ్చారు. తాత్కాలిక ప్రాతిపదికపై అయినా ప్రారంభించాలని కేంద్రం హోంశాఖ కార్యదర్శి రైల్వే అధికారులకు సూచించారు.

హైదరాబాద్‌అమరావతి మధ్య హైస్పీడ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి తక్షణం డీపీఆర్ తయారు చేయాలని ప్రభుత్వ ప్రధాని కార్యదర్శి విజ్ఞప్తి చేయగా దీశిళి తయారీతోపాటు ఈ ప్రాజెక్ట్‌కు సూత్రప్రాయ ఆమోదముద్ర వేసే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర హోంశాఖ రవాణాశాఖ అధికారులను కోరింది. అలాగే హైదరాబాద్ విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారిని ఆరువరుసలుగా విస్తరించే అంశంపైనా ఈ సమావేశంలో చర్చించారు. దీనికి సంబంధించిన దీశిళి మొదలుపెట్టామని, ఇప్పటికే రైట్ ఆఫ్ వే అందుబాటులో ఉన్నందున అదనంగా భూసేకరణ చేయాల్సిన అవసరం లేదని కేంద్ర రహదారి, రవాణాశాఖ కార్యదర్శి స్పష్టం చేశారు. దీంతో హోంశాఖ కార్యదర్శి ఈ విస్తరణ పనులను వేగవంతం చేయాలని సీఎస్ సూచించారు. విదేశీ సంస్థల నుంచి ఉమ్మడి రాష్ట్రంలో తీసుకున్న అప్పుల వ్యవహారంలో న్యాయ సలహా ప్రకారం వెళ్లాలని హోం శాఖ కార్యదర్శి సూచించారు. దీనికి ఇరు రాష్ట్రాలు తమ అడ్వకేట్ జనరల్ నుంచి అభిప్రాయం తీసుకుంటామని చెప్పగా, త్వరగా తీసుకోవాలని హోం కార్యదర్శి చెప్పినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల ఏజీలు చెప్పే అభిప్రాయానికి అనుగుణంగా తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని వెల్లడించిన హోం శాఖ కార్యదర్శి. విభజన, ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో రెండు రాష్ట్రాలకు హోం కార్యదర్శి కీలక సూచనలు చేసినట్లు సమాచారం. 20 సంస్థలకు సంబంధించిన నిధుల పంపకాల్లో ఉన్న సమస్యలపై ఇరువురు సానుకూల దృక్పదంతో ఉండాలని కేంద్ర హోం కార్యదర్శి తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికారుల స్థాయిలోనే అవకాశం ఉన్నంత వరకు పరిష్కారానికి ప్రయత్నం చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వాధినేతతో చర్చించి కొలిక్కి తీసుకురావాలని సూచించారు. తమకే ఎక్కువ రావాలని ఇద్దరూ పట్టుపడితే, ఇద్దరికీ నష్టం వస్తుందని హితవు పలికినట్లు సమాచారం. ఒకరి అభిప్రాయం మరొకరు కాదని కోర్టుకు వెళితే, కేంద్రంగా తాము ఏమీ చేయలేమని, ఎప్పటికి తేలుతుందో కూడా చెప్పలేని పరిస్థితి రావొచ్చని హోం శాఖ కార్యదర్శి అన్నట్లు సమాచారం. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజక్టులకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

## జయంతి వేడుకలకు ముస్తాబైన కొండగట్టు

**మల్యాల ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లోఈనెల 11 నుండి 13 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, అంజన్న దీక్షలు చేపట్టిన వేలాదిమంది భక్తులు ఉత్సవాల సందర్భంగా కొండగట్టుకు భారీ ఎత్తున తరలి వస్తుంటారు, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో ఇప్పటికే మూడుసార్లు జయంతి ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలతో పాటు ఆలయంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పరిశీలన జరిపి అధికారులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు, వివిధ శాఖల అధికారులు సమన్వయ తో మూడు రోజులు జరిగే జయంతి కి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున ఏర్పాట్లు సిద్ధం చేశారు, ఇప్పటికే తెలంగాణ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు కొండగట్టుకు చేరుకొని స్వామివారి సన్నిధిలో దీక్షలు విరమణ చేపడుతుండగా, జయంతికి హనుమాన్ దీక్ష స్వాము లతోపాటు సాధారణ భక్తులు సుమారు 2 లక్షల పైగానే వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు, 11,21,41 రోజుల దీక్షలు చేపట్టిన భక్తులు తమ మాల విరమణ కొండగట్టు అంజన్న సన్నిధిలో చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది,, ఇందుకోసం తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు తమ దీక్షలను కొండగట్టులో విరమించేందుకు తరలి రానున్నారు, ఇదిలా ఉండగా, జయంతి ఏర్పట్లలో భాగంగా దొంగల మర్రి, దిగువ స్టేజీ , వై జంక్షన్ ల వద్ద స్వాగత తోరణాలను, ఘాట్ రోడ్డు మార్గంలో భక్తులకు అందుబాటులో చలివేంద్రాలు, బొజ్జ పోతున్న ఆలయం వద్ద వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు, అంతే కాకుండా ఆలయంలో ఇప్పుడున్న కెమెరాలకు అదనంగా 68 చోట్ల సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ తోపాటు అవుట్ పోస్ట్ వద్ద నిఘా తో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేశారు, దీక్ష ల విరమణకు వచ్చే స్వాముల తో పాటు సాధారణ భక్తుల రద్దీ కూడా విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున సాధారణ భక్తులకు నేరుగా దర్శనానికి ప్రత్యేకించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా ఏర్పాటు చేశారు, ఆలయ పరిసరాలలో చలువ పందులను ఏర్పాటుతోపాటు,, భక్తులకు అత్యవసర సేవలందించేందుకు వైద్య సిబ్బంది తో శిబిరాలను ఏర్పాటు చేశారు,

ఆట



# బిల్లీ జీన్ కింగ్ కప్‌లో భారత్ తొలి విజయం

## హైదరాబాదీ అమ్మాయి రష్మిక గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో తొలి విజయం చేరింది. తొలి రోజు న్యూజిలాండ్ చేసిలో 1-2తో ఓడిపోయిన భారత్ వెంటనే తేరుకుంది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2-1తో గెలుపొందింది. భారత్‌కు తొలిసారి ప్రతినిధ్యం వహిస్తున్న హైదరాబాదీ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ శుభారంభం అందింది. ప్రపంచ 170వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన లానియానా తారారుడితో జరిగిన తొలిన సింగిల్స్‌లో ప్రపంచ 345వ ర్యాంకర్ రష్మిక 6-2, 6-4తో సంచలన విజయం సాధించింది. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించింది తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసింది. కాగా రెండో మ్యాచ్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మరో హైదరాబాదీ అమ్మాయి యామలపల్లి సహజ మూడో సెట్‌లో గాయం కారణంగా వైదొలగింది. థాయ్‌లాండ్‌కు చెందిన మనాన్‌చాయతో జరిగిన మ్యాచ్‌లో సహజ తొలి సెట్‌ను 3-6తో కోల్పోయింది. రెండో సెట్‌ను టైబ్రేక్‌లో 7-6 (7/3)తో సొంతం చేసుకుంది. మూడో సెట్‌లో సహజ 0-1తో వెనుబడిన దశలో గాయం కారణంగా తప్పుకుంది. ఫలితంగా థాయ్‌లాండ్ స్కోరును 1-1తో సమం చేసింది. ఇక నిర్ణయక మూడో మ్యాచ్‌లో అంకిత రైనా-ప్రార్థన తొంబారే ద్వయం సత్తా చాటుకుంది. థాయ్‌లాండ్ ద్వయం పింగ్ టార్న్-పట్‌చారిన్‌తో జరిగిన డబుల్స్‌లో అంకిత-ప్రార్థన 7-6 (7/3), 3-6, 10-3తో సూపర్ టైబ్రేక్‌లో గెలిచి భారత్‌కు 2-1తో విజయాన్ని ఖరారు చేసింది.



# ఆర్య-రుద్రాంక్ష్ జోడీకి రజతం

## షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత్ ఖాతాలో ఏడో పతకం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో 7వ పతకం చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు 4 స్వర్ణాలు, 2 రజతాలు, ఒక కాంస్యతంలో కలిపి 7 పతకాలతో రెండో స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే అర్జెంటీనాలో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఆర్య బోర్సే-రుద్రాంక్ష్ బాలాసాహెబ్ పాటిల్ జోడీ రజత పతకం సొంతం చేసుకుంది. ఫైనల్లో ఆర్య-రుద్రాంక్ష్ ద్వయం 9-17 పాయింట్ల తేడాతో చైనాకు చెందిన జిఫె వాంగ్-బుహాన్ సాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. కాంస్య పతక మ్యాచ్‌లో భారత్ జంట నర్మద నితిన్ రాజు-అర్జున్ బబూటా 13-17 పాయింట్ల తేడాతో అర్జెంటీనా జంట ఫెర్నాండా రుసో-మార్సెలో జాలియన్ గిటిరెజ్ చేతిలో ఓడిపోయింది. మహిళల ట్రాప్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు నిరాశపరిచారు. నీరూ 115 పాయింట్లతో 12వ స్థానంలో, ప్రగతి దూబే 110 పాయింట్లతో 17వ స్థానంలో, భవ్య త్రిపాఠి 106 పాయింట్లతో 26వ స్థానంలో నిలిచారు. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లోనూ భారత్ షూటర్లు ఎవరూ ఫైనల్‌కు చేరలేకపోయారు. జోరావర్ సింగ్ సంధూ 119 పాయింట్లతో ఏడో స్థానంలో, పృథ్వీరాజ్ 117 పాయింట్లతో 16వ స్థానంలో, లక్షయ్ 115 పాయింట్లతో 21వ స్థానంలో నిలిచారు. అయితే టాప్-6లో నిలిచిన వారు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.



బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

# సింధు శుభారంభం


## ఇంటిదారి పట్టిన ఆకర్షి, అనుపమ, మాళవిక

## పురుషుల సింగిల్స్‌లో ఫైనల్‌కు కిరణ్, ప్రియాన్షు

**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ స్టార్ షట్లర్ పివి సింధు శుభారంభం చేసింది. చైనాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్ సింధు 21-15, 21-19తో ప్రపంచ 36వ ర్యాంకర్, ఇండోనేషియాకు చెందిన ఎస్తర్ నురుమి వోర్దోయోపై గెలిచింది. 44 నిముషాల పాటు సాగిన ఈ పోరులో వరుస గేమ్‌ల్లో విజృంభిన సింధు 19 ఏళ్ల ప్రత్యర్థికి ఏ మాత్రం అవాకశాం ఇవ్వలేదు. ఇక ప్రి క్వార్టర్ ఫైనల్లో సింధు వరల్డ్ నాలుగో ర్యాంకర్ జపాన్‌కు చెందిన అకానె యామగుచితో తలపడనుంది. ఇక ఇతర మ్యాచ్‌ల్లో ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యా, మాళవిక బన్సోద్ ఓటమి పాలై ఇంటిదారి పట్టారు. ఆకర్షి 13-21, 7-21తో నప్రపంచ మూడో ర్యాంకర్, చైనాకు చెందిన హాన్ యూ చేతిలో ఓటమి చెందింది. ఇక అనుమ 13-21, 14-21తో ప్రపంచ 13వ ర్యాంకర్, థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ ఇంతనోన్ చేతిలో పరాజయం పాలైంది. అలాగే మాళిక 14-21, 8-21తో చైనాకు చెందిన గావ్ ఫెంగ్ జై చేతిలో ఓడింది. కాగా పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ ఆటగాళ్లు లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలవగా, కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 18-21, 10-21తో చైనీస్ తైపీకి చెందిన లీ చయ్ హా చేతిలోను, ప్రణయ్ 16-21, 21-12, 11-21తో చైనాకు చెందిన జూ గువాంగ్ లూ చేతిలో పరాజయం చెందారు. కిరణ్ జార్జి 21-16, 21-8తో కజకిస్తాన్‌కు చెందిన దిమిత్రి పనారిన్‌పై, ప్రియాన్షు 29-22, 21-12, 21-10తో థాయ్‌లాండ్‌కు చెందిన వాంగ్ చరోయెన్‌పై విజయం సాధించారు. అలాగే మహిళల డబుల్స్‌లో ప్రియా-శ్రుతి మిశ్రా జోడీ 11-21, 13-21తో చైనా జోడీ షూ యెన్ సంగ్-చైన్ హుయి యూ చేతిలో ఓడింది. పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రూబన్ ద్వయం 21-3, 21-12తో శ్రీలంక జంట మధుక దులంజన, లహిరు వీరసింఘేపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు అర్మత సాధించగా, పృథ్వీ-సాయి ప్రతీక్ జంట 19-21, 12-21తో చైనా ద్వయం చై సింయాంగ్ చైవాంగ్-చీలిన్ చేతిలో ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది.

# కొత్త జట్లలో జోష్

## దంచికొడుతున్న ప్లేయర్లు.. ఫ్రాంచైజీల అంచనాల తారుమారు



**ఢిల్లీ:** వద్దనుకున్న ఫ్రాంచైజీలు అసూయపడేలా పలువురు ప్లేయర్లు దంచి కొడుతున్నారు. ప్రస్తుత ఐపీఎల్ మ్యాచ్‌ల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి జరిగిన వేలంలో పాత ఫ్రాంచైజీలు వద్దని వదిలేసిన వారే ఇప్పుడు తాము చేరిన కొత్త జట్లలో సత్తా చూపుతున్నారు. అంతటితో ఆగకుండా పాత జట్ల నిర్వాహకులు అసూయపడేలా ఆడుతున్నారు. తమ ఆటలో జోష్ పెంచి అదరగొడుతున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ గత ఏడాది టైటిల్ గెలుచుకోగా, ఆ జట్టును నడిపించిన శ్రేయస్ అయ్యర్‌ను మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.26.50 కోట్లకు దక్కించుకుంది. అంతే కాదు సారధ్య బాధ్యతలు ఇచ్చింది. ఇప్పటి వరకు పంజాబ్ మూడు మ్యాచుల్లో రెండింటిలో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో శ్రేయస్ సెంచరీ జస్ట్ మిస్ అయింది. రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. మూడో మ్యాచ్‌లో కాస్త నిరాశపరిచినా, తొలి రెండు మ్యాచుల్లో నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఇక మూడో మ్యాచ్‌లో (రాజస్థాన్‌పై) ఐదు బంతుల్లో 10 పరుగులు చేసి ఔటయ్యాడు. గత సీజన్‌లో 15 మ్యచుల్లో 351 పరుగులు చేసిన అయ్యర్, ఇప్పుడీ ఎడిషన్‌లో మూడింట్లోనే 159 పరుగులు రాబట్టాడు. అలాగే గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన అజింక్య రహానె ఇప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా మారాడు. ఇప్పుడు ఓపెనర్‌గా శుభారంభం ఇస్తున్నారు. నాలుగు మ్యాచుల్లోనే గత సీజన్‌తో పోలిస్తే సగం పరుగులు (123) సాధించాడు. దీంతో ఇప్పుడు సీఎస్కే ఎందుకు వదులుకున్నామోనని బాధపడుతుంది. ఎందుకంటే మిడిలార్డర్‌లో చెన్నైకు సరైన ప్రత్యామ్నాయమే లేకుండా పోయింది. ఇక సూపర్ స్టార్టర్ మిచెల్ ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మిచెల్ మార్ష్ సూపర్ స్టార్ట్‌లను ఇస్తున్నాడు. నాలుగు మ్యాచుల్లో 184 పరుగులు సాధించాడు. డికాక్‌ను కాదని మిచెల్ తీసుకున్న ఎల్‌ఎస్‌జీ జట్టుకు కలిసివచ్చిందని చెప్పాలి. అతడు బౌలింగ్ కూడా మరోసానుకూలాంశం. గత ఏడాది ఢిల్లీ తరఫున ఆడిన అతడు, కేవలం 4 మ్యాచుల్లో 61 పరుగులు చేశాడు. ఆ టీమ్ రిటైన్ చేయడం వల్ల ఇప్పుడు లక్నోలోకి వచ్చి అదరగొడుతున్నాడు. అలాగే దాదాపు ఆరేళ్ల పాటు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన జోస్ బట్లర్‌ను ఈసారి గుజరాత్ టైటాన్స్ తీసుకుంది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచుల్లో తన వంతు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటికే 166 పరుగుల రాబట్టాడు. దీంతో గుజరాత్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఆర్‌ఆర్ టీమ్ ఆలోచించుకునే విధంగా చేస్తున్నాడు. కాగా గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడిన నితీశ్ రాణా కేవలం రెండు మ్యాచులు ఆడి 42 పరుగులు సాధించాడు. ఆ టీమ్ వదిలేయడం వల్ల హర్ట్ అయ్యాడు. ఆ తర్వాత మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ గూటికి చేరాడు. అయితే తొలి రెండు మ్యాచుల్లో ఫెయిల్ అవ్వడం వల్ల విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ రీసెంట్‌గా చెన్నైపై 81 పరుగులు చేశాడు. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. మొత్తానికి ఈ ఐదుగురు ప్లేయర్లను ఎందుకు వదులుకున్నామోనని పాత ఫ్రాంఛైజీలు బాధపడుతుండటం గమనార్హం.



ఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్

# క్వాలిఫయర్‌లో బంగ్లాదేశ్ గెలుపు

## 178 రన్స్ తేడాతో థాయ్‌లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025 టోర్నమెంట్‌లో థాయ్‌లాండ్ చిత్తుగా ఓడింది. 178 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ అఖండ విజయం సాధించింది. లాహోర్‌లో గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 80 బంతుల్లో 101 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో విధ్వంసకర శతకంతో విరుచుకుపడింది. అలాగే షర్మిన్ అక్తర్ 126 బంతుల్లో 94 రన్స్, 11 ఫోర్లు చేసి సెంచరీకి చేరువై అజేయంగా నిలిచింది. ఓపెనర్ ఫర్జానా హక్ 53 పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన పసికూన థాయ్‌లాండ్ బంగ్లా స్పిన్నర్లు ఫహిమ ఖాతూన్ (8.5-1-21-5), జన్నతుల్ ఫిర్దౌస్ (5-3-7-5) చెలరేగడంతో 23.5 ఓవర్లలో 93 పరుగులకే కుప్పకూలింది. థాయ్ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. చనిద 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో బోణీ కొట్టింది.

# రూ.వెయ్యి కోట్ల ల్యాప్‌టాప్ ప్లాంట్

**చెన్నై, ఏప్రిల్ 10:** ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్, చెన్నైకి దగ్గర్లోని ఒరగాడంలో రూ.వెయ్యి కోట్లతో ప్లాంటును ఏర్పాటు చేయనుంది. దీనితో ప్రాంతీయంగా 5వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. ప్లాంట్ నెలకొల్పడానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వంతో కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్లాంటులో ఇతర కంపెనీల కోసం ల్యాప్‌టాప్‌లు, ఆల్ ఇన్ వన్ పర్సనల్ కంప్యూటర్లు మొదలైన వాటిని ఉత్పత్తి చేయనుంది. ఇందులో త్వరలోనే హెచ్‌పి ల్యాప్‌టాప్‌ల తయారీ ప్రారంభమవుతుందని తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి టిఆర్‌బి రాజా తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం 100 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థను నిర్మించడంపై దృష్టిపెట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యం సంతరించుకుంది. డిక్సన్ టెక్నాలజీస్



1993లో ఏర్పాటైంది. శాంసంగ్, షావోమీ, మోట రోలా, బోట్, వన్ ప్లస్ తది తర సంస్థల కోసం కాంట్రాక్ట్ తయారీ సేవలను అందిస్తోంది.

# ట్రంప్‌పై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 10:** భాగస్వామ్య దేశాలపై విధిం చిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మొదటినుంచీ వెనక్కి తగ్గేది లేదంటూ ప్రకటనలు చేసిన ఆయన, ఒక్క చైనా మినహా మిగిలిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పిం చారు. ఈ నేపథ్యంలో అమెరికా స్టాక్ మార్కెట్లు దూసుకెళ్లాయి. అయితే, సుంకాల మినహాయింపు ప్రకటన కంటే ముందు ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్టు వివా దానికి కారణమైంది. ఆయన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారం టూ డెమోక్రట్లు ఆరోపిస్తున్నారు. వివిధ దేశాలపై సుంకాల వాయిదా ప్రకటనకు ముందు ఉదయం డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో అధికారిక హ్యాండిల్ నుంచి కొన్ని పోస్టులు పెట్టారు. బి కూల్: అంతా సక్రమంగా జరుగుతుంది. అమెరికా ఇంతకుముందుతో పోలిస్తే మరింత మెరుగుగ్గా రాణిస్తుంది అని తొలుత ఓ పోస్ట్ పెట్టారు. కాసే పటి తర్వాత కొనుగోలుచేయడానికి ఇదే సరైన సమయం అంటూ మరో పోస్ట్‌పెట్టారు. చివర్లో దీరిగి అని జోడించారు. డొనాల్డ్ ట్రంప్‌మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్‌ను డీజేటీ గా వ్యవ హరిస్తారు. సుంకాలపై ట్రంప్ అనూహ్య నిర్ణయం అక్కడికి కొన్ని గంటల తర్వాత సుంకాలపై డొనాల్డ్ ట్రంప్



తన నిర్ణయం వెలువరించారు. ఈనేపథ్యంలో అమెరికా టెక్ సూచి అయిన నాస్‌డాక్ 12శాతం మేర రాణించింది. ఎస్‌అండ్‌పీ 500సూచి 9.5శాతం, డోజోన్స్ 8శాతం మేర లాభపడ్డాయి. డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన మీడియా కంపెనీ షేర్లు భారీగా పెరిగి 22.67శాతం మేర లాభాల్లో ముగి శాయి. ఈ కంపెనీలో ట్రంప్‌నకు 53శాతం మేర వాటా ఉంది. దీంతో ఆయన వ్యక్తిగత సంపద 415 మిలియన్ డాలర్ల మేరకు పెరిగింది. ఈ మీడియా సంస్థను ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ నిర్వహిస్తున్నారు. కొన్ని గంటల తర్వాత టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చడం, ఆపై అమెరికా స్టాక్ మార్కెట్లు రాణించడం గమనార్హం. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటున్న డెమోక్రట్లు ఈ నాటకీయ పరిణామాలపై డెమోక్రట్ సెనేటర్ ఆడమ్ స్కిఫ్ తొలుత దీనిపై గళమెత్తారు. ట్రంప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని లేదా మార్కెట్ అవతవకలకు పాల్పడ్డా రంటూ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని పేర్కొ న్నారు. తన వ్యక్తిగత ప్రయో జనాల కోసం ఇదంతా చేస్తున్నారంటూ వర్జీనియాకు చెందిన మరో సెనేటర్ టిమ్ కైన్ ఆరోపించారు. మరికొందరు డెమోక్రట్లు సైతం ఇదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ట్రంప్ పోస్ట్‌ను కామర్స్ సెక్రటరీ హోవర్డ్ లుట్నిక్ సమర్థించారు. అమెరికా గొప్ప దేశం అని చెప్పడం ఆయన ఉద్దేశమని పేర్కొన్నారు.

# ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా పతంజలి!

**ముంబై, ఏప్రిల్ 10:** యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ కృషి కారణం గా పతంజలి ఆయుర్వేదం ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కొత్త వ్యూహాలతో ముందుకు వస్తోంది. పతంజలి ఆయుర్వేదం భారతీయ సాంప్రదాయ వైద్యం ఆయుర్వేదాన్ని ప్రోత్సహించే ప్రపంచ శక్తిగా అవతరించింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని వ్యాప్తి చేయాలనే కలను నెరవేర్చడంలో సంస్థ ముఖ్య మైన చర్యలు తీసుకుంటోంది. పతంజలి విదేశాల్లో ప్రజాదరణ పొందటానికి కారణం స్వదేశీ బ్రాండ్‌గా దానికి ఉన్న గుర్తింపు. పతంజలి కంపెనీ కేవలం ఒక వ్యాపారం మాత్రమే కాదని, మొత్తం సమాజం, మానవ సంక్షేమం పట్ల బాధ్యత వహించాలని యోగా గురువు స్వామి రాందేవ్ అన్నారు. ఇప్పుడు అది ఒక ఉద్యమంగా ముందుకు సాగుతోంది. రాందేవ్ మాట్లా డుతూ, పతంజలి ఉత్పత్తులు ప్రజలు సహజ జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత్సహిస్తాయి. విదేశాల్లోని వినియోగ దారులు పతంజలి ఉత్పత్తులను ఎంతగానో ఆదరిస్తున్నారు.

అమెరికా, బ్రిటన్‌లో కూడా..

ప్రపంచంలోని అనేక దేశాలలో కోట్లాది మంది పతంజలి ఉత్పత్తులను ఉపయోగిస్తు న్నారు. ఈ ఉత్పత్తులు ఆధునిక, సేంద్రీయ, సాంప్రదాయ ప్రత్యా మ్నాయాలకు పర్యాయపదంగా మారాయి. పతంజలి ఆరోగ్యం, విద్య, ఆధ్యాత్మికత, మానవ సంక్షేమానికి సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి పెడుతోంది. పతంజలి సేంద్రీయ ద్రావణాల ప్రయోజనాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. పతంజలి అంతర్జాతీయంగా తనను తాను విస్తరించుకుంది. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలలో కూడా తన ఉనికిని పెంచుకోవాలని యోచిస్తోంది. ఇది కాకుండా, దాని ఉత్పత్తులు పతంజలి ఆన్‌లైన్ స్టోర్ నుండి వినియోగదారులకు సులభం గా లభిస్తాయి. పతంజలి ఆయుర్వేద తన ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యం, వెల్నెస్ ను ప్రోత్సహించడానికి చురుకుగా పనిచేస్తోంది. ఇందులో ఆహార పదార్థాలు, మందులు, శరీరసంరక్షణ ఉత్పత్తులు, మూలికావస్తువులు, పుస్తకాలు ఉన్నాయి. మార్కెట్లో లభించే ఇతర రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే తమ ఉత్ప త్తులన్నీ సహజమైనవి, సేంద్రీయమైనవి, సురక్షితమైనవని కంపెనీ పేర్కొంది.





పతంజలి ఉత్పత్తుల ధర, సులభంగా లభ్యత కారణంగా వినియోగదారులు వాటి వైపు ఆకర్షితులవుతున్నారు. పతంజలి ఇటీవల డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా, ఇకామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రపంచంలోని అనేక దేశాలకు తన పరిధిని విస్తరించింది. పతంజలి బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. వ్యాపార భాగస్వామ్యాల ద్వారా కంపెనీ పెద్ద సంఖ్యలో ఖాతాదారులను అభివృద్ధి చేసుకుంది. ఆయుర్వేదం పట్ల ప్రజల్లో కొత్త విశ్వాసం ఏర్పడింది. దీని కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో పతంజలి ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతోంది. పతంజలి ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌ను ప్రారంభించింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో కంపెనీ మొదట రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టింది. భవిష్యత్తులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకుంది. పతంజలి రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా ఈ పార్కును నిర్మించారు. తద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ లభిస్తుంది.

# ఒప్పందంపై తొందరపాటు లేదు.. పియూష్ గోయల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో వస్తు, సేవల ఎగుమతులు 820 బిలియన్ డాలర్లకు చేరినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 6శాతం పెరిగినట్లు తెలిపింది. 2023-24లో ఎగుమతులు 778 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం, 2024-25 ఏప్రిల్-ఫిబ్రవరి మధ్య కాలంలో ఉత్పత్తుల ఎగుమతులు 395.38 బిలియన్ డాలర్ల నుంచి 395.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అలాగే సర్వీసుల ఎగుమతులు 311.05 బిలియన్ డాలర్ల నుంచి 354.90 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎగుమతులు, దిగుమతుల పూర్తి వివరాలను వాణిజ్య శాఖ ఏప్రిల్ 15న విడుదల చేయనుంది.అమెరికా టారాఫ్‌ల విధింపు నేపథ్యంలో ఎగుమతి



ప్రోత్సాహక మండళ్లు, పరిశ్రమ వర్గాలతో వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితుల్లో ఇటీవల తలెత్తిన సవాళ్లను అధిగమించడంలో ఎగుమతి సంస్థలకు తోడ్పాటు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి భరోసా ఇచ్చినట్లు వాణిజ్య శాఖ తెలిపింది. ఎర్రసముద్రం సంక్షోభం, ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కొన్ని సంపన్న ఎకానమీల్లో వృద్ధి నెమ్మదించడం తదితర సవాళ్లు నెలకొన్నప్పటికీ ఎగుమతులు వృద్ధి చెందడం సానుకూలాంశమని ఎగుమతి దారులు, పరిశ్రమను మంత్రి అభినందించారు. వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహించే ఎగుమతి ప్రోత్సాహక మండళ్ల ఈ సమావేశంలో తమ అభిప్రాయాలు, అంచనాలను తెలిపాయి. కష్టకాలంలో ఎగుమతి సంస్థలను ఆదుకునేందుకు ప్రభుత్వం క్రియాశీలక చర్యలు తీసుకోవాలని కోరాయి. అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం విషయంలో సమతుల్యత సాధించడంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని మంత్రి చెప్పారు. దేశానికి ప్రయోజనం కలిగే విధంగా సరైన ఫలితాలను రాబట్టేందుకు ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, అనవసర తొందరపాటు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి పేర్కొన్నారు.

# వాణిజ్యం

## హాస్పిటాలిటీ రంగంలో భారీగా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** భారతదేశంలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. 2028 నాటికి హాస్పిటాలిటీ రంగంలో 1బిలియన్ డాలర్ల పెట్టుబడులు అవచ్చే అవకాశాలు ఉన్నాయి. గత సంవత్సరం దస్త్రశంలో 340 మిలియన్ల విలువైన హోటల్ లావాదేవీలు జరిగాయి. ఇందులో భాగంగా మరో మూడేళ్లలో భారీగా పెట్టుబడులు రానుండటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం లభించనున్నాయి. ఫ్రెంచ్ హాస్పిటాలిటీ దిగ్గజం అకార్ హోటల్స్ 2030 నాటికి భారతదేశంలో 300 హోటళ్లను ప్రారం భించాలని యోచిస్తోంది. అకార్ రెండు దశా బ్దాలకు పైగా భారతీయ విమానయాన సంస్థ ఇండిగో మాతృ సంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. అలాగే దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య మార్కెట్ విభాగాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రెండు



కంపెనీలు ఏర్పాటుచేసిన ఉమ్మడి సంస్థ ద్వారా పోర్ట్‌ఫోలియో నిర్వహించబడుతుంది. అకార్ అనేది ఒక ఫ్రెంచ్ బహుళజాతి హాస్పిటాలిటీ కంపెనీ. ఇది హోటళ్ళు, రిసార్ట్‌లు, వెకేషన్ ప్రాపర్టీలను నిర్వహిస్తుంది. అలాగే ఫ్రాంచైజ్ చేస్తుంది. ఇది యూరప్‌లో అతిపెద్ద హాస్పిటా లిటీ కంపెనీ. ప్రపంచవ్యాప్తంగా ఆరవ అతిపెద్ద హాస్పిటాలిటీ కంపెనీ. ప్రస్తుతం, అకార్‌కు భారతదేశంలో 71 హోటళ్లు ఉన్నాయి. మరో 40 హోటళ్లు నిర్మాణంలో ఉన్నాయి. రెండు ప్రధాన కంపెనీలు దేశంలోని తమ ప్రస్తుత యాజమాన్యంలోని ఆస్తులు, అభివృద్ధి, నిర్వ హణ వ్యాపారాలను ఒకచోట చేర్చి స్వయం ప్రతిపత్తి కలిగిన, సమగ్ర వేదికను సృష్టిస్తా యని, ఇది దేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటి గా ఉంటుందని ఉన్నత అధికారులు మీడియా సమావేశంలో తెలిపారు. అయితే భారతదేశంలో కొత్తగా 300హోటళ్లు ఏర్పాటు కావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.